ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

గురువారము, ఆగస్టు 6, 2009

13 వ శా. స. II స. వాల్యూం -- II నంబరు -- 4

శక సంవత్సరము - 1931, శ్రావణం - 15

## THURSDAY, THE 6th AUGUST, 2009

## 13 L.A. II S. VOL-- II No. - 4

15 - Sravan, 1931 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి |
| ఉప సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| కార్యదర్శి | ః | శ్రీ ఎస్. రాజ సదారాం |
| ప్రత్యేక కార్యదర్శి | ః | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ డి.శివరావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ డి. నర్సింహులు<br>శ్రీ పి. సత్యనారాయణ<br>శ్రీ కె. సుభాష్ చంద్రబోసు<br>శ్రీ ఎ. రామిరెడ్డి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ ఎస్. జయరాం<br>శ్రీ కె. సత్యనారాయణరావు<br>శ్రీ మహ్మద్ జహీరుద్దీన్<br>శ్రీమతి ఎ. సత్య సాయిలక్ష్మి<br>శ్రీ జి. వెంకట కృష్ణ<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీమతి వి. ప్రభ<br>శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీమతి టి. సుశీల |

------------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
అధికార నివేదిక

**( పదమూడవ శాసనసభ : )**
**(రెండవ సమావేశము : పదవరోజు)**
**గురువారము, ఆగష్టు 6, 2009**
**సభ ఉ. గం. 8.30 లకు ప్రారంభమైనది**
**( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )**

----------

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము
    (వాయిదా తీర్మానముల గురించి)
2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము –1)
3. సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు
4. ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)
5. **2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)**
6. ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)
7. ప్రభుత్వ తీర్మానము
    తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి
8. ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)
9. **2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)**

----

## సభా కార్యక్రమము
## (వాయిదా తీర్మానముల గురించి)

MR. DY.SPEAKER: Adjournment Motions have been received today.

Adjournment Motion given notice of by Dr. Nagam Janardhan Reddy garu and others regarding the need to release water for irrigation from various irrigation projects on Krishna and Godavari rivers in the State to save the crops is disallowed.

Adjournment Motion given notice of by Sri B. Satyananada Rao garu and others regarding the withering crops and scarcity of drinking water due to shortage of water in Nagarjuna Sagar, S.L.B.C., Krishna and Godavari basin is disallowed.

Adjournment Motion given notice of by Sri E. Rajender garu and others regarding the problems of farmers on account of implementation of the proposed cooperative agricultural farming is disallowed.

Adjournment Motion given notice of by Sri Akbaruddin Owaisi garu and others regarding spread of "Swine Flu" in Hyderabad and parts of Andhra Pradesh state and the steps being taken by the State Government to tackle epidemic is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Mallesh garu and others regarding scarcity of water for irrigation and drinking due to depleting of water levels in Krishna and Godavari rivers is disallowed.

Adjournment Motion given notice of by Sri G. Kishan Reddy garu regarding the need to discuss the discriminatory attitude of the Central Government towards the State of Andhra Pradesh in various programmes and projects is disallowed.

Adjournment Motion given notice of by Sri Julakanti Ranga Reddy and others regarding scarcity of water for irrigation and drinking due to depleting of water levels in Krishna and Godavari rivers is disallowed.

(INTERRUPTIONS)

MR. DY. SPEAKER : All the Adjournment Motions placed before the House are disallowed. Now we will go to the Question Hour.

(INTERRUPTIONS)

దయచేసి గౌరవ సభ్యులకు నా మనవి ఏమంటే we have lot of Business to do. సభను సజావుగా జరుపుకుందాము కొంచెము కోపరేట్ చేయండి. ఫైనాన్సు మినిష్టర్‌గారి రిప్లయి వుంది దాని తరువాత we will discuss on the price rise.

(INTERRUPTIONS)

That is the subject which all of you wanted. Come again in different form.

(వాన నీటి కోసం ఆకాశం వైపు చూస్తున్న రైతాంగం, జల్లులుకై ఆకాశం వైపు చూస్తున్న రైతాంగం, బీడులు వారిన భూములు, ఎడారిగా మారిన పంట పొలాలు, అని వ్రాసివున్న ప్ల కార్డులను టిడిపి శాసన సభ్యులు ప్రదర్శించారు)

శ్రీ ఈటెల రాజేందర్(హుజూరాబాద్): అధ్యక్షా, సహకారం రంగం గురించి

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు(నగరి): అధ్యక్షా, కరువు విపరీతంగా వుంది, లేటు అయిపోయింది. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.

మిస్టర్ డిప్యూటి స్పీకర్: ఇప్పుడు గౌరవ సభ్యులు లేవనెత్తిన అంశాలు అన్నీ కూడా మనం చర్చల్లో మాట్లాడడానికి అవకాశం చక్కగా వుంది. It is already listed. కృష్ణా, గోదావరి రివర్సు ప్రాజెక్ట్సు గురించి వుంది. మీరు అట్లా అలోచించి కోపరేట్ చేస్తే we will go on with the Business of the House.

(అంతరాయం)

మంచి అవకాశం వుంది మీకు, డిమాండ్స్‌లో మాట్లాడడానికి అవకాశం వుంది. ఈ రోజు ఆర్థిక మంత్రిగారి రిప్లయి వుంది, మనం కంప్లీట్ చేయాలి.

(అంతరాయం)

శ్రీ పికేశవ్ (ఉరవకొండ): ఫ్ల్యై ఫ్లూ మీద మీరు ఒక స్టేట్‌మెంటు ఇవ్వండి.

(అంతరాయం)

మిస్టర్ డిప్యూటి స్పీకర్:ఎందుకండీ మీరు ఇట్లా సభా సమయాన్ని వృధా చేస్తారు, చెప్పండి. Most of the items discussed today in the admission are already there in the list for business. I am sorry కూర్చొండి. Let us go on with the Business. Let us go on to the Question Hour. Yes, Q.No.444 : Ilegal mining in Ananthapur district:

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

## అనంతపురం జిల్లాలో గనుల అక్రమ త్రవ్వకం

ప్రశ్న నెం . 81 (444)

సర్వశ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డిపుట్టపర్తి, బి.కె.పార్థసారథి(పెనుగొండ), పి. అబ్దుల్ ఘని(హి ందూపూర్) – గౌరవనీయులైన గనులు, భూగర్భశాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) అనంతపురం జిల్లాలోని ఓబులాపురంలో అక్రమంగా గనులను త్రవ్వుతున్న విషయం వాస్తవమేనా;

ఆ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**గనులు, భూగర్భశాఖ మంత్రి (శ్రీ బి. శ్రీనివాసరెడ్డి):**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఉ.8.40

డా. నాగం జనార్ధన్ రెడ్డి(నాగర్ కర్నూల్) : అధ్యక్షా, గతంలో ఈ ఓబులాపురం అక్రమ గనుల గురించి పెద్ద ఎత్తున ఈ అసెంబ్లీలో చర్చించడం జరిగింది. ఈ రోజు లక్షలాది గనుల ఖనిజ సంపదను ప్రక్క రాష్ట్రాలకు

చెందిన వారు ఈ రోజు కొల్లగొట్టుతున్నారు. నేను కొన్ని ప్రశ్నలను సూటిగా మంత్రి గారిని అడుగుతున్నాను. దానికి సమాధానం తెలియజేయాల్సిందిగా నేను మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఓబులాపురం గ్రామము, తీరాల మండలము, అనంతపురం ఈ ఐరన్ మైనింగ్ కొరకు సర్వే నెం.1 లో ఎంత విస్తీర్ణం భూమిని ఎవరెవరికి ఇచ్చారు? రాష్ట్ర ప్రభుత్వం తేదిః10.09.2004 నాడు ఓబులాపురం మైనింగ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీకి లబ్ధి చేకూర్చేందుకు చట్టాలను అతిక్రమించి తేదిః13.02.2004 నాటికి ఎక్స్‌టెంట్ కావాల్సినటువంటి లీజును తేదిః25.04.2017 వరకు పొడిగించి విషయం వాస్తవమా? ఓఎంసి ప్రైవేట్ లిమిటెడ్‌కు ఈ మైనింగ్‌ను ట్రాన్స్‌ఫర్ చేసినప్పుడు జీఓఎంఎస్ నెం.80 లో తేదిః18.02.2002 లో మైనింగ్ రూల్స్‌కు only for the remaining period అని తేదిః14.12.1984 నుంచి తేదిః13.12.2004 వరకు ఇచ్చింది వాస్తవం కాదా? కేంద్ర ప్రభుత్వం యొక్క ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ ఇది మూడవ ప్రశ్న, తేదిః19.07.1995 నుంచి 10 సంవత్సరాల వరకు ఇచ్చినది. అంటే అది తేదిః18.02.2005 కు పూర్తి కావడం జరిగిందని ఇది వాస్తవం కాదా? మళ్లీ కేంద్ర ప్రభుత్వం ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ తేదిః11.07.2007 నాడు ఇచ్చింది వాస్తవం కాదా? అయితే తేదిః19.07.2005 నుంచి తేదిః11.07.2007 నాడు వరకు దాదాపు రెండు సంవత్సరాల పాటు ఎలాంటి క్లియరెన్స్ లేకుండా, ఎలాంటి అనుమతులు లేకుండా లక్షలాది టన్నుల ఐరన్ ఓర్ ఎక్స్‌పోర్ట్ చేసింది చట్ట విరుద్ధం కాదా? ఏమైనా యాక్షన్ తీసుకున్నారా?

MR. DY. SPEAKER : I do not want to go into the details because the House has discussed this many times.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా ప్రశ్నలు మాత్రమే అడుగుతున్నాను. సెక్షన్ 20 De-forestry యాక్ట్ ప్రకారం చర్య ఎందుకు తీసుకోలేదని గౌరవ మంత్రి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను . చర్య తీసుకోకపోతే, ఇప్పుడైనా చర్య తీసుకుంటారా? అదేవిధంగా అక్కడ సుంకాలమ్మ గుడి ఒక గుహలో వుండేది. అది 1890వ సంవత్సరం రెవిన్యూ బోర్డు మద్రాసు వాళ్ల క్లియర్‌గా అక్కడ మెన్షన్ చేశారు. ఆరు గజాల రోడ్డు నుంచి 2 గజాల రోడ్డు వరకు మైన్స్ దానిలో ఇచ్చారు సార్, దానిని ప్రినోటిఫై చేశారు. అటువంటి స్థలంలో ఈ రోజు ఆ గుడి కట్టి, అదేవిధంగా అక్కడ జీటీఎస్ స్టేషన్ వుండాలి. ఆ స్టేషన్ ఇప్పుడు వుందా? వుంటే అవి ఎక్కడ వున్నాయి?

మిస్టర్ డిప్యూటి స్పీకర్ః ఇప్పటికే మీరు నాలుగు, అయిదు ప్రశ్నలు అడిగారు. ఇంకా ఎన్ని ప్రశ్నలు అడుగుతారు?

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యకా, ఒక నిమిషం, సుంకాలమ్మ గుడి గురించి ఆ యొక్క ఓఎంసీ ఓనర్స్ కర్ణాటక రాష్ట్రంలోని కోర్టులో అఫడవిట్ వేశారు. ఆ అఫడవిట్ కాపీ కూడా వుంది. మంత్రి గారికి ఆ అఫడవిట్ కాపీని కూడానేను మీ ద్వారా పంపిస్తాను. ఈ సుంకాలమ్మ గుడి, జీటీఎస్ స్టేషన్స్ అన్ని ఆంధ్ర బార్డర్‌లో వున్నాయి. మీకు హక్కు లేదు విచారించడానికి అని చెప్పారు. అటువంటి సుంకాలమ్మ గుడి ఇప్పుడు ఏమి అయింది? ఆకొల్లగొట్టిన వాళ్ల మీద ఏమైనా చర్యలు తీసుకున్నారా? ఇండియన్ బ్యూరో ఆఫ్ మైనింగ్ ప్రకారం ఏ ఏ సంవత్సరం ఎంతెంత ఐరన్ ఓర్ ఎక్స్‌ట్రాక్ట్ చేయాలనేది ఐపిఎం ప్లాన్ వుంది. కాని, దానిని అధిగమించి ఎన్నో రెట్లు ఎక్కువ ఇనుప ఖనిజాన్ని త్రవ్వింది వాస్తవం కాదా? ఓఎంసి నుంచి ఇంత వరకు ఎంత ఇనుప ఖనిజాన్ని ఇతర దేశాలకు పంపినారు? ఇతర ప్రాంతాలకు ఎంత తరలిస్తున్నారో వివరాలు తెలుపగలరని

అడుగుతున్నాను. అదేవిధంగా డంపింగ్ యార్డ్ మేము పోయి చూస్తే, వీరు ఇక్కడ 4 హెక్టార్లు చూపించారు. 144 ఎకరాల లోపల ఇల్లీగల్‌గా డంపింగ్ యార్డ్ చేసింది వాస్తవం కాదా?

MR. DY. SPEAKER : Janardhan Reddy garu, I am not going to give you any more opportunity.

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ఇప్పుడు తీస్తే 4 మిలియన్ల టన్నులు పెర్‌యానం తీయాలని వుంది. ఈ రోజు దగ్గరదగ్గర 40 వేల మిలియన్ల టన్నులు పంపిస్తున్నారు. దాని ధర కూడా రు.600 చూపిస్తున్నారు. ఆవిధంగా కూడా సేల్స్‌ట్యాక్స్‌కు నష్టం అవుతుంది. ఎంత సేల్స్ ట్యాక్స్ నష్టం అయిందో చెప్పాల్సిందిగా అడుగుతున్నాను. కంపార్ట్‌మెంట్ ఒకటి చూపించి, పర్మిషన్ ఒక దగ్గర తీసుకొని, ఎన్విరాన్‌మెంటల్ పర్మిషన్ ఒక దగ్గర తీసుకొని, ఈ రోజు మొత్తం ఇల్లీగల్‌గా......

MR. DY. SPEAKER : That is enough.

శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి ః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో తీరాల మండలంలో ఓబులాపురం గ్రామం, మలికాన్ గుడి, హెచ్ సిద్దాపురం గ్రామములో మొత్తం 8 మైనింగ్ లీజులు ఈ ఇనుప ఖనిజం త్రవ్వకానికి అమలులో వున్నాయి. మొత్తం 8 మైనింగ్ లీజులు 196.56 హెక్టార్స్‌లో విస్తీర్ణం కలిగి వున్నాయి. ఇందులో ఓబులాపురం మైనింగ్ కంపెనీ వారికి మూడు మైనింగ్ లీజులకు 134 హెక్టార్స్ విస్తీర్ణంలో వున్నాయి. ఈ ఓబులాపురం మైనింగ్ కంపెనీకి సంబంధించి ఇచ్చిన విస్తీర్ణం మూడు దశలలో ఇవ్వడం జరిగింది. దానికి సంబంధించి జీఓ నెం.80 లో 25.90 హెక్టార్స్‌లో ఇవ్వడం జరిగింది. ఈ లీజు కాలం తేదిః26.04.1997 నుంచి తేదిః25.04.2017 ఈ లీజు ఇవ్వడం జరిగింది. ఈ లీజు జీఓఎంఎస్ నెం.236 తేదిః10.12.1992 సంవత్సరం నాడు అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం వారు జి.దామోదర్ రెడ్డి అను వారికి తేదిః14.12.1984 నుంచి తేదిః13.12.2004వ సంవత్సరం వరకు రెన్యూవల్ మంజూరు చేయడం జరిగింది. తిరిగి జీఓఎంఎస్ నెం.80, తేదిః18.02.2002 ద్వారా అప్పటి తెలుగు దేశం ప్రభుత్వం ఓబులాపురం మైనింగ్ కంపెనీ వారి పేరిట బదిలీ చేయడం జరిగింది. ఈ లీజు తేదిః26.04.1997 నుంచి తేదిః25.04.2017 వరకు వర్తించునట్లు జీఓఎంఎస్ నెం.202, తేదిః10.09.2004 ద్వారా ఇప్పటి ప్రభుత్వం తొలగించింది. ఈ నిర్ణయం లీజు కాలం అగ్రిమెంట్ నుంచి వర్తిస్తుందని హైకోర్టు వారు W.P.NO.2162/1997 లో ఉత్తర్వులు ఇచ్చినందు వలన దానిని అనుసరించి వారికి కాల పరిమితి పొడిగించడమైంది. జీఓఎంఎస్ నెం.152 లో ఓబులాపురంలో 39.50 హెక్టార్స్ లీజు శాంక్షన్ చేయడం జరిగింది. తేదిః19.06.2007 నుంచి తేదిః18.06.2027 వరకు లీజు వారికి శాంక్షన్ చేయడం జరిగింది. ఈ లీజు జీఓఎంఎస్ నెం.152 లోతేదిః18.06.2007 ద్వారా మంజూరు అయింది. ఈ లీజు ఉత్తరాన కర్ణాటక రాష్ట్రం సరిహద్దు, పడమర ఇదే కంపెనీ సిరియల్ నెం.1 లో లీజు సరిహద్దుగా వున్నాయి. జీఓఎంఎస్ నెం.151 మూడవది అధ్యక్షా, మల్‌పాన గుడి దీనికి సంబంధించి 68.50 హెక్టార్స్‌లో ఈ లీజు శాంక్షన్ చేయడం జరిగింది.
ఉ.8.50

జి. ఓ. నెం152 ద్వారా ఓబుళాపురంలో 39.50 హెక్టార్లకు లీజ్ శాంక్షన్ చేయడం జరిగింది. 19.06.2007 నుండి 18.06.2027 వరకు లీజ్ వారికి శాంక్షన్ చేయడం జరిగింది. ఈ లీజు జి.ఓ..ఎమ్.ఎస్.నెంః 152, తేదిః 18.06.2007 ద్వారా మంజూరు అయ్యింది. ఈ లీజుకు ఉత్తరాన కర్నాటక

సరిహద్దు, పడమట ఇదే కంపెనీ వారి సీరియల్ నెం.1 లో కనపరిచిన లీజులు సరిహ ద్దులలో ఉన్నాయి. జి.ఓ.నెం.151 మూడవది. మల్కన్‌గుడికి సంబంధించి 68.50 హెక్టార్లల్లో ఈ లీజు శాంక్షన్ చేయడం జరిగింది. 19.06.2000 నుండి 18.06.2027 వరకు లీజు శాంక్షన్ చేయడం జరిగింది. ఈ లీజు జి.ఓ.ఎమ్.ఎస్.నెం: 151 తేది: 18.06.2007 ద్వారా మంజూరు అయ్యింది. దీనితోబాటు దాదాపు 30 దరఖాస్తులను తిరస్కరించగా, కొంతమంది హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అవన్నీ హైకోర్టు పరిధిలో ఉన్నాయి. అయితే గనుల్లో పనిచేసుకోవడానికి ఎటువంటి ఆటంకం లేనందువల్ల వారు పనులు కొనసాగిస్తున్నారు. పైగా పై రెండు జి.ఓ.ల్లో శాంక్షన్ చేసిన లీజుపై గౌరవసభ్యులు నాగం జనార్దనరెడ్డి గారు "PIL" పిటీషన్ కూడా వేయడం జరిగింది. అది హైకోర్టులో విచారణలో ఉంది. పై మూడు గనుల ప్రాంతాలు అటవీ భూముల్లో ఉన్నాయి. ఈ ప్రాంతాలకు ఉత్తర దిశగా, కర్నాటక రాష్ట్రపు మైనింగ్ లీజులు కూడా ఉన్నాయి. ఈ ప్రాంతాలలో ప్రతి మైనింగ్ కంపెనీకి లీజులు ఉన్నందున, ఒకరి స్థలంలో మరొకరు అక్రమంగా మైనింగ్ చేసుకొనుటకు అవకాశం లేదు. గౌరవ సభ్యులు జనార్థనరెడ్డి గారు అడిగిన గుడి విషయానికి వస్తే, సుంకాలమ్మ గుడిని పడకొట్టి అక్కడ అక్రమంగా త్రవ్వకాలు జరిపినట్లు వచ్చిన ఆరోపణలు వాస్తవం కాదు. సుంకాలమ్మ గుడి లీజ్ ఏరియాలోనే ఉంది. గుడిని పూర్వపు లీజుదారు అయిన జి.రామ్మోహన్ రెడ్డి గారు ఎత్తైన ప్రదేశంలో గుడి కట్టడం జరిగింది. గ్రామ పంచాయితి తీర్మానంలో 40 లక్షల రూపాయలు ఖర్చు చేసి, వేరే ప్రాంతంలో గుడిని నిర్మించడం జరిగింది. ఈ విషయంలో కొందరు హైకోర్టును ఆశ్రయించడం జరిగింది. తర్వాత కోర్టు వారు పిటీషన్లను డిస్‌మిస్ చేయడం జరిగింది.

(అంతరాయం)

MR.DEPUTY SPEAKER: Single supplementary. You have taken enough time, Please sit down. Let me talk first. The House has discussed on this issue many times. Any fresh information……. Let us not go into the repetitions.

డా.ఎన్. జనార్దన రెడ్డి : అధ్యక్షా, గౌరవనీయులైన మంత్రిగారికి ఒక విషయం తెలియచేస్తున్నాను. జి.ఓ.ఎమ్.ఎస్.నెం .80 లో 13.12.2004 తేదికి ఎక్స్‌పైర్ అయిందని క్లియర్‌గా మెన్షన్ చేశారు. 2002 సంవత్సరంలో ఇచ్చిన జి.ఓ.లొ ఒక వాక్యం మీకు చదివి వినిపిస్తాను. " They have executed the lease deed on 26.4.1997 and hence they have requested to recount the lease period of 20 years granted vide G.O.Ms.No. 236 Industries and Commerce Department, dt. 10.12.1996, with effect from the date of execution . In that event, the lease period expires by 25.4. 2017. The DMC has requested to consider the request of Obulapuram Mining Company Private Limited, on par with certain precedent cases in which the Government have considered such requests. నేను మంత్రిగారికి తెలిపేది ఏమిటంటే అవి రిక్వెస్ట్‌లు కావు, కోర్టు డైరెక్షన్ల ప్రకారం కొన్ని కేసుల్లో కన్సిడర్ చేయడమయింది. 2004 సంవత్సరం వరకు కూడా మైనింగ్ ఆగలేదు. మైనింగ్ కోర్టు డైరెక్షన్లతో జరుగుతోంది. వాటికి సంబంధించి కొన్ని కాపీలను మీకు కూడా పంపుతాను. కోర్టు డైరెక్షన్లలో 1984 సంవత్సరం నుండి 2004 సంవత్సరం వరకు వారు మైనింగ్‌ను ఆపరేట్ చేశారు. ఏ ఒక్క రోజు కూడా ఆగలేదు. అగ్రిమెంట్ చేసుకున్న రోజు నుండి మైనింగ్ కంపెనీలు పనిచేయడాన్ని ఏ చట్టం కూడా ఒప్పుకోదు. తర్వాత 2005 నుండి 2007 సంవత్సరం వరకు మైనింగ్‌కు ఏ పర్మిషన్లు లేవు. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ కూడా లేదు. లక్షల టన్నుల మైన్‌ను త్రవ్విన విషయం గురించి మంత్రిగారు సమాధానంలో తెలుపలేదు. ఈ రోజు 0.03 మిలియన్ టన్నులు ఉంది. 25 టన్నుల మైన్‌ను వారు తవ్వుకున్నారు. . ఈ రోజు ప్రొద్దున కూడా నేను నెట్‌లో చూస్తే, 4 మిలియన్ల టన్నులు ఉంది. నాలుగు మిలియన్ల టన్నులంటే ఒక రోజుకు 1000 మెట్రిక్ టన్నులు, 100 లారీలు, 2000 లారీలు, 4000 లారీలు మొత్తం 25 టన్నుల ఓర్ ఈ రోజు దోపిడీ అవుతోంది. రాయల్టీ పే చేసేది కేవలం 11 నుండి

27 రుపాయలు మాత్రమే. వారు అమ్ముకుంటున్నది 80 డాలర్లు. 80 డాలర్లంటే ఒక టన్నుకు 4000 రూపాయలకు అమ్ముకుంటున్నారు. రోజుకు 12 కోట్ల రూపాయలను వారు దోచుకు తింటున్నారు. ఇది మన రాష్ట్రానికి, మన దేశానికి సంబంధించిన సమస్య.

(అంతరాయం )

శ్రీ మల్లు భట్టి విక్రమార్క(మధిర): ఈ ప్రశ్నకు సంబంధించి అనేకసార్లు మన సభలో చర్చ జరిగింది. మంత్రిగారు ప్రశ్నకు ఒకసారి సమాధానం చెప్పిన తర్వాత ఒకటి లేక రెండు సప్లిమెంటరీ ప్రశ్నలు ఉంటే అడగచ్చు కాని, దానిని చర్చగా మార్చడం అనేది కరెక్ట్ కాదు. రూల్ నెం.38 ప్రకారం, "No discussion shall be permitted during the time allotted for questions. Under Rule 38 in respect of any question or of any answer given to a question.". వారు ఈ విధంగా మాట్లాడటం అన్యాయం. దానికి తోడు, నేను ఇంకొక విషయాన్ని కూడా నేను కోట్ చేయదలచుకున్నాను. ఓబుళాపురం ప్రశ్నకు సంబంధించి, నా వద్ద ఉన్న సమాచారం ప్రకారం, హైకోర్టులో ఒక గౌరవసభ్యులే దీనిపై "PIL" వేశారని చెపుతున్నారు. కోర్టులో అది కూడా చర్చల స్థాయిలో వుందని తెలుస్తోంది. కోర్టు పరిధిలో ఉన్న అంశాన్ని సహజంగా సభలో చర్చకు తీసుకోకూడదని రూల్ బుక్ పేజ్ నెం.1066 లో ఉంది. "Certain restrictions on this freedom have, to a limited degree, been self imposed. On such restriction is that the discussions on matters pending adjudication before courts of law should be avoided on the floor of the House, so that the courts function uninfluenced by anything said outside the ambit of trail in dealing with such matters.". It is clearly said in the Rule book. దయచేసి హౌజ్‌లో సభ్యులందరూ కూడా ఆ రూల్‌ను పాటించవలసిందిగా మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

శ్రీ ఇ. రాజేందర్ : అధ్యక్షా, గతంలో కూడా ఈ అంశంపై శాసనసభలో చర్చ జరిగినప్పుడు నేను సభలో ఉన్నాను. నేను లీగాల్టీస్‌లోకి పోవడం లేదు. వారు ఉల్లంఘించిన అంశాలను నేను చెప్పడం లేదు. ఈ మధ్య కాలంలో గౌరవ మంత్రి రోశయ్య గారు ఏ చిన్న సమస్య వచ్చినా ఏమి చేస్తాం రాజేంద్ర, పరిస్థితి బాగోలేదని చెపుతున్నారు. గతంలో గౌరవ మంత్రిగారైన రఘువీరారెడ్డి గారు విత్తనాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం దగ్గర కాని, కేంద్రప్రభుత్వం దగ్గర కాని చట్టాలు లేకపోయినప్పటికి, ప్రత్తి విత్తనాలు ఒక బస్తా రు. 1800 పైగా అమ్మితే, దానిపైన కోర్టుకు పోయి, ఎవరికీ తలవంచకుండా రూ. 700, 650 రూ.లు తెచ్చి ఇచ్చిన పరిస్థితి ఏర్పడింది. ఈ మధ్య కాలంలో గౌ.ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డిగారు కూడా గ్యాస్ నిక్షేపాల విషయంలో ఎంతగానో బాధపడిపోతున్నారు. కాబట్టి, మనకు లభించే సహజ వనరులు అక్కడ ఉండే ప్రజానీకానికి అన్నం పెట్టేదిగా ఉండాలి అని గౌ.ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాము. ఇప్పుడు నేను ఒకటే అడుగుతున్నాను. ఒక టన్ను ఇనుప ఖనిజానికి ఎంత రాయల్టీ పే చేస్తున్నారో ఆ వివరాలు మన దగ్గర ఉన్నాయి. అదే విధంగా వాళ్లు బహిరంగ మార్కెట్‌లో ఎంతకు అమ్ముకుంటున్నారో ఆ వివరాలు కూడా మన దగ్గర ఉన్నాయి.

(అంతరాయం)

కావొచ్చు. ఈనాడు గ్యాస్ విషయంలో మనం కేంద్ర ప్రభుత్వాన్ని అడుగుతున్నాము. అది మన హక్కు అని అంటున్నాము. అదే విధంగా మనకు సహజ వనరుగా లభించే ఐరన్ ఓర్ ఏదయితే ఉందో, దాని నుండి లభించే సంపద అంతా అక్కడి ప్రజానీకానికే దక్కాలి. ఇప్పటికీ అక్కడి గ్రామాల ప్రజలు తాగడానికి నీళ్లు లేక అల్లాడుతుంటే, ఆ సహజ వనరుల నుండి లభించే ఆదాయాన్ని తీసుకుని అక్కడి ప్రజల బాగు కోసం ఖర్చు

చేయడానికి ఎందుకు ప్రభుత్వం ముందుకు రావడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాను. అవసరమైతే ఈ ఓబుళాపురం మైనింగ్ విషయంలో కోర్టుకు వెళ్లి అయినా కూడా మనం అక్కడి ఆదాయాన్ని తీసుకోవాలని చెపుతున్నాను.
ఉ.9.00

రెండవది, ఇక్కడ చర్చ కాకుండా, ఒక సభా సంఘాన్ని నియమించి దీనిని పూర్తి స్థాయిలో చర్చించాలని, హౌస్ కమిటీ వేసి విచారణ చేయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. మల్లేష్ (బెల్లంపల్లి): అధ్యక్షా, ఈ ఓబులాపురానికి సంబంధించిన విషయంలో ఈ హౌస్‌లో యిదివరకు చాలా సార్లు చర్చ జరిగింది. గతంలో ఒక టీమ్ అక్కడికి వెళ్లారు. నేను మనవి చేసేది యిది చాలా ఇంపార్టెంట్ అంశం కాబట్టి, ప్రభుత్వం కూడా స్పందించాల్సిన అవసరం వుంది. నిజానిజాలు తెలుసుకోవలసిన అవసరం వుంది. కాబట్టి హౌస్ కమిటీ వేయాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి (మిర్యాలగూడా): అధ్యక్షా, మన రాష్ట్రంలో వున్న పెద్ద సంపద యిది. ఈ సంపద అనేది రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా వుంటే యిబ్బంది లేదు. కాని కొద్దిమంది మాత్రమే వందల కోట్ల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. బంగారం లాంటి గని యిది. ఈ లీజుకు తీసుకున్న వాళ్లు ఈ మధ్య వెంకటేశ్వర స్వామికి బంగారం యిచ్చినట్టు కూడా తెలిసింది. చట్ట విరుద్ధంగా, అక్రమంగా వీరు త్రవ్వకాలు చేసుకుని కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారు. దీని మీద హౌస్ కమిటీ వేయండి. తప్పేముంది? సమగ్రంగా చర్చించవచ్చు.

శ్రీ కె. కన్నబాబు(కాకినాడ రూరల్) : అధ్యక్షా, ఈ ఓబులాపురం గనుల త్రవ్వకం గురించి గతంలో కూడా చాలా చర్చ జరిగింది. ఇది ముఖ్యమైన అంశంగా వుంది. ఆర్థిక మాంద్యంతో మనకు ఆదాయం తగ్గిపోతుందని అనుకునే పరిస్థితులలో, ఈ ఓబులాపురం గనులలో మనకు వస్తుందనుకున్న ఆదాయం రాకపోయినప్పటికీ ప్రభుత్వం తిరిగి దీనిని సాధించేందుకు ఏ చర్యలూ తీసుకోవడం లేదు. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు వచ్చాక ఏ.పి. మినరల్ బేరింగ్ ల్యాండ్స్ యాక్ట్ 2005 వచ్చాక బొగ్గు మీద, ఐరన్ ఓర్, గ్యాస్, బెరైటీస్ వంటి కొన్ని ముఖ్యమైన ఖనిజాలమీద ప్రత్యేకమైన సెస్సు వేయాలని ఒక నిర్ణయం తీసుకున్నారు. ఆ విధంగా ఐరన్ ఓర్ మీద టన్నుకు రూ. 100 స్టేట్ సెస్సు వేస్తే ఓబులాపురం యాజమాన్యం కోర్టుకు వెళ్లింది. నిజానికి మన ఇంట్లో ఒక విషయం మీద కోర్టుకు వెళితే తిరిగి మళ్లీ వారికి ఏపనీ అప్పచెప్పము కదా? అదే ఓబులాపురం విషయంలో టన్నుకు వంద రూపాయలు సెస్సు కట్టకుండా కోర్టుకు వెళ్లిన యాజమాన్యానికి మరో రెండు గనులు కేటాయించింది. దీనివల్ల సుమారు రూ. 60 కోట్లు అదనపు భారం పడుతోందని, మేము కట్టబోమని చెప్పి హైకోర్టుకు, సుప్రీం కోర్టుకు వీళ్లు వెళ్లారు.

MR.DEPUTY SPEAKER: Be specific in your question. I have given you an opportunity. దానిని మీరు ఉపయోగించుకోవడం లేదు. మీరు క్వశ్చన్ అడగండి మంత్రి గారు చెబుతారు.

శ్రీ కె. కన్నబాబు : అధ్యక్షా, ఓబులాపురం యాజమాన్యం లెక్కల ప్రకారమే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 60 కోట్లు సెస్సు కింద రావాలి. ఈ రూ. 60 కోట్లు మేము కట్టలేమని వాళ్లు కోర్టుకు వెళితే మళ్లీ వాళ్లకు కొన్ని

గనులు కేటాయించారు. ఇప్పుడా కేసు ఎక్కడ వుంది? దానిని మనం పర్స్యూ చేస్తున్నామా? అసలీ ప్రభుత్వం ఏం చేయబోతోంది?

డా. ఎన్.జయ ప్రకాష్ నారాయణ్(కూకట్‌పల్లి): అధ్యక్షా, చాలా నిర్దిష్టమైన ప్రశ్న ఒకటి. తేదీ. 12.7.2004 న సిద్దాపురం, మనవన్నగుడి గ్రామాలలో వున్న 88.5 హెక్టార్లలో వున్న దానికి నోటిఫికేషన్ యిచ్చారని అన్నారు. ఆ నోటిఫికేషను యివ్వడానికి ముందే దరఖాస్తులు వచ్చినప్పటికీ కూడా ముందొచ్చాయన్న కారణంగా వాటిని పరిశీలనలోకి తీసుకోలేదు, తర్వాత వచ్చిన వాటిని మాత్రమే పరిశీలించామన్నారు. ఇది వాస్తవమా కాదా అని మంత్రి గారిని చెప్పమని అడుగుతున్నాను.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, జనార్దన రెడ్డి గారడిగిన ప్రశ్నకు సమాధానం, ఓ.ఎమ్.సి వారు 2008-09 లో 5.71 మిలియన్ టన్నులు తీశారు. వాస్తవానికి అక్కడ 6.2 మిలియన్ టన్నులకు మాత్రమే అనుమతి యివ్వడం జరిగింది. ఇచ్చిన దానికంటే తక్కువ తీయడం జరిగింది. జీవో నెంబర్ 80 లో స్పష్టంగా వుందన్నారు. వాస్తవానికి ఈ మైనింగ్ లీజు జి. రామ్మోహన్ రెడ్డి నుంచి ఓబులాపురం మైనింగ్ కంపెనీకి తేది. 18.2.2002 న ట్రాన్స్‌ఫర్ చేశారు. గతంలో వున్న మైనింగ్ లీజు రెన్యువల్ చేశారు. తేది. 14.12.1984 నుండి 13.12.2004 వరకూ జీవో నెం. 236 యివ్వడం జరిగింది. దీని రెన్యువల్ లీజు అగ్రిమెంటు ఎగ్జిక్యూట్ చేశారు. తేది. 26.4.1997 న రెన్యువల్ లీజు అగ్రిమెంటు రెన్యువల్ చేయడం జరిగింది. లీజు అగ్రిమెంట్ పీరియడ్ ప్రకారం 20 సంవత్సరాలకు యివ్వవలసిన అవసరం వుంది కాబట్టి 2017 వరకూ యివ్వడం జరిగింది. గతంలో హైకోర్టు వారు కూడా సమర్థిస్తూ యిచ్చిన ఆర్డర్సును దృష్టిలో పెట్టుకుని పై విధంగా లీజు అగ్రిమెంటు పీరియడ్ ఎక్స్‌టెండ్ చేయడం జరిగింది.

అధ్యక్షా, సభ్యులు జయప్రకాష్ నారాయణ గారు అడిగిన దానికి వస్తే నోటిఫికేషన్ యివ్వకముందు 5 అప్లికేషన్సు వచ్చాయి. నోటిఫికేషన్ యివ్వడానికి ముందు ఆ 5 అప్లికేషన్సును రిజెక్టుచేయడం జరిగింది. ఎప్పుడైనా నోటిఫికేషన్ యిచ్చిన తర్వాత వచ్చిన అప్లికేషన్సునే యాక్సెప్ట్ చేయడం జరుగుతుంది. అది కూడా ఫస్ట్ అప్లికేషన్‌కే అవకాశం యివ్వడం జరుగుతుంది.

నరేంద్ర కుమార్ గారు మాట్లాడుతూ ఎప్పుడూ ఈ హౌస్‌లో దీని గురించి చర్చ జరగలేదని అన్నారు.

MR.DEPUTY SPEAKER: It's O.K. It is not on the record.

శ్రీ బి. శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, ఇప్పుడు ఈ ప్రశ్న వేసిన శ్రీ పల్లె రఘునాథ రెడ్డి గారు గతంలో శాసన మండలిలో ఈ ప్రశ్న వేశారు. ప్రభుత్వం వివరణ యివ్వడం జరిగింది. ఈ సభలోనే క్వశ్చన్ నెంబర్ 8599 నాగం జనార్దన రెడ్డి గారు, యితర సభ్యులు ఓబులాపురం గ్రామంలో 2006-07 మధ్యలో లీజు వివరాలు కోరగా దానిపైన కూడా చర్చ జరిగింది. అలాగే, తేది 23.7.2007 వాయిదా తీర్మానంపై జరిగిన చర్చలో ఓబులాపురం మైనింగ్ కంపెనీకి లీజు మంజూరు విషయంలో వాయిదా తీర్మానం ద్వారా 23.7.2007 మరియు 24.7.2007 లో జరిగిన చర్చలో అప్పటి గనుల శాఖా మంత్రి మా సబితా ఇంద్రారెడ్డి గారు, ముఖ్యమంత్రి గారు సభకు వివరణ యివ్వడం జరిగింది. అధ్యక్షా, 304 నిబంధన కింద నోముల నర్సింహయ్య గారు, ఇతర సభ్యులు యిచ్చిన నోటీసు ప్రకారం ప్రభుత్వం 11.8.2007 నుంచి 13.8.2007 వరకూ జరిగిన

చర్చలో అఖిల పక్ష కమిటీ వేయడం జరిగింది. అప్పుడు ఈ సభలో వున్న సభ్యులు శ్రీ ప్రతాప రెడ్డి గారు, నాగం జనార్ధన రెడ్డి గారు, డా. విజయ రామారావు గారు, నోముల నర్సింహయ్య గారు, చాడ వెంకట రెడ్డి గారు, కిషన్ రెడ్డి గారు, కొమిరెడ్డి రాములు గారు, శాసన మండలి నుంచి రామి రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు, చేరుపల్లి సీతారాములు గారు, దాడి వీరభద్ర రావు గారు, ఆర్. పద్మరాజు గారు వీళ్లందరూ కూడా సభ్యులుగా వుండి ఆ మైనింగ్ జరిగే చోటుకు పోవడం జరిగింది. సభ్యులందరూ కూడా వెళ్లినప్పుడు చూసినపుడు అక్కడ ఇల్లీగల్ మైనింగ్ జరగడం లేదని అన్నారు.

( గౌరవ సభ్యులు డా. ఎన్. జనార్ధన రెడ్డి నుంచి అభ్యంతరాలు. )

అఖిల పక్షం వెళ్లినప్పుడు ఇల్లీగల్ మైనింగ్ జరగడం లేదని తెలుగు దేశం పార్టీ తప్ప మిగతా వాళ్లు చెప్పారు. అప్పుడు జనార్ధన రెడ్డి గారు వాళ్లు చెప్పిన మాట వినకుండా, కనపడకుండా వెళ్లిపోయారు.

**ఉ.9.10**

అధ్యక్షా, ఇందాక గౌరవ సభ్యులు ఇక్కడ రాయల్టీ తక్కువగా ఉందని చెప్పారు. అది వాస్తవం. అందుకోసమని రాయల్టీని కట్టకుండా పోయే అవకాశం ఎవరికీ ఉండదు. రాయల్టీని పెంచడమనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. దేశంలోనే ఏ రాష్ట్రంలో చేయ ని విధంగా ఇనుప ఖనిజంపై సెస్‌ను రు. 50 నుంచి రు. 100కు పెంచటం జరిగింది. దానిని సుప్రీం కోర్టు నిలుపుదల చేయటం వల్ల ఈ సెస్ వసూలు ఆపివేయటం జరిగింది.

(తెలుగుదేశం పక్ష సభ్యులచే అంతరాయం )

అధ్యక్షా, ఓబులాపురం గనులకు సంబంధించి ఒకే విషయంపై వీళ్లు పలుమార్లు ఈ శాసన సభలో అడుగుతున్నారు. ఎందుకంటే వాళ్లకు ప్రభుత్వం చేసిన వాటన్నిటికీ వ్యతిరేకంగా మాట్లాడటం తప్ప వేరే ఉద్దేశం లేదు. ఆఖరికి పెన్షన్ల విషయంలో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఆరోగ్యశ్రీ విషయంలో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. అన్ని విషయాలలో వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, ముఖ్యంగా ఓబులాపురం గనులకు సంబంధించిన కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. హైకోర్టు ఇచ్చిన డెసిషన్స్ ప్రకారం గవర్నమెంటు ఫాలో అవుతుంది. ఇంకా ఏమైనా స్పెసిఫిక్‌గా సమాధానాలు కావాలంటే ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులు తమ తమ స్థానాల వద్ద నిలుచుండి అంతరాయం కలిగించసాగారు)

MR.DEPUTY SPEAKER: Let me make my observation. Then I will give you an opportunity Please sit down.

(ఈ సందర్భంగా కొంతమంది తెలుగుదేశం సభ్యు లు "ఇదేమి రాజ్యం ........ ఇదేమి రాజ్యం ....... దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం " అని నినాదాలు చేస్తూ అంతరాయం కలిగించసాగారు.)

MR.DEPUTY SPEAKER: You have substantially discussed the issue. You come in a different way. Already 40 minutes have been taken on this question. I cannot allow anything on this. NowQuestion No.232 Minister for Transport.,....

(ఈ సందర్భంగా కొంతమంది తెలుగుదేశం సభ్యులు చర్చ కావాలా? రచ్చ కావాలా అంటూ అంతరాయం )

## ఆర్.టి.ఎ. కార్యాలయాలలో అక్రమాలు

**ప్రశ్న నెం.82 (232)**

శ్రీ డి.సుధీర్ రెడ్డి (లాల్‌బహదూర్ నగర్) – గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ. నగరంలోని ఆర్‌టిఎ కార్యాలయాలలో వాహనాల యజమానుల నుండి బ్రోకర్లు విచక్షణారహితంగా భారీ మొత్తాలను వసూలు చేస్తున్న విషయం వాస్తవమేనా?

ఆ. వాహనాల మీద పన్నుల రూపంలో రవాణా శాఖ కోట్లాది రూపాయల ఆదాయం పొందుతున్న విషయం వాస్తవమేనా?

ఇ. సదరు శాఖ అధికారులు బ్రోకర్లతో కుమ్మక్కవుతూ ప్రభుత్వ ఖజానాకు నష్టం కలుగజేస్తున్న విషయం కూడా వాస్తవమేనా?

ఈ. అయితే, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

**రవాణా శాఖ మంత్రి(శ్రీ శత్రుచర్ల విజయరామరాజు) :**

అ. లేదండీ.

ఆ. అవునండీ.

ఇ. లేదండీ.

ఈ ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి. సుధీర్ రెడ్డిః అధ్యక్షా, ఈ రోజున ఒక సామాన్య కుటుంబానికి చెందిన వారు ఆర్‌టిఎ ఆఫీసుకెళ్లి లైసెన్స్ పొందలేని పరిస్థితి ఉంది. లైసెన్స్ పొందాలంటే దరఖాస్తు పెట్టడం మొదలుకొని లైసెన్స్ పొందడం వరకు కాని, అట్లాగే లైసెన్స్ రెన్యూవల్ విషయంలో కాని ఎన్నోఅవాంతరాలు దాటి వెళ్లాల్సి వస్తున్నది. ప్రతి చోటా బ్రోకర్ల వ్యవస్థ రాజ్యమేలుతున్నది. ఈ బ్రోకర్ల వ్యవస్థ లేకుండా ప్రభుత్వం సమాసామాన్య మానవుడికి సులభంగా ఆ సౌకర్యాలు కల్పించే చర్యలను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా?

శ్రీ శత్రుచర్ల విజయరామరాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు రవాణా శాఖ ప్రభుత్వానికి అదాయ వనరులను సమకూర్చే శాఖల్లో ఒకటి. ఈ శాఖ గత సంవత్సరం రు. 1846.52 కోట్లు ట్యాక్సుల రూపేణా వసూలు చేయటం జరిగింది. అలాగే ఈ సంవత్సరం జూన్ నెల దాకా రు. 489.70 కోట్లు వసూలు చేయటం జరిగింది. మొదట్లో ఈ శాఖనందు ఏజంట్ల వ్యవస్థ ఉండేది. అంటే బ్రోకరేజ్ సిస్టం ఉండగా టిఆర్ అండ్ బి శాఖ 8.10.2002న జారీ చేసిన జీవో ద్వారా ఆ వ్యవస్థను రద్దు చేయటం జరిగింది. గౌరవ

సభ్యులు సామాన్యునికి లైసెన్సులు రావటమన్నది కష్టతరమన్నట్లు చెప్పారు. ఏజంట్ల సిస్టం రద్దు చేసిన తరువాత అది సత్యదూరమైన విషయం. SWAS సిస్టం, ఆన్‌లైన్ సిస్టం పెట్టి ఇ సెట్ ద్వారా వాళ్లు ఇంటి దగ్గర్నుంచే లైసెన్సులు పొందే అవకాశాన్ని కల్పించటం జరిగింది. అట్లాగే ఈ సేవ ద్వారా కూడా లైసెన్సులు పొందే అవకాశమున్నది. అట్లాగే తమ తమ ఇళ్ల దగ్గరున్న ఇంటర్నెట్ కేఫ్‌ల ద్వారా కూడా లైసెన్సుల కోసం కాని, రెన్యూవల్స్ కోసం కాని అప్లయ్ చేసుకోవచ్చు. అట్లాగే ఆర్‌టిఏ కార్యాలయాలలో single window క్రింద anyone any counter ద్వారా ఉదయం పదిన్నర నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు లెర్నింగ్ లైసెన్సులు, డ్రైవింగ్ లైసెన్సులు ఇతరత్రా చేస్తారు. మధ్యదళారీల ప్రమేయం లేకుండా వీటిని సంబంధిత వ్యక్తులకు స్పీడ్ పోస్టు ద్వారా పంపించటం జరుగుతుంది.

(ఈ సందర్భంగా కొంతమంది తెలుగుదేశంసభ్యులుప్రశ్న నెం.81(444)కి సంబంధించి హౌస్ కమిటీ వేయాలని డిమాండు చేస్తూ పోడియం వద్దకు చేరుకున్నారు.

I have applied my discretion and I have given substantial time for this question to discuss in detail.

(పోడియం వద్ద తెలుగుదేశం సభ్యులచే అంతరాయం )

I will request the Minister to club further information that you want, in that question which we take up. మీరు దయచేసి వెళ్లి కూర్చోండి. House time cannot be given like that. There are ten questions posted for to-day, not one question.

(Interruptions)

No.No. You come in a different way.

శ్రీ కె.చిరంజీవి(తిరుపతి) : అధ్యక్షా, ఒక్క నిమిషం మైకు ఇవ్వండి......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్: ఒక్క విషయం చిరంజీవి గారూ, I have applied my discretion and allowed this question to be discussed in detail. Though the matter is subjudice, it is very clear , even then in the interest of the House I have allowed for a fair discussion on this.

శ్రీ కె.చిరంజీవి: అధ్యక్షా, ఈ గనుల విషయంలో చాలా సంవత్సరాలుగా వివాదాలున్నాయి. ఏ రోజూ కొలిక్కి వచ్చే దాఖలాలు లేవు. ప్రస్తుతం కోర్టులో ఉంది కదా అని పక్కకు నెట్టకుండా ఇంత మంది వ్యతిరేకిస్తున్నారు, ఇన్ని రకాల సందేహాలు ఉన్నాయనుకున్నప్పుడు సభా సంఘం వేసి న్యాయం చేయండి చాలు. ఏకపక్షంగా నిర్ణయం తీసుకోకుండా, తప్పకుండా హౌస్ కమిటీ వేయండి.

MR. DEPUTY SPEAKER: The Rule position is very clear. When the matter is subjudice the House has certain powers to discuss on certain issues. But we should not discuss it at such length.

శ్రీ కె.చిరంజీవి : ప్రస్తుత ఆర్థిక మాంద్యం పరిస్థితుల్లో మనకు ఏదో విధంగా రావాలి. మనకు ఆదాయం వచ్చే పరిస్థితులున్నప్పుడు ఎందుకు అడ్డుపడుతున్నారు? మన ఆఆదాయానికి మనమే గండి ఎందుకు కొట్టుకుంటున్నాం? ఇది ఎవరో కావాలని చేసింది కాదు. కాబట్టి దీనిపై సభాసంఘాన్ని వేయవలసిన అవసరముందని డిమాండ్ చేస్తున్నాను. దీనిపై సరైన సమాధానం రాకపోతే మాత్రం మనస్ఫూర్తిగా మేమందరం కలిసి నిరసన వ్యక్తం చేస్తాం . మేం వాకౌట్ చేయం కానీ సైలెంట్‌గా మా సీట్లో మేం కూర్చుంటాం .

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి ః అధ్యక్షా, నేను మిమ్మల్ని రెండు రూలింగ్స్ ఇవ్వమని కోరుతున్నాను.

ఉ.9.20

ఒకటి – దీనికి సంబంధించి ఈ సభలో వున్న సభ్యులే హైకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. రెండు – అలాగే సుప్రీంకోర్టులో కూడా కేసుంది. ఈ అంశం అటు సుప్రీంకోర్టులో, ఇటు హైకోర్టులో వున్నపుడు, ఈ హౌస్‌లో మళ్లీ దీని మీద చర్చించడం కరెక్టా? దాని మీద హౌస్ కమిటీ వేయడం సమంజసమా? దయచేసి మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. ఈ సభలోనే దీని మీద గతంలో పది రోజులపాటు చర్చ జరిగింది. అదే విధంగా కౌన్సిల్‌లో కూడా చర్చ జరిగింది. అంతకు మించి ఇంతకు ముందు రెండు సభల(అసెంబ్లీ మరియు కౌన్సిల్ ) లో వున్న లీడర్స్‌తో ఆల్ పార్టీ కమిటీని ఏర్పాటు చేస్తే, వాళ్లు ఓబులాపురం విజిట్ చేసి చూసిరావడం జరిగింది. మళ్లీ మళ్లీ అదే అంశాన్ని సభలో డిస్కస్ చేయడం ఎంతవరకు సబబు? ఇదొక్కటే క్వశ్చన్ కాదు, ఇంకా తొమ్మిది క్వశ్చన్స్ వున్నాయి. గౌరవ సభ్యుల హక్కులను ఈవిధంగా హైజాక్ చేయడం మంచిది కాదు. దురదృష్టమేమంటే, అనంతపురం జిల్లాకు చెందిన ముగ్గురు శాసనసభ్యులు ప్రశ్న వేశారు. దురదృష్టం, వారికి మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు వీళ్లు . ఇదంతా చూస్తుంటే నాకేమనిపిస్తోందంటే – ఇందులో పబ్లిక్ ఇంట్రస్ట్ కాదు, ప్రభుత్వానికి నష్టం వస్తుందనీ కాదు, వాళ్లేదో పర్సనల్ ఇంట్రస్ట్ కోసం గట్టిగా ప్రయత్నిస్తున్నట్లుగా నాకనిపిస్తోంది. చిన్నపుడు మా అమ్మ నాకు ఒకటి చెప్పేది. వంటింటిలో అన్నం వండుతున్నపుడు, బియ్యం ఉడికిందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి మా అమ్మ ఒక్క మెతుకు తీసుకుని చూసేది. ఏమ్మా, ఒక్క మెతుకు చూసే వార్చేస్తున్నావని నేనంటే, నాయనా ! అన్నం అయిందా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడానికి ఒకటి రెండు మెతుకులు చూస్తే సరిపోతుంది అని చెప్పేది. అధ్యక్షా, అనంతపురం జిల్లాలో మేము ఒక్క సీటు గెలవలేమని వీళ్లన్నారు. ఓబులాపురం మైన్స్‌ను ఒక పెద్ద ఇష్యూ చేశారు వీళ్లు . అయినా అనంతపురం జిల్లాలో మెజారిటీ సీట్లు మేమే గెలిచాం . అనంతపురం జిల్లా ప్రజలకు మాగురించి తెలుసు . నా రిక్వెస్ట్ ఏమంటే, దయచేసి విలువైన సభాసమయాన్ని వృధా చేయవద్దు . మీకేమైనా వారితో ఎకౌంట్స్ సెటిల్‌మెంటు వుంటే బయట చేసుకోండి. దయచేసి సభా సమయాన్ని వృధా చేయవద్దు . ఎక్కువగా రెచ్చగొట్టొద్దు . మా జిల్లాలో తెలుగుదేశం పార్టీ లీడర్లు ఎవరెవరు లాలూచీ పడ్డారు, ఎవరెవరు కక్కుర్తి పడ్డారో చెబుతాం, వారి గడ్డి కరవడానికి దయచేసి ఈ సభా సమయాన్ని వృధా చేయొద్దని కోరుతున్నాను.

MR. DEPUTY SPEAKER : Nagam Janardhan Reddy garu, Please speak. The Member wants to give his personal explanation to what the Hon'ble Minister said. I am allowing him.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి ః సార్, ఆరోజు ఇక్కడ సమావేశం అయినప్పుడే మాకు సమాచారం ఇవ్వాలి , మేము సమాచారం తీసుకున్న తర్వాతే, మేమందరమూ కూడా ఓబులాపురంకు పోతాం, ఆ గనులను పరిశీలిస్తామని చెప్పాం . స్పీకర్‌గారికి కూడా మేము ఒక లెటర్ పెట్టడం జరిగింది, లెటర్ పెట్టి సమాచారం ఇప్పించమని కోరాం . అప్పుడు కూడా ఇవ్వలేదు. ఇన్‌కంప్లీట్ సమాచారం కొంత మాత్రమే ఇక్కడ ఇచ్చారు. మేము అక్కడికెళ్లి అడిగితే, మొదట ఏమన్నారంటే బళ్లారికి పోయిన తర్వాత ఇస్తామన్నారు. తర్వాత అక్కడ గుట్ట క్రింద ఒక షామియానా వుంది, అక్కడకు పోయిన తర్వాత ఇస్తామన్నారు. అక్కడ అడిగితే గుట్టమీదకు పోయిన తర్వాత ఇస్తామన్నారు. అక్కడ అడిగితే క్రిందకు వచ్చిన తర్వాత ఇస్తామన్నారు. క్రిందకు వచ్చిన తర్వాత అడిగితే అనంతపురంలో ఇస్తామన్నారు.

(ఈ దశలో – తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ ఇ. దయాకర్‌రావు వ్యవహరించిన తీరును గమనించిన ఉపసభాపతి అభ్యంతరం వ్యక్తం చేశారు. )

MR. DEPUTY SPEAKER : Mr. Dayakar rao garu, I am warning you. you do not behave like this in the House.

డాక్టర్ నాగం జనార్థన్ రెడ్డి : మేము ఎన్నిసార్లు అడిగినా సమాచారం ఇవ్వకపోతే మేము అక్కడకు వెళ్లి ఏమి చేయాలి సార్? అక్కడ మైనింగ్ జరుగుతుంటే చూపించలేదు. అక్కడ సుంకాలమ్మ గుడి ఎక్కడ వుందంటే చూపించలేదు. క్రింద అంతా మైనింగ్ జమ చేసి వుంటే, అది ఎందుకు అలా జమ చేశారంటే మాకు ఏమీ సమాధానం చెప్పలేదు . మాకు సమాచారం ఇవ్వనందుకు నిరసనగా ఫర్దర్ ప్రోగ్రాములో మేము పార్టిసిపేట్ చేయలేదు. దీని మీద ఒక హౌస్ కమిటీ వేయండి. (మైకు కట్ అయింది.)

డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నాగం జనార్థన్ రెడ్డిగారు ఈ హౌస్‌లో ఇంత సత్యదూరమైన మాటలు మాట్లాడతారని నేను కూడా ఊహించలేదు. అసెంబ్లీ మరియు కౌన్సిల్‌లో వున్న తెలుగుదేశం,కమ్యూనిస్ట్ పార్టీలు, బిజెపి,టిఆర్‌యస్ సభ్యులు దాదాపుగా 14, 15 మంది కలిసిపోయి అక్కడ చూసి, ఇక్కడ ఏవిధమైన ఇర్రెగ్యులారిటీస్ లేవని అందరూ చెప్పిన తర్వాత కూడా, ఒక్క జనార్థన్‌రెడ్డిగారు మటుకు అక్కడి వారితో గొడవ పడి అక్కడ కూడా వాకౌట్ చేశారు. దాన్ని పట్టుకుని అక్కడ మాకు ఏ సమాచారం ఇవ్వలేదని అంటున్నారు. సమాచారమంతా ఇచ్చారు. ఏ ఒక్క సమాచారాన్ని దాచవలసిన అవసరం లేదు. ఇంకా ఎన్నెన్ని రాశారు అధ్యక్షా? ఆరోజు మైనింగ్ లీజులున్నాయి, ఆ మైనింగ్ లీజుల వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా ఆదాయం వస్తుంది, ఆ ఆదాయాన్ని తీసుకోవడానికి ఎందుకు ప్రయత్నం చేయకూడదని కొంతమంది గౌరవ సభ్యులు అడిగారు. దయచేసి ఒక్క విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని కోరుతున్నాను. ఎక్కడైనా ఒక ప్రైవేటు ఇండస్ట్రీ లాభాలలో వుంటే దాన్ని గవర్నమెంటు టేకోవర్ చేసుకోవాలి, నష్టాలలో వుంటే మాత్రం వాళ్ల మానాన వాళ్లను వదలేయాలా? ఆవిధంగా అనుకుంటే రిలయన్స్ ఇండస్ట్రీ భారతదేశంలో అసలు వచ్చి వుండేదే కాదు. అలా అనుకుని వుంటే ఆంధ్రప్రదేశ్‌లో రెడ్డీస్ లేబరేటరీస్ వచ్చి వుండేది కాదు. ఎప్పుడైనా కూడా liberalized economic policy లో ఒక మైన్‌కు సంబంధించి రా మెటీరియల్ ఏదైనా వుంటే దాన్ని చూపించి వ్యాల్యూ అడిషన్ ఏమైనా చేయించి దాని ద్వారా గవర్నమెంటుకు అదనంగా ట్యాక్స్ వచ్చే ఏర్పాటు చేయాలి. Liberalized economic policy లో ప్రతిదీ గవర్నమెంటు చేయించడం కానే కాదు . ఓబులాపురం మైన్స్ కంపెనీకి సంబంధించి వాళ్లు కేవలం మైన్ ఓనర్స్‌గానే వుంటూ , వున్న మెటీరియల్‌ను చైనాకో, ఇంకొక దేశానికో ఎక్స్‌పోర్ట్ చేసుకుంటుంటే, గవర్నమెంటు తరఫున వారిని పిలిచి మాట్లాడి, వారితో ఒక స్టీలు ఇండస్ట్రీ పెట్టించే ఏర్పాటు చేశాం . ఇప్పటికే వాళ్లు పెడుతున్న ఆ స్టీలు ఇండస్ట్రీకి దాదాపుగా రూ. 13వందల కోట్లు ఖర్చయింది. అది పూర్తయ్యేనాటికి రూ. 7వేల కోట్లు ఖర్చవుతుంది. రూ. 7వేల కోట్ల ఇండస్ట్రీ పెట్టాలంటే కనీసం రూ. 4, 5 వేల కోట్ల అప్పులు కూడా అందులో వుంటాయి . రూ. 4, 5వేల కోట్ల అప్పులు, రూ. 2, 3వేల కోట్ల సొంత డబ్బు కలిపి ఇండస్ట్రీ పెడితే, నాకు సరిగా గుర్తు లేదు గానీ, ఇంతకు ముందు ఇదే హౌస్‌లో లెక్కలు కూడా చూపించాం, ఆ ఇండస్ట్రీ ద్వారా సేల్స్ ట్యాక్స్, ఎక్సైజ్ డ్యూటీ రూపేణా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం దాదాపుగా వెయ్యి నుంచి పన్నెండు వందల కోట్ల ఆదాయం వస్తుంది. అటువంటి ఇండస్ట్రీ నిర్మాణం జరుగుతోంది . ఎంత అన్యాయంగా వుంది అధ్యక్షా ఈ ప్రతిపక్షాలు మరియు ప్రతిపక్షాలకు కొమ్ముకాచే వార్తాపత్రికల వ్యవహార శైలి !

ఉ.9.30

అధ్యక్షా, ఇండస్ట్రీ ఏర్పాటు చేసుకోవడానికి కడప జిల్లాలోని ముద్దనూరు అనే ఊరు దగ్గర దాదాపు 10వేల ఎకరాల స్థలం ఇచ్చాము. అదేదో కె.సి.కెనాల్ కింద ఉన్న ల్యాండో, మంచి మాగాణి భూమో ఇచ్చినట్లు వ్రాశారు. అక్కడ పెద్ద పెద్ద సెలయేర్లు ఉన్నాయని, నెమళ్లు ఫించం విప్పి నాట్యమాడుతున్నాయని, జింకలు విపరీతంగా తిరుగుతున్నాయని అని వ్రాశారు. పర్యావరణాన్ని నాశనం చేశామని వ్రాశారు. అటువంటి భూమిని కూడా ప్రతిపక్ష సభ్యులు చూసి వచ్చారు.

డా.ఎన్.జనార్ధన్ రెడ్డిః ఓబులాపురం మైనింగ్ గురించి చెప్పండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిః ఓబులాపురం మైనింగ్ గురించి చెబుతాను. బ్రాహ్మణి స్టీల్ గురించి చెబుతాను. ఎందుకు తొందరపడతారు? లేచి నిలబడింది చెప్పడానికే జనార్ధనరెడ్డిగారూ. ఐ విల్ డెఫినెట్లీ స్పీక్. ఆ భూమి అంతా ఒక రాళ్ల గుట్ట, డ్రై ల్యాండ్. అది కల్టివేషన్‌కు పనికి రాదు. ఒక్కరు కూడా పట్టా కావాలన్న పాపాన పోలేదు. అది ఏటవాలుగా ఉంది. అటువంటి భూమిని ఎకరం రు.18 వేల చొప్పున ఇచ్చినట్టు గుర్తు. అక్కడికి వెళ్లి వచ్చిన వారినడగండి. అది ఎకరం రు.5 వేలు కూడా చేయదు. ఎవడి తల మీద అయినా రూపాయి పెట్టి పావలాకు కొనమంటే కొనరని అంటారే అటువంటి భూమి అది. రు.10 లు ఎదురిచ్చినా ఎవరూ కొనరు. ఎవరూ తీసుకోరు. ఆ ఫ్యాక్టరీ నిర్మాణంలో ఈ రోజు ఆ భూమి లెవెలింగ్‌కు రు.200కోట్లు ఖర్చు అయింది. ఏదో ఒక విధంగా ఎవరినో ఒకరిని తీసుకువచ్చి అభివృద్ధి చేసే కార్యక్రమం చేస్తుంటే, ప్రతి దానికీ అడ్డమే, ప్రతి దానికి అడ్డమే. నిజంగా ఒక పరిశ్రమ పెట్టాలంటే ఎంత కష్టమైన పని. విశాఖపట్టణంలో ఒక స్టీల్ ఫ్యాక్టరీ తీసుకురావడానికి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని ఉద్యమాలు చేసి దాదాపు 130 మంది నిండు ప్రాణాలను కోల్పోయిన పరిస్థితి మన రాష్ట్ర చరిత్రలో ఉంది. ఈ రోజు రాష్ట్రప్రభుత్వానికి సంబంధించిఒక చిటికెన వేలంత పని లేకుండా, రూపాయి ఖర్చు లేకుండా , రాష్ట్ర ప్రభుత్వానికి ఆ ఫ్యాక్టరీ వల్ల సంవత్సరానికి రు.1000కోట్లు ఆదాయం వచ్చే అంత పెద్ద ఫ్యాక్టరీ తీసుకువస్తుంటే ఆ మైనింగ్ టేకోవర్ చేయండి, నేషనలైజ్ చేయండనడం పద్ధతి కాదు. That is not the policy being followed in the liberalized scenario in the entire world.

వెస్ట్ బెంగాల్ లాంటి రాష్ట్రం కూడా మారిపోతుంది. బుద్ధదేవ్ భట్టాచార్యను కనుక్కోండి. ఆయన ఎంత కష్టపడైనా పరిశ్రమలు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అటువంటి పరిస్థితులలో మనం వెనుకకు పోతున్నాము. ఆర్ వి గోయింగ్ బ్యాక్? బాక్సైట్ ఖనిజం వైజాగ్‌లో ఉంది. ఆయన 9సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బాక్సైట్ పరిశ్రమలు ఎందుకు తీసుకురాలేదు? ఈ రోజు మేము రెండు బాక్సైట్ పరిశ్రమలు తెచ్చాము. పనులు జరుగుతున్నాయి. దానికి సంబంధించిన ప్రొడక్షన్ ఈ రోజు కాకపోతే రేపైనా వస్తుంది. ప్రతి ప్రాజెక్టు పైనా పందల కోట్ల రూపాయలు గవర్నమెంట్‌కు ట్యాక్సేషన్ వస్తుంది. ఇంకో గౌరవసభ్యులు ఏమన్నారంటే గవర్నమెంట్‌కు వచ్చే లాయల్టీ ఇంకా సెస్ కూడా రావాలని చెప్పడం జరిగింది. టన్నుకు రు.50లు సెస్ వసూలు చేసే ప్రయత్నం చేస్తే దానికి వ్యతిరేకంగా కోర్టుకు పోతే అటువంటి వారికి ఇంకో లీజు ఇవ్వడానికి చూస్తే ఇదెక్కడి పద్ధతని అడిగారు. ఎవరైనా ప్రభుత్వ ఉత్తర్వుకు సంబంధించిన పనిచేస్తే, ఆ ఉత్తర్వు పైన వారికేదైనా ఇబ్బంది ఉంటే లీగల్‌గా వారికి ఎవెన్యూస్ ఓపెన్ అయితే అక్కడికి వెళ్లి..are they not supposed to agitate ? Are they not supposed to fight it out in the court? Are we living in a democracy or not? అది డెమోక్రసీనా? మీరు ఫలానా

విషయంలో కోర్టుకు వెళ్లారు కాబట్టి ఇంకో చోట తొక్కేస్తాము, ఇంకో చోట వత్తేస్తామంటే ఎలా? అటువంటి యాటిట్యూడ్ గవర్నమెంట్‌కు ఉండకూడదు. The Government is not supposed to do that. Democratically elected Government has no right to do that. Sir, everyone has the legal right, at any point of time, to question anything in the Court of Law. Everyone got that right. ఇదేమిటి? అన్నిటికంటే ముఖ్యమైంది అసలు ఈ లీజులు ఇచ్చింది ఎవరు?

(టిడిపి నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ పోలవరం మైనింగ్ కంపెనీని లీజుకు ఇచ్చింది ఎవరు? జి.ఒ.ఎమ్.ఎస్. నెం .236 తే.10.12.1996 ద్వారా అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం జి. రామ్‌మోహన్‌రావ్ అనే అతనికి తే.14.12.1984 నుండి తే.13.12.2004 వరకు రెన్యువల్ మంజూరు చేశారు. ఈ లీజు 1984కంటే ముందున్న ఎగ్జిస్టింగ్ లీజ్. అది వేరియస్ రీజన్స్ వల్ల రెన్యువల్ కాలేదు. అప్పట్లో పది , పదిహేను సంవత్సరాలుగా రెన్యువల్ చేయించమని అప్లికేషన్ పెట్టుకుంటే అది పెండెన్సీలో ఉంది. దానిని 1996వ సంవత్సరంలో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దానికి సంబంధించిన రెన్యువల్ గ్రాంట్ చేశారు. 1996లో వారు గ్రాంట్ చేసిన రెన్యువల్ 2002వ సంవత్సరంలో తే.18.2.2002వ తేదిన రామ్ మోహన్‌రావు నుండి ఓబులాపురం మైనింగ్ కంపెనీకి ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అంటే గాలి జనార్ధన్‌రెడ్డికి బదిలీ చేశారు.

ఉ 9.40

అధ్యక్షా, బదిలీ చేసినప్పుడు, బదిలీ చేసిన తరువాత ఈ ఓబుళాపురం మైనింగ్ కంపెనీ కోర్టుకు వెళ్లింది. కోర్టుకు వెళ్లి మాకు 1984 నుండి 2004 వరకు రెన్యువల్ చేసిన లీజు మాకు వచ్చింది, కానీ దానిని మంజూరు చేసింది 1996వ సంవత్సరంలో. దానికి సంబంధించిన లీజు అగ్రిమెంట్ 1997వ సంవత్సరం. మేము ఎప్పుడైతే లీజు అగ్రిమెంటులో ఎంటర్ అయ్యామో లీజు అగ్రిమెంటు నుండి 20 సంవత్సరముల లీజు మాకు ఇవ్వాలి తప్ప అంతకు ముందు 10,15 సంవత్సరములు రెన్యువల్ పీరియడ్ చేయకుండా గవర్నమెంటు తప్పు చేసి, దానికి సంబంధించి రెన్యువల్ చేయడంలో గవర్నమెంటు చేసిన తప్పుకు మేము శిక్షకు బాధ్యులము కాకూడదు కదా, మాకు మళ్లీ దానికి సంబంధించిన అగ్రిమెంటు ఎంటర్ అయింది 1997వ సంవత్సరంలో. ఆ 1997వ సంవత్సరం నుండి మళ్లీ మాకు 20 సంవత్సరములు లీజు ఇవ్వమని వారు హైకోర్టుకు వెళితే కోర్టు దానికి సంబంధించిన విషయంలో పూర్తిగా విచారించి వీళ్ల యొక్క ఆర్గ్యుమెంట్ కరెక్ట్‌గా వుంది, గవర్నమెంట్ చేసిన తప్పుకు అంటే 1984వ సంవత్సరంలో ఎప్పుడైతే అది ఎక్స్‌పైర్ అయిపోయిందో అది 1984 నుండి 1997వ సంవత్సరం వరకు రెన్యువల్ చేయకుండా వుంది. 13 సంవత్సరములు వాళ్లు గవర్నమెంటు చేసిన తప్పుకు ఈ లీజుదారుడు బాధ్యుడు కాకూడదు అనే ఉద్దేశ్యంతో దీనిని 1997వ సంవత్సరంలో ఎప్పుడైతే లీజు అగ్రిమెంట్ ఎంటర్ అయ్యారో అప్పటి నుండి 20 సంవత్సరములు ఇది ఇవ్వమని చెప్పింది. మేము చేసింది 10.9.2004న హైకోర్టు ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేశాము. 10.9.2004 సంవత్సరానికి మా గవర్నమెంటు వచ్చింది. ఆ సమయంలో హైకోర్టు ఆర్డరును మేము ఇంప్లిమెంట్ చేశాము. ఈ హైకోర్టు ఆర్డరుకు వ్యతిరేకంగా మేము ఎందుకు సుప్రీం కోర్టుకు పోయి వుండకూడదు అని అడగవచ్చు. కానీ చాలా క్లియర్‌గా గవర్నమెంటు చేసిన తప్పుకు లీజుదారుడిని బాధ్యుడిని చేయకూడదని ఆ 13 సంవత్సరాలు ఈ లీజు పీరియడ్‌లో యాడ్ చేయమని అంటే We also felt that the High Court Judgement is correct. హైకోర్టు జడ్జిమెంట్ కరెక్ట్ అని మాకు అనిపించింది, చేశాము, what is wrong ?మేము చేసిన తప్పు ఏమిటి?

( అంతరాయం )

( పాయింట్ ఆఫ్ ఆర్డర్ అంటూ డా యన్. జనార్ధన రెడ్డి సభకు అంతరాయం కలుగజేయసాగారు )

MR. DEPUTY SPEAKER: When the Leader of the House is speaking, all of you should co-operate. You should not raise a Point of Order.

డా యన్. జనార్ధన రెడ్డి : హైకోర్టు ఆర్డర్ వుంది సార్. సత్యదూరమైన విషయాలు మాట్లాడుతున్నారు. హైకోర్టు ఆర్డరును సభ ముందు వుంచండి.

DR Y.S. RAJASEKHARA REDDY : Sir, I am on my legs. నేను మాట్లాడిన తరువాత మళ్లా మీరు మాట్లాడండి, నేను ఏమీ వద్దని అనను. ఈ విధంగా జరిగిన తరువాత ఇన్ని రకాలుగా వుంది, ఆర్డరుగా పోతూ వుంటే, ఇంతకూ విషయం ఏమంటే 90వ దశకంలో ఈ లీజుకు సంబంధించిన ఐరన్ ఓర్ మైన్స్‌కు సంబంధించి ఎవరైనా మైనింగ్ చేస్తుంటే ఆ మైన్ పైన కనీసం 5,10 శాతం కూడా లాభాలు వచ్చేవి కావు. 2000 దశకంలో దీనికి సంబంధించిన లాభాలు బాగా పెరిగాయి. ముఖ్యంగా చైనా దేశం ఇంపోర్ట్ చేసుకోవడం మొదలుపెట్టిన తరువాత బాగా ఎక్కువగా దీనికి సంబంధించిన ధరలు పెరిగాయి. ధరలు పెరిగి వాళ్లకు ఏదైనా పది రూపాయలు లాభం వస్తున్నప్పుడు ఒక మైన్ ఓనర్‌ని పిలిచి స్టీలు ఫ్యాక్టరీ ఎస్టాబ్లిష్ చేయమని మేము కోరితే వాళ్లు స్టీలు ఫ్యాక్టరీ ఎస్టాబ్లిష్ చేస్తుంటే, ఏదో రాష్ట్రంలో ఒక మంచి పని జరుగుతా వుంది. ప్రతిపక్ష పార్టీలు అంటే కేవలం విమర్శకు కోసమే కాదు కదా వుండేది, ఏదైనా ఒక మంచిపని జరుగుతుంటే ఫైన్, మంచి జరుగుతుంది, బాగా చేస్తుందని అనకండి మీరు. నో,నో, అనవద్దు మీరు అనకపోయినా మేము ఏమీ బాధపడం, కానీ మంచి జరుగుతుంటే దాని పైన కేవలం బురద చల్లే కార్యక్రమమే చేస్తుంటే ఎవరైనా పారిశ్రామికవేత్తలు ఇక్కడకు రావాలంటే భయపడే పరిస్థితి తీసుకువస్తున్నారు. ఎవరైనా పారిశ్రామికవేత్తలు ఇక్కడకు వచ్చి ఏదైనా పరిశ్రమ పెట్టుకొనే ప్రయత్నం చేస్తుండి, రావాలంటే భయపడే పరిస్థితులు తీసుకువస్తే ఎట్లా? రక రకాలైన అలిగేషన్స్. ఏదో ఒకటి వున్నదీ, లేనిదీ వూరికే అలిగేషన్స్ చేసే కార్యక్రమం చెయ్యకూడదని నేను కోరుతున్నాను.

( అంతరాయం )

ఎక్కడెక్కడైతే ఇంకా ప్రతిచోట కూడా ఎంత చిన్న ప్రకృతి వనరులు వున్నా కూడా దానిని ప్రాపర్‌గా వాడాలని ప్రయత్నం చేస్తున్నాము. కడప, కర్నూలులో కూడా అక్కడక్కడా కొంత Deposits of low grade Iron Ore వున్నాయి. మామూలుగా పెద్దవాళ్లు ముందుకు రారు కాబట్టి ఎవరికైనా చిన్న,చిన్న వాళ్లకు అది ఇచ్చినా కూడా అది వయబుల్ కాదు, ఎందుకంటే దానికి మార్కెట్ లేదు. లో గ్రేడ్ ఐరన్ ఓర్‌కు మార్కెట్ లేదు. మన అదృష్టవశాత్తూ ఈ మధ్యనే యూనియన్ గవర్నమెంటులో మినిష్టర్ ఆఫ్ స్టేట్ ఫర్ స్టీల్‌కు సాయిప్రతాప్ గారు అయ్యారు. నేను సాయి ప్రతాప్‌ను పిలిచి మాట్లాడి NMDC & APMDC జాయింట్ వెంచర్ ఏర్పాటు చేసి కడప, కర్నూలులో వున్న పాకెట్ డిపాజిట్స్‌ను ఎక్స్‌ప్లాయిట్ చేస్తూ NMDC & APMDC జాయింట్ వెంచర్‌తో ఒక బెనిఫికేషన్ ప్లాంట్ ఏర్పాటు చేయించే ప్రయత్నాలు చేస్తున్నాను. It may cost a hundred crores or two hundred crores, whatever it is…ఎక్కడైనా కూడా పరిశ్రమ వస్తే, ఏదైనా పని చేయగలిగితే పది మందికి ఎంప్లాయిమెంట్ వస్తే, ఎక్కడెక్కడ ఎంప్లాయిమెంట్ రాగలుగుతుందని భూతద్దం వేసి వెతుకుతున్నాము. అల్టిమేట్‌గా ఇంత మానవ వనరులు వున్నాయి ఈ రాష్ట్రంలో. బాగా ట్రెయినింగ్‌లు కూడా ఇప్పించే ఏర్పాట్లు ఒక వైపు చేస్తూ, మరొకవైపు ట్రెయినింగ్ అయిన పిల్లలకు ఏదో ఒక రకంగా ఉద్యోగావకాశాలు రావాలంటే చిన్నే, పెద్ద పరిశ్రమలు రావాలి కదా. ఒక పరిశ్రమ తీసుకువచ్చే ప్రయత్నం మేము చేస్తుంటే ఎన్ని రకాలుగా బురద చల్లే కార్యక్రమం చేస్తూ వుంటే పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు. ఇన్ని

రకాలుగా, ఇంత బాగా జరుగుతుంటే ఇదే హౌస్‌లో ఇంతకు ముందు ఒకసారి కాదు, రెండుసార్లు కౌన్సిల్‌లో ముందు, తరువాత ఈ హౌస్‌లో ఒక రోజు కాదు, రెండు రోజులు, నాలుగు రోజులు, ఐదు రోజులు అనుకుంటాను. 4,5 రోజులు చాలా రకాలుగా జరుగుతుందని అనిపించి ఆ రోజు వారిని పంపించి అన్ని పార్టీలకు సంబంధించిన అసెంబ్లీలో, కౌన్సిల్‌లో అన్ని పార్టీలకు సంబంధించిన గౌరవ సభ్యులు 12 మందిని ఒక కమిటీగా వేసి ఈ ఓబుళాపురం మైనింగ్‌లో ఏదో ఎన్‌క్రోచ్‌మెంట్‌లు జరుగుతున్నాయి, అన్యాక్రాంతంగా వారికి అధికారం లేకుండానే విపరీతమైన మైనింగ్ చేస్తున్నారు, గవర్నమెంటుకు చాలా నష్టం వస్తుందని చెబితే గౌరవ సభ్యులు అందరూ కూడా 12 మందిని కలిపి అక్కడకు పంపించాము. అక్కడకు పంపిస్తే ముఖ్యంగా అందరూ గమనించింది ఏమంటే ఈ ఓబుళాపురం మైనింగ్ కంపెనీ అంటే గాలి జనార్ధన రెడ్డికి సంబంధించిన మైనింగ్ కంపెనీ ఏదైతే వుందో దీని చుట్టూ అదర్ లీజెస్ వున్నాయి. మైనింగ్ పనులు జరుగుతా వున్నాయి, ఈయన ఏవైనా ఎన్‌క్రోచ్ చేస్తే, పక్క మైన్‌లోకి పోతే వాళ్లు ఎందుకు ఊరుకుంటారు? అని అన్ని విషయాలు చూసి వీళ్లకు సంబంధించిన మొత్తం ఇన్‌ఫర్‌మేషన్‌లు చూసి మైనింగ్‌కు సంబంధించిన, లీజులకు సంబంధించిన లైన్స్ అన్నీ కూడా ఎగ్జామిన్ చేసి జనరల్‌గా బాగుందని సర్టిఫికేట్ ఇవ్వడం కూడా జరిగింది. ఆ పద్ధతిలో వారు మాట్లాడడం కూడా జరిగింది. వీళ్లందరిలోకి నాగం జనార్ధన రెడ్డి గారు వెళ్లారు ఒక సభ్యుడిగా. ఈ 12 మందిలో నాగం జనార్ధన రెడ్డి గారు పోయి ఏమి చేశారు అక్కడ?

( అంతరాయం )

అన్ని పార్టీలకు సంబంధించిన వాళ్లు వెళ్లారు. మిగిలిన అన్ని పార్టీలకు, అక్కడ సక్రమంగా కనపడింది. సిపిఐ పార్టీకి, సిపిఐ(యం) పార్టీకి, టిఆర్‌యస్ పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి, బిజెపి పార్టీకి ఈ 5 పార్టీలకు సంబంధించిన సభ్యులకు అక్కడ ఏమీ మేజర్‌గా ఇర్రెగ్యులారిటీస్ జరగడం లేదు, సక్రమంగా జరుగుతుంది, ఇంకా ఏదైనా కావాలంటే జనరల్‌గా గవర్నమెంటు ఇంకొంచెం జాగ్రత్తగా చూసుకుంటే బాగుంటుందనే పద్ధతిలో మాట్లాడారు.

ఉ.9.50

తెలుగుదేశం పార్టీకి చెందిన డా.నాగం జనార్ధన రెడ్డి మట్టుకే దీంట్లో విపరీతమైన ఇర్రెగ్యులారిటీస్ జరుగుతున్నాయని రకరకాలుగా మాట్లాడారు. అక్కడకు వెళ్లిన 11 మంది సభ్యులతో ఈయన కొట్లాడాడు. 11 మంది సభ్యులతో కొట్లాడి అక్కడ నుండి వాకవుట్ చేశాడు. ఎవరైనా అసెంబ్లీలో వాకవుట్ చేయడాన్ని చూసాము. ఈయన అక్కడ కూడా వాకవుట్ చేశాడు. అంతటితో ఊరుకోలేదు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 151, 152లో ఇర్రెగ్యులారిటీస్ జరిగాయని పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశాడు. అది కూడా ఇంకా హైకోర్ట్ పరిధిలో పెండింగ్‌లో ఉంది. High Court is examining that. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకి, బళ్లారి మైనింగ్ కంపెనీకి బార్డర్ డిస్‌ప్యూట్ ఉంది. బళ్లారి ఐరన్ ఓర్ కంపెనీ అనుకుంట నాకు గుర్తున్నంతవరకూ. ఆ బళ్లారి ఐరెన్ ఓర్ కంపెనీకి, వీళ్లకు బార్డర్ డిస్‌ప్యూట్ ఉంది. బళ్లారి ఐరన్ ఓర్ కంపెనీ, మా దాంట్లో ఓబుళాపురం ఐరెన్ ఓర్ కంపెనీ వాళ్లు ఎంక్రోచ్ చేశారని అన్నారు. దీనకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డీటెయిల్డ్‌గా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో, మైనింగ్ డిపార్ట్‌మెంట్‌తో, రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌తో ఈ మూడు డిపార్ట్‌మెంట్స్‌తో కలిసి డీటెయిల్డ్‌గా సర్వే చేయించింది. దీనికి సంబంధించి విలేజ్, ఫారెస్ట్ బౌండరీస్‌ని 1887, 1867 సంవత్సరాలకు సంబంధించిన మ్యాప్‌లను తీసుకొచ్చారు. ఆ విధంగా మొత్తం సర్వే చేశారు. బళ్లారి ఐరెన్ ఓర్ కంపెనీ వారు, మా దాంట్లో ఓబుళాపురం మైనింగ్ కంపెనీ వారు

ఎంక్రోచ్ చేశారని అలిగేషన్ చేశారు. తీరా చూస్తే 2.7 హెక్టార్ల ఓబుళాపురం మైనింగ్ కంపెనీలోనే వాళ్లు ఎంక్రోచ్ చేశారు తప్ప వీళ్లు ఎంక్రోచ్ చేయలేదని రిపోర్ట్ వచ్చింది.

(ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన శాసనసభ్యుల నుండి "హో" "హో" "హో" "హో" "హో" అంటూ కామెంట్స్ చేశారు)

ఎందుకు హో, హో, హో, హో అంటున్నారు? ఏమయ్యింది?

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధనరెడ్డిచే అంతరాయం)

జనార్ధన్ రెడ్డి గారు ఎందుకు మాట్లాడుతున్నారో, ఏ విధంగా మాట్లాడుతున్నారో నాకు తెలియదు కాని ఇష్యూ లేని చోట ఇష్యూ చేసే ప్రయత్నం చేస్తున్నారు. గడచిన అయిదు సంవత్సరాలు కూడా ఈ విధమైన పద్ధతినే కొనసాగించారు. మేము ఏదో తినిపోతున్నాము, తినిపోతున్నాము అని అన్నారు. ఆఖరికి ప్రజలు అయిదేళ్ల తరువాత ఏమి చెప్పారో తెలుసు కదా. ఎవరు తిన్నారో చెప్పారు కదా. ఏమైనా అర్థం ఉందా? ఊరికే నోటికి వచ్చినట్లు మాట్లాడొద్దు.

అధ్యక్షా, ఈ సర్వేలో ... A Committee of Forest, Mining and Survey & Land Records Department visited the site and surveyed the boundaries with ONT and Bellary Joint Company – whatever it is. They took the GTS point fixed by Survey of India and communicated in writing to the Government of India. సర్వే ఆఫ్ ఇండియా వాళ్ల జి.టి.ఎఫ్ పాయింట్ ప్రకారమే సర్వే చేశారు. This report was also given to us on 17.03.2008. ఈ బళ్లారి ఐరెన్ ఓర్ కంపెనీ వారు ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ఎంక్రోచ్ చేసిందని హైకోర్టుకి కూడా వెళ్లారు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్ చేసిన సర్వే రిపోర్ట్‌ను హైకోర్టుకి చూపించాము. హైకోర్టు ఈ రిపోర్ట్‌ను చూసి అంతా బాగుందని చెప్పింది. దీని మీద మళ్లీ వారు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు వారు కూడా చూసారు. దీనికి సంబంధించిన విషయాలు సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నాయి. ఇంకా పూర్తి కాలేదు. ఆ రెండు హెక్టార్ల భూమి వీరిదా, వారిదా అనేది సుప్రీంకోర్టు పరిధిలో ఉంది. సుప్రీం కోర్టు ప్రైమాఫేసీ .. వీళ్లేమైనా ఎంక్రోచ్ చేశారని అనుకుంటే, ఆ రెండు హెక్టార్లలో ఎవరూ ఎంటర్ కాకూడదని చెప్పేది కదా. వాళ్లు కూడా చెప్పలేదు కాబట్టి పని జరుగుతుంది. ఎన్విరాన్‌మెంట్ మినిస్టర్ ఏమి చెప్పాడు. ఆయన చెప్పింది ఏమిటి? దీనికి సంబంధించి సర్వే ఆఫ్ ఇండియా వారితో మేము సర్వే చేయిస్తాము, చేయించే ఉద్దేశ్యంలో ఉన్నామని అన్నారు. ఫారెస్ట్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్, సుప్రీంకోర్టుకు ...

(తెలుగుదేశం పార్టీకి చెందిన డా.ఎన్.జనార్ధనరెడ్డిచే అంతరాయం)

నో, నో. ఏదైనా స్టార్ట్ చేయాలన్నా, చేయించాలన్నా మనం చట్టపరంగా పనిచేయాలి. మేము ఏమైనా నియంతలమా? Anything and everything in the State of Andhra Pradesh will go as per rules and norms. You just cannot take Law into your hands. No, that will not be allowed. ఇది ఎట్టి పరిస్థితులలో జరగదు. We are living in a democratic country. సుప్రీంకోర్టు ఆ మాట చెప్పిన తరువాత కూడా ఈ విషయమై మళ్లీ క్లారిఫికేషన్ నిమిత్తం సుప్రీంకోర్టుకు ఓబుళాపురం మైనింగ్ కంపెనీ వారు వెళ్లారు. జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకి సంబంధించి....... ఆ బళ్లారి

ఐరెన్ ఓర్ కంపెనీకి సంబంధించిన పెయిడ్ జాబ్ అంతకు ముందే చేస్తున్నారు కాబట్టి ఆ పెయిడ్ జాబ్ చేస్తున్నవారితోనే ఈ సర్వే చేయించడం తప్పని మళ్లీ ఓబుళాపురం మైనింగ్ కంపెనీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. అప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఏమి చెప్పిందంటే, రాష్ట్రప్రభుత్వాన్ని అడిగితే విషయం కరెక్టేనని, అప్పుడు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రాష్ట్రప్రభుత్వానికి సజెస్ట్ చేసింది, మీరు కావాలనుకుంటే ఐ.బి.యం అసిస్టెన్స్ తీసుకొని సర్వే చేయించుకోండి అని అన్నారు. అప్పటికే గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పూర్తి సర్వే చేసింది కాబట్టి మేము చేసిన సర్వే పూర్తిగా కరెక్టేనని అంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్‌ని ఇన్స్‌పెక్షన్‌కి ఈ మధ్యనే పంపించింది. వాళ్లు ఇన్స్‌పెక్షన్ చేసి వెళ్లారు. ఆ రిపోర్ట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి, సుప్రీంకోర్టుకు సబ్మిట్ చేస్తున్నారు. Whatever to happen is happening as per law. In High Court he is getting agitated. నాగాం జనార్ధన్‌రెడ్డి గారే మళ్లీ పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. In Supreme Court he is getting agitated. ఎవరికి ఉన్న రైట్స్‌ని వారు ప్రొటెక్ట్ చేసుకోడానికి ప్రైవేట్ కంపెనీలు చూస్తుంటాయి. In what way we are concerned? వాళ్లకు ఏదైనా రైట్ ఉంటే, చట్టప్రకారం వాళ్లను అజిటేట్ చేసుకోమనండి. రెండు హెక్టార్లకి సంబంధించి బార్డర్ డిస్‌ప్యూట్ ఏదైనా ఉంటే let them agitate. కాని అధ్యక్షా, ఏదైనా ఒక పద్ధతిగా జరగాలి. పేపర్‌లో ఏదో రాశారని, ఏదో జరిగిపోతుందని, అసెంబ్లీకి సంబంధించిన మంచి సమయాన్ని, విలువైన సమయాన్ని వేస్ట్ చేయడం తప్పు. ఈ అసెంబ్లీలో దీని గురించి చర్చించడం మూడవ సారి అనుకుంట ! ఇంకెన్ని సార్లు మాట్లాడతాము? కౌన్సిల్‌లో ఇంతకుముందు, ఒకటి, రెండు సార్లు మాట్లాడాము. ఇంకెన్ని సార్లు మాట్లాడతాము? ఎన్ని సార్లు మేము జవాబు చెబుతాము? కేవలం మా పైన నీలాపనిందలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. నేను చెప్పింది కరెక్ట్ అని ప్రజలందరూ అనుకుంటున్నారు. మళ్లీ అనుకోబోతున్నారు. అల్టిమేట్‌గా మేము చేసిన మంచి పనుల వల్ల దాదాపు ఏడు వేల కోట్ల రూపాయల పరిశ్రమ వచ్చే ప్రయత్నం జరుగుతుంది. Parishrama is getting built. ఇప్పటికే పదమూడు వందల కోట్ల రూపాయల ఖర్చు జరిగింది. అది ఒక సంవత్సరానికో, రెండు సంవత్సరాలకో పూర్తి అయితే గవర్నమెంట్‌కి వెయ్యి కోట్ల రూపాయల లాభం వస్తుంది. అటువంటి పరిస్థితులలో మైన్స్‌ని టేకోవర్ చేయవలసిన పని లేదు. మైన్స్‌ని నేషనలైజ్ చేయడం మీనింగ్‌లెస్ అవుతుంది. ఈ లిబరలైజ్డ్ ఎకానమీలో అటువంటి ఆలోచన చేయడం తప్పు అవుతుంది. మేము కోరేది ఒక్కటే. Please give some constructive suggestions to us. డెమాక్రసీలో మాకు 156 సీట్లు వారికి 95 సీట్లు వచ్చాయి. మిమ్మల్ని ఒక వాచ్‌డాగ్‌గా, ఎఫెక్టివ్ అపోజిషన్‌గా, కన్‌స్ట్రక్టివ్ అపోజిషన్‌గా పనిచేయమని రాష్ట్రప్రజలు అవకాశం ఇచ్చారు. Why don't you do it?

SRI G. MUDDUKRISHNAMA NAIDU (without mike) : We are doing that.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి : ఇంత చరిత్ర అయ్యాకా కూడా మళ్లీ హౌస్ కమిటీ ఎందుకు? ఎన్నిసార్లు ఈ కమిటీలు? ఒక పక్క హైకోర్టులో, మరోపక్క సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. ఇంకొక పక్క పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ వేశారు. అంతకు ముందు అన్ని పార్టీలకు సంబంధించిన 12 మంది సభ్యులు విజిట్ చేశారు. మిగిలిన 11 మందికి తప్పు కనపడడం లేదు. ఒక్క జనార్ధన్‌రెడ్డికి మాత్రమే తప్పు కనిపిస్తుంది. ఏ విధంగా కూడా హౌస్ కమిటీ అవసరం లేదు. Let us not waste time of the Government and the House.

శ్రీ డి. నాగేందర్ : అధ్యక్షా, వాళ్లకు ఇచ్చే ముందు మాకు అవకాశం ఇవ్వండి.

ఉ.10.00

MR.DEPUTY SPEAKER: Please sit down. Let me explain. నాగేందర్‌గారూ, ఒక్క నిమిషం ఉండండి.

శ్రీ దానం నాగేందర్ ః అధ్యక్షా, నేను ఆ సబ్జెక్టులోకి పోను. ఓబులాపురంలో ఏమి జరుగుతుందో నేను చెప్పను. ఆ విషయంలో హైకోర్టులో నాగం జనార్ధనరెడ్డిగారు పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ వేశారు. I am not going into that details.

(తెలుగుదేశం సభ్యులు తమ సీట్లనుంచి లేచి అంతరాయం కలిగించసాగారు)

ఇది సభాధ్యక్ష స్థానానికి సంబంధించినది. ఇది సభా గౌరవానికి సంబంధించింది. అశోక్ గజపతిరాజుగారు గతంలో శాసనసభా వ్యవహారాల శాఖమంత్రిగా పనిచేసినపుడు ఆయన ఎన్నో రూల్స్ చెప్పారు. తమరిద్వారా వారిని ఒక ప్రశ్న అడుగుతున్నాను. దయాకరరావుగారు, గాలి ముద్దుకృష్ణమ నాయుడుగారు, వారి నాయకులకు మైక్ ఇవ్వమని అనడం జరిగింది. స్పీకర్ స్థానంలో కూర్చున్నవారికి అన్‌కండిషనల్‌గా వారు అపాలజీ చెప్పిన తరువాతే వారికి అవకాశమివ్వాలని కోరుతున్నాను. First let them tender their apology.

MR.DEPUTY SPEAKER : First let me set the records straight. మీరు దయచేసి కూర్చోండి. Please sit down. I need hearing. Even I should be given opportunity to talk. Please sit down. ఒక నిమిషం వినండి. మీకు ఓపిక లేకపోతే ఎట్లా ముద్దుకృష్ణమ నాయుడుగారూ!

(INTERRUPTIONS)

Discussion on matters pending before the Court as far as possible should be avoided in this House. The reason is very simple. The Rules were framed as per the Constitution. It was felt that the discussion in the House should not influence the outcome in the High Court or Supreme Court. The Speaker has got every right to decide whether the matter is sub judice or not. I am convinced that the matter is sub judice. However in the interest of the Members, I have allowed substantial discussion on this.

Let us leave the matter and go to the next question.

(తెలుగుదేశం సభ్యులు మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు ః సీఎంగారు చెప్పారు.

MR. DEPTUY SPEAKER : Chandrababu Naidu garu, Do you want to register your protest/ The matter is closed. We are going to the next question.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

SRI NARA CHANDRABABU NAIDU : Hear me. Hear me.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ప్రొటెస్ట్ రిజిస్టర్ చేస్తారా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం) : ప్రొటెస్ట్ కాదండి. వినరా మీరు? నన్ను చెప్పనివ్వర్లా ముఖ్యమంత్రిగారు చెప్పిన దానికి చెబుతున్నాను. అందుకు రెండు నిమిషాల టైం ఇవ్వండి.

MR.DEPUTY SPEAKER : Chandrababu Naidu garu, I have already given the ruling. The subject is closed. I am not allowing any more discussion on this subject. We are going to the next question. If you want to register your protest, I allow you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు వినండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నేను చెప్పింది మీరు విన్నారా?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను చెప్పేది వినండి. ఇపుడు మీరు ముందు వినాలి. దయచేసి మీరు వినాలి.

MR.DEPTY SPEAKER: If you are registering your protest, I will allow you.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు వినాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : దేని గురించి?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఆయన (ముఖ్యమంత్రి) ఒక గంట మాట్లాడారు. మీరు కూడా హౌస్‌ను ప్రాపర్‌గా కండక్ట్ చేయాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆయన ఎందుకు ఒక గంట మాట్లాడారో మీరు విన్నారా? మీ గౌరవసభ్యులు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : మీరు హౌస్‌ను మిస్‌లీడ్ చేస్తున్నారు. అలా చేయడం కరెక్ట్ కాదు.

(అంతరాయం)

వారు చెప్పినట్లుగా ఈ కేసు కోర్టులో లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : చంద్రబాబు నాయుడుగారూ,

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : You hear me.

MR. DEPUTY SPEAKER : Chandrababu Naidu garu, I have verified.

SRI NARA CHANDRABABU NAIDU : I have verified. I am challenging. కోర్టులో లేదు. నేను అన్నీ చెబుతున్నాను. I want to straighten the record.

MR.DEPUTY SPEAKER : The matter is admitted and pending before the court.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః నన్ను చెప్పనివ్వండి. మీరు సభను ఆర్డర్‌లోకి తెండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ఒక్క నిమిషం కూర్చోండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు ః అధ్యక్షా, కోర్టులో ఉన్నది జీవో నం.151 మరియు 152లమీద మాత్రమే కేసులు ఉన్నాయి. సర్వే నంబరు.1/3, ఓబులాపురం ......... ( మైక్ కట్ చేయబడింది)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః ఒక్క నిమిషం ఉండండి. Let's clarify on that position.

డా.కె.రోశయ్య ః అధ్యక్షా, మనం శాసనసభ గౌరవాన్ని కాపాడుకుందాం . ప్రతిపక్ష నాయకులుగానీ, మా సభ్యులు గానీ, మరొకరు గానీ అధ్యక్ష స్థానంలో గౌరవ స్పీకర్ ఉన్నా, తమరున్నా, ప్యానెల్ ఛైర్మన్ ఉన్నా, వారిచ్చిన ఆదేశాన్ని అనుసరించి సభలో కార్యక్రమాలు జరగాలి. ఇది సాంప్రదాయం. తరతరాలుగా ప్రజాస్వామిక వ్యవస్థ ఉన్న రాష్ట్రాల్లో గానీ, దేశాల్లోగానీ ఈ పద్ధతి ఉంది. ఇంత అనుభవమున్న ప్రతిపక్ష నాయకులు ఆరకమైన హుంకరింపు చేయడం న్యాయం కాదు. అట్లా మాట్లాడడం న్యాయం కాదు. ఆలోచించుకోండి. మరొకసారి ఆలోచించుకోండి ప్రశాంతంగా. స్పీకర్ రూలింగ్‌ను డిఫై చేయడమే కాకుండా స్పీకర్‌కే మీరు రూలింగ్ ఇచ్చేట్లుగా వ్యవహారం చేస్తే ఎట్లా అవుతుంది? ఇది పద్ధతి కాదు. దయచేసి.........

(అంతరాయం)

మరలా ఇల్లా మాట్లాడడం ఏమిటి? నేను కూర్చుంటాను. అధ్యక్ష స్థానంనుంచి పర్మిషన్ ఇస్తే లేచాను. కానీ, మీరు (ప్రతిపక్ష నాయకులను ఉద్దేశించి) జనార్ధనరెడ్డిగారు కూర్చో అంటే కూర్చోవడం కాదు. సభను హుందాగా నడపడానికి ప్రయత్నించండి. దయచేసి మీకున్న గౌరవాన్ని కాపాడుకోండి. స్పీకర్ స్థానంలో ఎవరు కూర్చున్నప్పటికీ వయసుతో నిమిత్తం లేకుండా గౌరవించడం , వారి రూలింగ్‌కు లోబడి కార్యక్రమాలను అందరూ అనగా ముఖ్యమంత్రిగానీ, మంత్రులు గానీ, ప్రతిపక్ష నాయకులు గానీ, సభ్యులు గానీ నడుచుకొన్నంతవరకే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది. అలా కాకుండా..........

(అంతరాయం)

కొత్త కొత్తగా వచ్చారు. ఏమి మాట్లాడుతున్నారో, వారు వింటున్నారు, మీరు వినడానికి తయారుగా లేరు. మీకు కావలసిందల్లా సభను డిస్టర్బ్ చేయడం. మీ దగ్గర సరకు లేదు, మాట్లాడేదానికి సత్తా లేదు. తప్పులన్నీ మీవి. కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు.

(అంతరాయం)

(తెలుగుదేశం సభ్యులు మాట్లాడడానికి అవకాశామివ్వాలని కోరసాగారు)

(శ్రీ దానం నాగేందర్‌చే అంతరాయం)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ ః నాగేందర్‌గారూ, మీరు కూర్చోండి. I named that Member. I have already warned that Member. మీరు కూర్చోండి. We will leave to his wisdom. Please sit down.

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

MR.DEPTY SPEAKER : Chandrababu Naidu garu, I am very clear.

(అంతరాయం)

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, ప్రొటెస్ట్ చేసే ముందు............

(కాంగ్రెస్ సభ్యులనుంచి అంతరాయం)

మొట్టమొదటిసారిగా I want to straighten the record. వారు ప్రొవోక్ చేసినా నేను ప్రొవోక్ కావడంలేదు, కాదలచుకోలేదు. వారు వ్యక్తిగతంగా నిందించినా కూడా నేను ఆ నిందకు నేను భయపడడంలేదు. దానిలో నేను క్లారిఫికేషన్‌కు వెళ్లడంలేదు. నిందించనివ్వండి. జీవో నంబరు 151, 152ల మీద హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉంది. ఇపుడు నేను చెప్పబోతున్నది హైకోర్టులో లేదు, సుప్రీంకోర్టులో లేదు. చాలా స్పష్టంగా నేను కొన్ని విషయాల్ని మీ దృష్టికి తీసుకరావాలనుకుంటున్నాను. ముఖ్యమంత్రిగారికి ఒక విషయం చెప్పాను. నేను ముందు లేచాను. నేను లేచినపుడు ముఖ్యమంత్రిగారు లేవడంతో వారికి సమాధానం చెప్పడానికి అనుమతిచ్చారు. దానిలో తప్పు లేదు. సభా నాయకుడిగా ఆయనకు ఆ హక్కు ఉంది. వారు చెప్పిన తరువాత మేమందరం ఇంటర్వీన్ అవుతాం . మిగిలిన విషయాలు చెబుతాం . ఇక్కడ ముఖ్యమంత్రి ..........

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణనుంచి అంతరాయం)

ముఖ్యమంత్రిగారు చెప్పిన దాంట్లో ...............

(శ్రీ కన్నా లక్ష్మీనారాయణనుంచి అంతరాయం)

మీరు ఏ రూలింగ్‌కింద పర్మిషన్ ఇచ్చారో వారిని చెప్పమనండి. దాని గురించి ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడాలంటే కూడా వీలు కాదంటే , మీరు ఒక రూలింగ్ ఇవ్వండి, నేను కూర్చుంటాను.

MR.DEPTUY SPEAKER: You said you would register your protest. If you want to register your protest, please register your protest.

ఉ.10.10

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు కూడా వినాలి. మేము ఎందుకు ప్రొటెస్ట్ చేస్తున్నామో ప్రజలకు తెలియాలి కదా!

MR.DEPUTY SPEAKER: That should form part of the protest Chandrababu Naidu Garu.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వినండి. మేము ఏమి చెప్పాలో చెప్పిన తరువాత.... ముఖ్యమంత్రి గారు చెప్పిన దానిపైన అవాస్తవాలు ఉన్నప్పుడు, వాస్తవాలను చెప్పి రికార్డును స్ట్రైట్ చేయవలసిన బాధ్యత మాపైన ఉంది. దానిపైన అది కరెక్టా, కాదా ముఖ్యమంత్రి గారిని చెప్పమనండి. ఆయన కూడా నా ఇష్టప్రకారం చేస్తామంటే అప్పుడు ఏమి చేయాలో ఆలోచిస్తాం. ముఖ్యమంత్రి గారికి డిపార్టుమెంటు ఉంది, గవర్నమెంటు ఉంది. 22, ఏప్రిల్ 2009 తారీఖున గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మీకు ఒక లెటర్ రాసింది. ఇది మేము రాసిన లెటర్ కాదు. కేంద్రంలో

కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఇక్కడ కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వంలోని కేంద్ర ప్రభుత్వం మీకొక లెటర్ రాసింది. ఆ లెటర్ రాసినప్పుడు Variation of Forest Conservation Act, 1980 by the D.F.O., Ananthapur in connivance with Obulapuram Mining Company Private Ltd. అని రాసి ఆ లెటర్‌లో మీకు చెప్పిందేమంటే.... అన్ని పార్టీల మెంబర్లు ఈ విషయం వినాలి, మంత్రులు కూడా వినండి. మీరు చెప్పింది రైట్ అని మీరు వాదిస్తే నన్ను కూర్చోమంటే కూర్చుంటాను, స్పీకర్ గారు ఏమి చెబితే అది వింటాను. రోశయ్య గారూ మీరు కూడా వినాలని స్పీకర్ గారి ద్వారా అప్పీల్ చేస్తున్నాను.

MR.DEPUTY SPEAKER: Chandrababu Naidu garu, I am not allowing any more discussion on this subject. If it is a protest, you please continue with your protest.

(ఆ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు డా.నాగం జనార్ధన్‌రెడ్డి మరియు శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు లేచి నిలబడి అభ్యంతరం వ్యక్తం చేశారు)

MR.DEPUTY SPEAKER:You want an opportunity or you don't want an opportunity? ఆపర్చ్యునిటీ వద్దంటే చెప్పండి తరువాత ప్రశ్నకు వెళదాం.

శ్రీ ఎన్.చంద్రబాబునాయుడు : ప్లీజ్, ప్లీజ్ కూర్చోండి (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి). ముఖ్యమంత్రి గారూ సమయం లేకపోవడం వలన నేను అంతా చదవడం లేదు.

"In view of the above, I am directed to convey that permission given for these five mines mentioned in the Inspection Report, M/s. Bellary Iron Ore Private Ltd. 27.12 hectares, M/s. Y. Mahabaleswarappa & Sons 20.24 hectares, M/s.Obulapuram Mining Corporation Private Ltd. 25.38 hectares; Obulapuram Mining Company Private Ltd. 39.50 hectares and Anantapur Mining Corporation, 6.5 hectares under the Forest Act 1980 be kept under suspension with immediate effect till determination is completed by the Survey of India and proper boundaries and safety zones are provided in these mines on ground. It is necessary that action should be initiated against the officials for allowing the mining and mining without proper demarcation on the ground. The matter may be treated as most urgent."

MR.DEPUTY SPEAKER: You can pass on the information. I am not going to allow anymore. If you want to protest, you please register your protest. I cannot allow like this any more.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : వినండి, వినండి. What is this? మీరు వినాలి, విన్న తరువాత మాట్లాడండి.

MR.DEPUTY SPEAKER: I am not going to allow any more on the subject. Please register your protest.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సర్వే ఆఫ్ ఇండియాకు సహకరించమని ముఖ్యమంత్రి గారికి తేదీ.13.5.2009, 09.06.2009, 24.06.2009, 08.07.2009 న అయిదు లెటర్లు రాసారు. ముందు ఇవన్నీ క్యాన్సిల్ చేయమని మీ ప్రభుత్వమే(కేంద్ర ప్రభుత్వం) మీకు లెటర్ రాస్తే, వీటన్నింటిని సస్పెండ్ చేసి యాక్షన్ తీసుకోమని మీకు లెటర్ రాస్తే మీరు ఏ మాత్రం యాక్షన్ తీసుకోలేదు. నేను ఈరోజు అడుగుతున్నాను. ఇవన్నీ నేను రాయించినవి కాదు. 10 వ తారీఖు ఆగష్టు ....

MR.DEPUTY SPEAKER : Chandrababu Naidu garu, please register your protest. We are not going to that. I have given substantial time. Your Members have taken lot of time on this. I cannot allow.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : హౌస్ అంటే ఎట్లా రన్ చేస్తారండి?

MR.DEPUTY SPEAKER: I know the Rules also. I am very clear. I will not allow any more.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : సభలో మేము కూడా ఉన్నాం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్: చంద్రబాబునాయుడు గారూ కూర్చోండి. Next anybody wants to register their protest? We are moving on to the next question. No, I cannot allow discussion on this. You come in a different form. Then, I will allow. We can go on to the next question. Yes, Question No.167, Minister for Finance.

**సౌరశక్తి ఉత్పాదన**

ప్రశ్న నెం.83(167)

శ్రీ జి.వెంకట రమణారెడ్డి (భూపాలపల్లి)– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా :

అ) సోలార్ ఎనర్జీ నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రభుత్వం వద్ద ఏవైనా ప్రతిపాదనలు ఉన్నాయా ;

ఆ) సోలార్ ఎనర్జీ నుండి విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు ప్రయివేటు పార్టీలకు అనుమతిని ఇవ్వడానికి ప్రభుత్వం వద్ద ప్రతిపాదనలు ఏవైనా ఉన్నాయా ;

ఇ) అయితే, అందుకు సంబంధించిన విధి విధానాలు ఏమిటి ?

**ఆర్థిక శాఖామంత్రి (ముఖ్యమంత్రి గారి తరఫున) (శ్రీ కె.రోశయ్య) :**

అ) అవునండీ.

ఆ) అవునండీ.

ఇ) గ్రిడ్ ఇంటర్ యాక్టివ్ సోలార్ పవర్ జనరేషన్ ప్రాజెక్టులను దేశంలో డిమానిస్ట్రేషన్ ప్రాజెక్టులుగా అమలు పర్చడం కోసం కేంద్ర ప్రభుత్వం న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జి మంత్రిత్వ (ఎంఎన్ఆర్ఇ) శాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. 11వ ప్రణాళిక కాలంలో గరిష్టంగా 50 మెగావాట్ల సామర్థ్యం వరకు మద్దతును ఇచ్చే అంశాన్ని మంత్రిత్వ శాఖ పరిశీలిస్తుంది. ఒక రాష్ట్రంలో గరిష్టంగా 10 మెగావాట్ల సామర్థ్యం వరకు నెలకొల్పవచ్చును. ఈ ప్రాజెక్టులను ప్రయివేటు సంస్థలు బిల్డు, ఓన్, ఆపరేట్ ప్రాతిపదికన చేపడతాయి.

సోలార్ ఫోటో – వోల్టాయిక్ (ఎస్‌పివి) పవర్ ప్రాజెక్టుల విషయంలో, ఎంఎన్ఆర్ఇ, ఏపిఇఆర్‌సి కల్పించిన విద్యుత్ కొనుగోలు ధర (కెడబ్ల్యుహెచ్) ను పరిగణనలోకి తీసుకొన్న పిదప ఒక్కో కెడబ్ల్యుహెచ్‌కు రు.12/–లు మించకుండా ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాన్ని సమకూరుస్తుంది. ఏపిఇఆర్‌సి, ఎస్‌పివికి కొనుగోలు ధరగా ఒకో కెడబ్ల్యుహెచ్ కు రు.3.70 పైసలుగా ఆమోదించింది.

సోలార్ థర్మల్ పవర్ ప్రాజెక్టుల విషయంలో, ఎంఎన్ఆర్ఇ, రాష్ట్ర యుటిలిటిచే నిర్ణయించిన టారిఫ్‌తో సహా, కెడబ్ల్యుహెచ్ ఒక్కింటికి రు.12/– గరిష్ట పరిమితితో గరిష్టంగా ఒక్కో కెడబ్ల్యుహెచ్‌కు రు.10/–లు చొప్పున ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకాన్ని సమకూరుస్తుంది. ఏపిఇఆర్‌సి కొనుగోలు ధరగా కెడబ్ల్యుహెచ్ ఒక్కింటికి రు.3.10 పైసలను ధరగా ఆమోదించింది.

(ఆ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కొంత మంది గౌరవ సభ్యులు స్పీకర్ పోడియంను చుట్టుముట్టి చంద్రబాబు నాయుడు గారికి మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని డిమాండ్ చేయసాగారు)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : నేను చాలా రిస్ట్రెయింట్‌గా మీ సభ్యులకు మాట్లాడటానికి చాలా అవకాశం ఇచ్చాను. మీరు వినడానికి ప్రిపేర్డ్‌గా లేరు. మీరు న్యూస్ పేపర్లు, మ్యాగజైన్స్ అన్నీ తీసుకుని వచ్చి ఇక్కడ చదువుతామంటే ఎట్లా జరుగుతుంది? సభా సమయం ఎట్లా? అదేమిటి? ప్రొటెస్ట్ చేయమంటే ప్రొటెస్ట్ చేయకపోతే ఎలా?

(అంతరాయం)

మినిస్టర్ గారూ ఆగండి. House is adjourned for 10 minutes.

(Then the House adjourned at 10.17 a.m. for ten minutes.)

(The House re-assembled at 10.52 am with the Hon'ble Speaker in the Chair)

MR. SPEAKER : Question No….

శ్రీ ఎం. నర్సింహులు ః సార్, ఇంత పెద్ద సమస్య ఇక్కడుంది. ఏంటి సార్ ఇది?

(ఈ సందర్భంలో తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ పి. అశోక్ గజపతి రాజు గారు తనకు మాట్లాడేందుకు మైకివ్వాలని గౌరవ సభాపతిని అభ్యర్థిస్తూ తమ స్థానం వద్ద నిలబడ్డారు)

SRI P. ASHOK GAJAPATHI RAJU (Vizianagaram): One minute Sir, I want to make one submission. When the Leader of the Opposition attempted to speak, the Dy. Speaker was in the Chair and he adjourned the House. Now we request you to give an opportunity to the Leader of the Opposition to speak.

MR. SPEAKER: Please sit down. I thought he is on a protest that is what I was told.

SRI P. ASHOK GAJAPATHI RAJU : Sir you have to set the record straight. He started speaking.

MR.SPEAKER : Please sit down. Leader of the Opposition…. Now it is 11.00 O'clock. We have discussed nearly for 2 ½ hours. We are still in the 1st question. So, we have to think how we have to run the House. Leader of the Opposition where are we now?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : టు మినిట్స్ అధ్యక్షా. మీ ఆబ్సెన్స్‌లో నేను ఒక రిఫరెన్స్ ఇచ్చాను. 22 ఏప్రిల్, 2009 న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు ఒక లెటర్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. అందులో 5 కంపెనీల పేర్లు ఇచ్చి..

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు )

అధ్యక్షా.. రన్నింగ్ కామెంట్రీలు మీరు చూడండి.

MR. SPEAKER : My request is if you stop here (pointing at Opposition Benches) they will stop (pointing at Treasury B**enches)** and if they stop there you will stop. Both should stop. You control your Members and the Ministers have to control their Members.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, రన్నింగ్ కామెంట్రీలు చేసినా, వ్యక్తిగత విమర్శలు చేసినా మేము పట్టించకోము.

మిస్టర్ స్పీకర్ : పట్టించుకోండి. మీ మెంబర్స్‌ని మీరు కంట్రోల్ చేయండి. రూలింగ్ పార్టీ వాళ్ల మెంబర్స్‌ని వాళ్లు కంట్రోల్ చేసుకుంటారు. పట్టించుకోము అనంటే సభ ఎట్లా జరుగుతుంది?

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : కాదండి... ఎంత డైవర్ట్ చేయాలన్నా మేము డైవర్ట్ కాము, మేము సబ్జెక్టు మీదే మాట్లాడతాము. అధ్యక్షా, 5 కంపెనీలకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా లెటర్‌లు రాస్తూ, చాలా స్పష్టంగా, ఇవన్నీ కూడా సర్వే చేసే వరకు, బౌండరీలు ఫిక్స్ చేసే వరకు మీరు అవన్నీ కూడా అబేయాన్స్‌లో పెట్టండి. ఎవరైతే ఈ ఇల్లీగల్ మైనింగ్‌కు సహకరించారో, వాళ్ల మీద యాక్షన్ తీసుకోమని చాలా స్పష్టంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు లెటర్‌లు రాశారు. దానిపైన, మే 13, 2009, జూన్ 9, 2009, జూన్ 24, 2009, జూలై 8, 2009 న రాష్ట్ర ప్రభుత్వానికి కంటిన్యుయస్‌గా లెటర్‌లు రాసారు. మొన్న పార్లమెంట్‌లో ఇదే క్వశ్చన్ వస్తే, మైసూరా రెడ్డి గారు ఈ క్వశ్చన్ అడిగినప్పుడు, జైరాం రమేష్ గారు చాలా స్పష్టంగా చెప్పారు – "గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చాలా కీన్‌గా వున్నాం, సర్వే చేయాలి అనుకున్నాం, సర్వే ఆఫ్ ఇండియాకు ఆర్డర్స్ కూడా ఇచ్చాం, కానీ రాష్ట్ర ప్రభుత్వం అడ్డం పడుతోంది" అని చాలా స్పష్టంగా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : ఇప్పుడు పార్లమెంట్ ప్రొసీడింగ్స్‌కు సంబంధించి, we do not have the records so we cannot clarify.

SRI. N. CHANDRA BABU NAIDU : No, No.. అవి గవర్నమెంట్ దగ్గర వున్న రికార్డ్స్.. మా దగ్గర కాదు. మీరు తెప్పిస్తే, ఆ రికార్డులు కూడా వస్తాయి. It is part of Government correspondence. ఇదేమీ ప్రైవేట్ వ్యక్తుల మధ్య జరిగిన సంభాషణ కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్‌కు ఈ లెటర్‌లు రాసింది. అందులో కూడా పార్లమెంట్‌లో సమాధానం చెప్పారు. బయట కాదు. అలాంటి సందర్భంలో ప్రజా అవసరాల కోసం, ఇదొక పెద్ద సమస్య క్రింద గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రాసినప్పుడు, ఇది part of the Government of Andhra Pradesh రికార్డ్సే తప్ప, ఇంకొకటి కాదు. ఆ విషయమే నేను చెబుతున్నాను. అయితే, ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ చాలా విషయాలు చెప్పి, ఇక్కడెక్కడా అవకతవకలేం జరుగలేదని చెప్పి అన్నారు. ఔట్‌లుక్‌లో చూస్తే, 2009లో చాలా స్పష్టంగా.. ఎంత దారుణంగా వుందంటే ముఖ్యమంత్రి గారూ.. ఇక్కడ బౌండరీలు అన్నీ కూడా వాళ్లే ఫిక్స్ చేసుకుంటున్నారు, అంటే వాళ్లకు ఇష్టమైన బౌండరీలు వాళ్లు ఫిక్స్ చేసుకుంటున్నారు. అంటే, అలాంటి బౌండరీలు ఫిక్స్ చేసుకోవడానికి మీరు కూడా సహకరిస్తారా అని మిమ్మల్ని అడుగుతున్నాను. మీరంటున్నారూ... రాష్ట్రం కోసం, ఇండస్ట్రీ కోసం నేనివన్నీ చేసానని మీరంటున్నారు. వాళ్లు చెబుతున్నారూ.. మీకు కూడా భాగం వుందనే విధంగా చాలా స్పష్టంగా చెబుతున్నారు. మీ ఇన్‌ఫ్లుయెన్స్‌తోనే ఇవన్నీ జరిగాయని చెబుతున్నారు. మేము అడిగాం. ఈ రోజు అందుకనే అధ్యక్షా, మీరొకసారి చూస్తే ఆర్‌టిపిపి కి మనం నీళ్లు ఇవ్వలేక పోతున్నాము. అదే మైలవరం నుంచి రోడ్డు వేసి, మొత్తం వాటర్ కూడా డైవైడ్ చేసి అక్కడ నుంచి నీళ్లు తీసుకుపోవాలనుకుంటే మీరు పేపర్‌లో వస్తే యాక్షన్ తీసుకొంటామని అన్నారు. ఎవరి పైన యాక్షన్ తీసుకొన్నారు? అక్కడ ఉండే సూపర్‌వైజర్ పైన యాక్షన్ తీసుకొని అవతల వాళ్ల పైన యాక్షన్ తీసుకోలేదు. అంటే మీరు మొన్న కూడా ఢిల్లీకి పోయినప్పుడు చాలా స్పష్టంగా ఆలోచించి అక్కడికెళ్లారు. మేము ఒక ఇండస్ట్రీ వస్తే వ్యతిరేకం కాదు. ఒక ఇండస్ట్రీ పేరుతో ఎక్కడ చూసినా అవినీతి జరిగినా, బౌండరీస్ అన్నీ తారుమారు చేసినా, ప్రజా సంపద కొల్లగొడతూ ఉంటే మీ దృష్టికి తీసుకురావలసిన బాధ్యత మా పైన ఉంది. మేమందరం వెళ్లాం, అన్ని పార్టీలు వెళ్లాయి. పదకొండు మంది ఒప్పుకొన్నారూ, ఒక్క టిడిపి ఒప్పుకోలేదు, జనార్ధన్‌రెడ్డి గారు ఒప్పుకోలేదని మీరు మాట్లాడుతున్నారు. మేము ఆల్ పార్టీస్ డిమాండ్ చేస్తున్నాం. క్రొత్తగా వచ్చిన చిరంజీవి గారు కూడా డిమాండ్ చేశారు. మీరు ఏ తప్పూ చేయకపోతే, మీ రోల్ ఏమీ లేకపోతే, అన్నీ న్యాయంగా జరిగి ఉంటే ఒక హౌస్ కమిటీ వేయండి. వాస్తవాలు బయటకు వస్తాయి. ఆ వాస్తవాలు బయటకు తేవడానికి హౌస్ కమిటీ వేయండి......

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు 'అవసరం లేదు' అని అన్నారు)

అధ్యక్షా, ఇంత వరకూ హౌస్ కమిటీ వేయలేదు. ఏదైతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రాసిన లెటర్లు ఉన్నాయో వాటికి హైకోర్టుకి సంబంధం లేదు. హైకోర్టులో ఉండేవి 151, 152 రెండు జీఓలు ఉన్నాయి. కానీ ఇప్పుడేదైతే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా స్టాప్ చేయమన్నారో అది మాత్రం లేదు. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ హయాంలో ఇచ్చారని చెప్పి అంటున్నారు. వీళ్లు ఇచ్చింది ఈ 151 జీఓ. మీ గవర్నమెంటు వచ్చిన తరువాత ఆ రోజు ఎక్స్‌టెండ్ చేశారు. మీరే చెప్పారు. డిమాండ్ ఎప్పుడు వచ్చింది? 2004 నుంచి డిమాండు వచ్చింది. అది కూడా మీరు చూస్తే, చైనాలో బీజింగ్‌లో ఒలింపిక్ గేమ్స్ వచ్చినప్పుడు ఐరన్ ఓర్‌కు, ఐరన్‌కు విపరీతమైన డిమాండు వచ్చింది. ఈ రోజు ఒక మెట్రిక్ టన్ను రు. 4000 గా అమ్ముడవుతోంది. అందులో మీకు వచ్చేది 17, 20 రూపాయలు మాత్రమే వస్తుంది. మీరు ఒక ఇండస్ట్రీ కోసం ఇవన్నీ చేశామంటున్నారు. ఇండస్ట్రీ కోసం చేస్తే, ఆ మెటీరియల్ ఇండస్ట్రీ కోసం ఉపయోగిస్తారా? ఎగుమతుల కోసం ఉపయోగిస్తారా? అని అడుగుతున్నాను. For a day, boundaries లేకుండా, ఇల్లీగల్ మైనింగ్ చేసి, రోజుకి 2000 ట్రక్కులు అంటే 40 వేల నుంచి 50 వేల మెట్రిక్ టన్నులు ప్రతి రోజూ ఓబులాపురం నుంచి కృష్ణపట్నం

రేవు ద్వారా చైనాకు ఎక్స్‌పోర్ట్ అయి వెళిపోతోంది. అధ్యక్షా, ఈ రోజు ఒక్క రోజు ఆదాయం చూస్తే రు.15 నుంచి రు.20 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం పోయే పరిస్థితి వస్తోంది. మేము అడుగుతున్నాం. 2004లో ఆయన దగ్గర డబ్బులు నిలిస్తే పెట్టలేదు. అది కూడా దేశానికి, రాష్ట్రానికి తెలుసు. మీరు ఇక్కడ కాంగ్రెస్ గవర్నమెంట్‌లో ఉన్నారు, మీరు సపోర్ట్ చేసే వ్యక్తి పక్కన బిజెపిలో ఉన్నారు......

MR.SPEAKER : Leader of the Opposition please conclude.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు : అదే అధ్యక్షా, ఎందుకు వచ్చిందో చెప్పాలి కదా! అందుకనే ఢిల్లీలో కాంగ్రెస్ గవర్నమెంట్ ఉంది. మేము ఒక్కటే మిమ్మల్ని అడిగేది. ఈ రోజు ఇందులో అవినీతి జరిగింది. పెద్దయెత్తున ఇల్లీగల్ మైనింగ్ జరుగుతూ వుంది. చాలా దారుణంగా.. ఈ రోజు మీరొకటి చెప్పారు ముఖ్యమంత్రి గారు. నేనొకటి అడుగుతున్నాను. తేది.18.06.2007 న మీరు ఒక జీఓ ఇస్యూ చేశారు. అది 151 జీఓ ఇస్యూ చేసారు. ఎంత దారుణమంటే, ఈ జీఓ తేది. 18.06.2007 న ఇస్యూ చేస్తే .....

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషమండీ. ఇప్పుడే జీఓ నెం.151, 152 కోర్టులో ఉన్నాయని మీరే చెప్పారు. Again you are referring to that subject. Already the Dy. Speaker has gone on record. డిప్యూటీ స్పీకర్ గారు ఇంతకు ముందే ఒక రూలింగ్ ఇచ్చారు. కోర్టులో ఉన్న అంశాలు ఇక్కడ చర్చ చేయకూడదని చెప్పారు. I think one of the Hon'ble Members has gone to the Court over the PIL. The case has been admitted in the Court. So we should not discuss about these G.Os. here. Just leave it there. Please conclude.

(గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు డైరెక్షన్స్ అడిగారు సార్ – అని తెలుగుదేశం పార్టీకి చెందిన గౌ.సభ్యులు ఈ సందర్భంగా గుర్తు చేశారు)

ఉ.11.00

కంక్లూడ్ చేసేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఓకే అధ్యక్షా, ప్రొసీడింగ్ నెంబర్ 301/ఎమ్ఏల్/07, ఇక్కడ ' The lease is further informed that the Hon'ble High Court in Writ M.P. 31274/2006 in W.P.No. 24459/2006 dt.24-6-2006 has issued orders that status quo as on date with respect to the extraction for carrying away of the major minerals in the scheduled lands shall be mentioned. Therefore, Obulapuram Mining Company Limited is requested to honour the Order of the Hon'ble High Court of A.P. and not to touch the already extracted quantity of 20,700 metric tonnes of minerals laying in the leased land measuring 231 acres in Sy.No. 1 and 2 of Malbanapudi village which expired on 15-5-1977." It is very clear. నేనడుగుతున్నాను ముఖ్యమంత్రిగారు.. మీ గవర్నమెంట్లో ఈ 29 వేల 700 మెట్రిక్ టన్నులు బెరైటీస్ అక్కడ ఉండాలి, ఐరన్ ఓర్ ఉండాలి, అ ఐరన్ ఓర్ ఉందా అని అడుగుతున్నాను. మేం ప్రూవ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాం, మీరు రాగలిగితే, ఇంపార్టెంట్ లీడర్స్ ఒక ఐదారుమంది కలిసి వెళ్లదాం, ఇప్పుడే వెళ్లదాం.

మిస్టర్ స్పీకర్: రైట్ రైట్, కంక్లూడ్ చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు: ఏ మాత్రం మీకు నమ్మకం ఉంటే రండి పోదాం ప్రూవ్ చేద్దాం. ఇవన్నీ అవకతవకలు జరిగాయి, అన్యాయాలు జరిగాయి, ఇరెగ్యులర్ మైనింగ్ జరిగింది, గవర్నమెంట్ అఫ్ ఇండియా

ఆర్డర్స్‌ను కూడా వైలేట్ చేశారు. ఏమాత్రం కూడా మీరు లెక్కపెట్టకుండా చేసారు. కాబట్టి, మేము చాలా స్పష్టంగా చెబుతూన్నాం, ఇల్లీగల్ మైనింగ్ జరిగి, అవకతవకలు జరిగాయి కాబట్టి, ఇవన్నీ ప్రూవ్ చేయడం కోసం హౌస్ కమిటీ వేయాల్సిందిగా మరొకసారి తమరి ద్వారా ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ ఈటెల రాజేందర్ గారు తమ అభిప్రాయాన్ని కూడా తెలియజేయటకు అవకాశమివ్వాల్సిందిగా గౌరవ సభాపతిని అభ్యర్థించసాగారు)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, it is a dispute between two mine owners who are neighbors. ఒకే బౌండరీలో ఇద్దరు మైన్ ఓనర్స్ ఉన్నారు. అటు ప్రక్క ఒకరు ఇటుప్రక్క ఒకరు వాళ్లిద్దరికి వచ్చిన డిస్ప్యూట్‌లో గవర్న్‌మెంట్ అఫ్ ఇండియా, ఫారెస్ట్ డిపార్ట్‌మెంటు 22.04.2009న వారన్న మేరకు, ఈ మొత్తం సర్వే చేసినంతవరకూ ఈ ఐదు మైన్స్‌కు సంబంధించిన ఆపరేషన్స్‌ను ఆపండీ అని చెప్పడం జరిగింది. ఇది 22.04.2009న ఆర్డర్ వచ్చింది. అదే గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా, గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా నుండి ఆర్డర్ వస్తే, గవర్న్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ దానికి సంబంధించిన క్లారిఫికేషన్ రాసి, దీనికి సంబంధించి ఈ పర్టిక్యులర్ బోర్డర్ డిస్ప్యూటు it has been inspected and surveyed in detail by all the 3 departments i.e., Mining department, Forest department, Revenue and Survey department. ఈ మూడు డిపార్ట్‌మెంట్స్ కలిపి సర్వే చేసిన తరువాతనే పనులు జరుగుతున్నాయి. There is no irregularity whatsoever. అనంటే, Government of India again on 01.05.2009 అంటే వాళ్లు 22.08.2009న ఆపమన్నారు, 01.05.2009 ఆ సస్పెన్షన్ ఆర్డర్‌ను తీసివేసినారు. అదెందుకు చెప్పరు (గౌరవ ప్రతపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఎట్లా.. మరీ ఇంత అన్యాయంగా మాట్లాడితే.. అసలు నాకు అర్థం కాలేదు, ప్రతిపక్ష నాయకుడి గారికి ఇద్దరు మైన్ ఓనర్స్‌కి సంబంధించిన డిస్ప్యూట్లో అంత పర్సనల్ ఇంట్రస్ట్ ఏమిటి? In what way he is connected?

(గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్థన్ రెడ్డిగారు ఆ రిపోర్ట్‌ను సభ ముందుంచండి, మీరు రాసిన లెటర్‌ను సభముందు ఉంచండి అన్నారు )

ఇద్దరు మైన్ ఓనర్స్‌కు సబంధించిన సమస్య ఇది, ఇద్దరు మైన్ ఓనర్లకు సంబంధించిన సమస్యలో మీకేమిటండీ.. అంత ఇంట్రస్టూ..

(ఈ సందర్భంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు (గౌరవ ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి) మీరెందుకు సైడుకు తీసుకున్నారు , మీ సొంతమా అని అన్నారు)

MR.SPEAKER: Please take your seat.

అధ్యక్షా, నేను ఇంతకుముందే మనవిచేసినట్లుగా, ఇద్దరూ ప్రక్కప్రక్కనే మైనింగ్ చేసుకుంటున్నారు. బళ్లారి ఐరన్ ఓర్ కంపెనీ నాకు సంబంధించిన ఏరియాలో ఓబులాపురం మైనింగ్ కంపెనీ ఎన్‌క్రోచ్ చేసిందని చెప్పి కంప్లైంట్ ఇచ్చినారు. దాని మీద గవర్న్‌మెంట్ అఫ్ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన మూడు డిఫరెంట్ డిపార్ట్‌మెంట్లు చాలా డీటేయిల్డ్‌గా సర్వే చేసి 1987కు సంబంధించిన మ్యాప్‌లో అంటే దాదాపు, 87 అంటే ఇప్పుడు ఎక్కడున్నాం అధ్యక్షా, 130 లేక 140 సంవత్సరాల వెనుక నున్న మ్యాప్‌ల ప్రకారం...... సారీ, 1887, 1896...

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డిగారు సుంకాలమ్మ గుడి కూడా 1880లో ఉంది అని అన్నారు)

1896వ సంవత్సరానికి సంబంధించిన మ్యాప్‌ల ప్రకారం, అంటే నూట పన్నెండు సంవత్సరాల క్రితం ఉన్న మ్యాప్‌ల ప్రకారం డీటెయిల్డ్‌గా సర్వే ఆఫ్ ఇండియాకు సంబంధించిన వాళ్లు ఫిక్స్ చేసిన మైల్‌స్టోన్స్ ప్రకారం చెక్ చేసి, సర్వే చేసి, ఈవిధంగా.. మేము తీరా సర్వే చేస్తే, ఎవరైతే కంప్లైంట్ ఇచ్చినారో, ఆ కంప్లైంట్ ఇచ్చిన మనిషే , ఇచ్చిన కంపెనీయే ఈ ఓబులాపురం మైనింగ్ కంపెనీలో రెండున్నర హెక్టార్ల భూమిని ఆక్రమించుకున్నదని రిపోర్టు వచ్చింది. That has been submitted to the Court. రేపు 28, ఈ నెల అనుకుంటా, ఆగష్టు నెల 24వ తారీకున మళ్లీ సుప్రీంకోర్టు దీనికి సంబంధించిన విచారణ చేపడుతుంది, అంటే వాయిదా వేశారు, మళ్లీ 24వ తారీకు విచారణ జరుగుతుంది. ఈయన (గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) వేసిన పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్, అది వేరు, అది హైకోర్టులో ఉంది. జిఓ ఎంఎస్ నెం.151, 152 ఏదో అన్నారే, దాని ప్రకారం ..అది వేరే.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ బొత్సా సత్యన్నారాయణ గారు "అది పబ్లిక్ ఇంట్రస్ట్ కాదు సార్, పర్సనల్ ఇంట్రస్ట్" అని అన్నారు)

MR.SPEAKER: Please........

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ నాగం జనార్ధన్ రెడ్డిగారు "మీ ముఖ్యమంత్రిగారి పర్సనల్ ఇంట్రస్టు.. అన్నీ.. పర్సనల్ ఇంట్రస్ట్ ఎవరిదో తెలుస్తుంది" అని అన్నారు)

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, నాకు అర్థమే కావడం లేదు. ఆ ఇద్దరు మైన్ ఓనర్లకు సంబంధించిన లిటిగేషన్‌లో ఏమిటీ ఈయనకు (గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) అంత ఇంట్రస్టూ..

(అంతరాయం)

అధ్యక్షా, గవర్న్‌మెంట్ అఫ్ ఇండియాకు సంబంధించి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్, ఫారెస్ట్ మినిస్ట్రీ, సీసీఎఫ్ బెంగుళూరు నుండి, వాళ్ల రీజినల్ ఆఫీసు బెంగుళూరులో ఉంది అధ్యక్షా, వాళ్లను కూడా ఇన్స్‌పెక్షన్‌కు పంపించింది. CCF Bangalore also inspected on 31-7-2009 and on 1-8-2009 అంటే గడచిన నాలుగైదు రోజుల క్రితం రెండు రోజులు ఇన్స్‌పెక్షన్ కూడా చేసినారు. They reported that no illegal activity is taking place under F.C. Act 1980 or as per lease conditions. లీజ్ కండీషన్స్ ప్రకారం ఏ ఇర్రెగ్యులారిటీ జరగలేదు.

(అంతరాయం)

అధ్యక్షా, ఈయనేమో (గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) నాకు ఇదే అర్థం కావడం లేదు, ఈ హౌసును కూడా ఎంత మిస్‌లీడ్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు? అంతకు ముందేమో, 22.04.2009న వాళ్లు ఈ ఐదు మైనింగులకు సంబంధించిన ఆపరేషన్స్ ఆపమనంటే, దానిని కోట్ చేస్తాడు (గౌరవ ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి), గవర్న్‌మెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇచ్చిన క్లారిఫికేషన్‌ను బేస్ చేసుకొని మళ్లా వారం

రోజులకి, వాళ్లు ఇంతకు ముందు ఇచ్చిన ఆర్డర్‌ను సస్పెండ్ చేసి, తీసి వేస్తే.. అది చెప్పడు, ఒక ప్రైవేటు డిస్ప్యూట్లో చంద్రబాబు నాయుడు గారికి ఇంత పర్సనల్ ఇంట్రస్ట్ ఎందుకు అని అడుగుతున్నాను.

(ఈ సందర్భంలో గౌరవ సభ్యులు శ్రీ గాలి ముద్దుకృష్ణమ నాయుడు గారు " వేల కోట్ల రూపాయలు పోతోంది అని మరియు మీకు.. పర్సనల్ ఇంట్రస్ట్ అని (గౌరవ ముఖ్యమంత్రి వైపు చూపిస్తూ) అన్నారు)

(అంతరాయం)

ఎక్కడ ఛాన్స్ దొరికితే అక్కడ, ఇప్పుడు, ఇంతకుముందు కూడా, చంద్రబాబు నాయుడు గారు మాట్లాడినప్పుడు కూడా, ఓబులాపురం కంపెనీలో నాకు భాగస్వామ్యముంది, నాకు భాగముంది, బ్రాంహ్మణీ స్టీల్లో నాకు భాగముంది, హైదరాబాద్‌లో ఎస్.ఇ.జెడ్లలో అన్నింటిలో నాకు భాగముంది, క్రిష్ణపట్నం పోర్టులో నాకు భాగముంది, గంగవరం పోర్టులో నాకు భాగముంది, శంషాబాద్ ఎయిర్‌పోర్టులో నాకు భాగముంది, బందర్‌పోర్టులో నాకు భాగముంది.

ఉ.11.10

హెరిటేజ్‌లో నాకు భాగం ఉన్నదో లేదో చెప్పవయ్యా చంద్రబాబూ. వివిధ రకాలైన కంపెనీలలో నాకు బాగం వుంటే హెరిటేజ్‌లో నాకెందుకు భాగం పెట్టలేదు? హెరిటేజ్‌లో భాగం నా పేరుతో రాసిస్తావా లేక బినామీ పేరేమైనా ఇవ్వాలా చెప్పవయ్యా! అయిదు సంవత్సరాలు మీరు నోటికి వచ్చినట్లుగా మాట్లాడి, మాట్లాడి ఇంకా మీకు సాలు రాలేదా.

సభా సమయం వృధా అవుతోంది, ఎందుకు ప్రధాన ప్రతిపక్షం వారు ఇలా చేస్తున్నారని చిరంజీవి గారు చాలా బాధ పడుతున్నారు. వారి ప్రక్కనున్న అక్బరుద్దీన్ గారు, టి.ఆర్.ఎస్ వారు, లోక్‌సత్తా పార్టీ నాయకుడు జయప్రకాష్ నారాయణ్ కూడా విపరీతంగా బాధపడుతున్నారు. చంద్రబాబూ ఎందుకు ఇంత మంది ఉసురు తీసుకుంటున్నావు, నీకిది తప్పు పద్ధతయ్యా.

మన రాష్ట్రానికి ఏదైనా ఒక కొత్త పరిశ్రమ వస్తుంటే, దానికి సంబంధించిన లోన్ టై - అప్ విషయంలో నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు కొంచెం ఎక్స్‌పిడైట్ చేయమని సంబంధిత మినిస్టర్ గారితో మాట్లాడిన విషయం వాస్తవమే. నేను ఏది మాట్లాడినా ఓపెన్‌గా ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి మాట్లాడుతాను, నాకు భయమేమున్నది. ?

కాని, చంద్రబాబునాయుడూ నువ్వు మాత్రం 7,000 కోట్ల రూపాయల పరిశ్రమ వచ్చేటప్పుడు దానికి సంబంధించిన లోన్ టై - అప్ విషయంలో తొందరగా చేయించమని నేను చెబితే అది నీకు తప్పుగా కనబడింది. కాని, పంజాగుట్ట చౌరస్తాలో వున్న పెట్రోల్ బంకు వున్న స్థలంలో హైదరాబాద్ సెంట్రల్‌ను పెట్టడం కొరకు ముందున్న పెట్రోల్ బంక్‌ను ఖాళీ చేయించడం కోసం చంద్రబాబానాయుడు అప్పుడున్న బి.జె.పి పార్టీకి సంబంధించిన పెట్రోలియం శాఖా మంత్రితో ఒకసారి పర్సనల్‌గా మాట్లాడి, రెండు సార్లు ఫోన్‌లో మాట్లాడి పెట్రోల్ బంకును ఖాళీ చేయమని అడుగలేదా? గుప్త హైద్రాబాద్ సెంట్రల్ కట్టుకోవడానికి అక్కడున్న పెట్రోల్ బంకును ఖాళీ చేయించే పద్ధతి కరక్టేనా ? చంద్రబాబూ మాట్లాడితే కొంచమైనా అర్థం వుండాలి, ఇంత దిగజారి మాట్లాడకూడదు.

నేను ముద్దు కృష్ణను నాయుడు గార్కి కూడా చాలా క్లియర్‌గా చెప్పేదేమిటంటే I got lot of regards for Muddukrishnama Naidu. మాటి మాటికి మీరు హౌస్‌లో కోపగించుకుంటుంటే, జనం మిమ్మల్ని గురించి ఫ్రస్ట్రేట్ అయ్యారనుకుంటారు. నిస్పృహ వచ్చిందేమోననుకుంటారు. అయిదు సంవత్సరాలు మీరు ప్రతి పక్షంలో వుండి ప్రతి రోజు మా మీద వున్నవి లేనివి ప్రజలకు చెప్పి చెప్పి మీ పార్టీ అధికారంలోకి వస్తుందనుకున్నారేమో కాని ప్రజలు మోసపోలేదు. మీ పార్టీ Cash Transfer Scheme పెట్టినా కూడా ప్రజలు మోసపోలేదు, ప్రజలు తిరిగి మా పార్టీకే అధికారం ఇచ్చారు. మీరు అంత నిస్పృహకు లోనైతే ఎట్లా? డెమాక్రసీలో గెలుపు, ఓటమిలు సహజం చంద్రబాబూ. గెలుపు, ఓటమిలను కూడా సమానంగా స్వీకరించే గుణం వుండాలి.

పి.వి.నరసింహారావు గారిని స్థిత ప్రజ్ఞుడు అంటారు. స్థిత ప్రజ్ఞుడు అంటే కష్టాన్ని, సుఖాన్ని సమానంగా స్వీకరించేవారు. పి.వి.నరసింహారావు గార్కి వున్నంత స్థిత ప్రజ్ఞత మీకు రావాలని నేను కోరడం లేదు. కాని మిమ్మల్ని గురించి ఇవ్వాళ ప్రజలు కూడా ఏమనుకుంటున్నారంటే చంద్రబాబు నాయుడు గార్కి అధికారం రాకపోయే సరికి ఫ్రస్ట్రేట్ అయిపోతున్నాడు, అన్యాయంగా మాట్లాడుతున్నాడు, ఉన్నవీ, లేనివీ చెప్పి చెప్పి అసెంబ్లీ సమయాన్నంతా వృధా చేస్తున్నాడని అంటుంటే నీకు మంచిది కాదు. కాబట్టి ఇవన్నీ కూడా ఏదైనా ఒక ఫోరమ్‌లో మాట్లాడుకుందాం. 151, 152 are being agitated by way of public interest litigation by Dr.Nagam Janardhan Reddy, High Court of Andhra Pradesh. Government of India కు సంబంధించిన లెటర్, అబయన్స్‌లో పెట్టిన లెటర్ ఇవన్నీ కూడా is being agitated by the Supreme Court. Even High Court and Supreme Court has seized up these matters. Is it proper for us even to consider in appointing the House Committee? It is just not correct. Please do not waste the time of Assembly and the Government.

శ్రీ ఈటెల రాజేందర్: - అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఇంతకు ముందు మాట్లాడిన ఇష్యూ మన జాతి సంపదకు సంబంధించింది కాబట్టే ఇంత పట్టుదల తప్ప ఇద్దరి మధ్యన వున్న వ్యక్తిగత విభేదాలు మాకు సంబంధం లేదు. మాకున్న సంబంధమల్లా ఒకటే, మేం ఒకవైపేమో రాజ్యాంగంలోని అంబేద్కర్ గారి గురించి చదువుకుంటున్నాం. Development with equal distribution గురించి చదువుకుంటున్నాం. ఈ జాతి సంపద ఈ జాతికి అన్నం పెట్టే దానికి ఉపయోగపడుతుందని మేం చదువుకుసన్నాం. రాసుకున్న రాజ్యాంగం ప్రకారం ప్రమాణం కూడా చేశాము.

ఇంకొక విషయమేమంటే ఒకటే జనరేషన్‌లో చట్టాల ప్రకారంగా ప్రజాస్వామ్యంలో లక్షల కోట్ల రూపాయలకు పడిగెత్తే వ్యవస్థ ఉన్నట్లుగా చెప్పుకుంటున్నాం. ఇంకొకటి ఆరోజు విశాఖపట్టణంలో పెట్టే ఉక్కు ఆంధ్రుల హక్కు అని కొట్లాడటం జరిగింది. ఇది చాలా గొప్ప మాట. కాని ఆ ఉక్కు కంపెనీ విశాఖపట్టణంలో వున్న వేలాది మంది ప్రజలకు అన్నం పెట్టింది. అక్కడ వచ్చిన లాభ నష్టాలు భారత ప్రజానీకానికి ఉపయోగపడిన విషయాన్ని మనం మర్చిపోవద్దు. కాని రేపు ఓబులాపురం కంపెనీలో వచ్చే లాభాలు ఒక్క కుటుంబం యొక్క బతుకులు బాగుపర్చడానికి ఉపయోగపడతాయే తప్ప అశేష ప్రజానీకాన్ని బాగు పర్చడం కోసం కాదనే విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

నేను గౌరవ ముఖ్యమంత్రి గారిని అడిగేదేమంటే ఒకనాడు జవహర్‌లాల్ నెహ్రూ గారు, ఇందిరా గాంధీ గారు నేషన్ వైడ్‌గా బ్యాంకులు పెట్టారు. పబ్లిక్ సెక్టార్ ఇండస్ట్రీలు వర్ధిల్లాలి, అన్ని ఇండస్ట్రీస్ కంట్రోల్‌ల్లో

వుండాలన్నారు. కొన్ని ముఖ్యమైన పబ్లిక్ సెక్టార్లు మన దగ్గర వున్నాయి. కొన్ని లక్షల కోట్ల విలువ చేసే సంపద భూమిలో దాగి వున్నదని, అలాంటి సంపదను మాత్రం ఎట్టి పరిస్థితులలో ప్రైవేట్ పరం చేయొద్దని కలలు గన్న జవహర్‌లాల్ నెహ్రూ గారి ఫిలాసఫీకి ఇది లాభం చేస్తుందా, నష్టం చేస్తుందా అని నేను అడుగుతున్నాను. ఇంత పెద్ద సమస్యకు సంబంధించి సభలో చర్చ చాలా సార్లు జరిగింది, దాని జోలికి నేను వెళ్లను. టెక్నికాలిటీలోకి కూడా అంతకంటే వెళ్లను, కాబట్టి దీనికి సంబంధించి ఈ రాష్ట్రానికే కాదు ఈ దేశ ప్రజానీకానికంతటికి కూడా తెలిసిపోయింది. 2004 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు కొన్ని వేల కోట్ల రూపాయలు సంపాదించుకున్నారు కాబట్టి దీని మీద అన్ని రకాల వాయిలెన్స్‌లు జరిగాయి కనుక ఒక సభా సంఘాన్ని వేసి దీన్ని పూర్తి స్థాయిలో నిగ్గు తేల్చాలని తెలంగాణా రాష్ట్ర సమితి తరఫున నేను డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జి. మల్లేష్ః - అధ్యక్షా, ఓబులాపురానికి సంబంధించిన సమస్య చాలా సందర్భాలలో శాసన సభలో చర్చ జరిగింది. నేను తమరి ద్వారా ప్రభుత్వానికి మనవి చేసేదేమిటంటే మైన్స్ వల్ల నికర ఆదాయం టన్నుకు రూ.3,200, రోజుకు 50,000 మెట్రిక్ టన్నులు ఐరన్ ఓర్ వస్తుంది.

MR.SPEAKER:- Mallesh Garu how do we close the subject here?

శ్రీ జి. మల్లేష్(బెల్లంపల్లి)ః -అదే రకంగా సంవత్సరానికి 5 వేల 760 కోట్ల రూపాయల ఆదాయం మన ప్రభుత్వానికి వస్తున్నది. ఇది అతి ముఖ్యమైనది. అందువల్ల మేం మనవి చేసేదేమంటే ఇది మన రాష్ట్ర ప్రయోజనాలతో కూడుకున్న అంశం . దీని మీద ముఖ్యమంత్రిగారు కన్‌విన్సింగ్‌గా చాలా బ్రహ్మాండగా మాట్లాడారు. వారు చెప్పే దానిలో కొన్ని నిజాలు తప్పని సరిగా వుండి వుంటాయి.
ఉ. 11.20

వారు చెప్పే మాటల్లో కొన్ని నిజాలు తప్పనిసరిగా వుండే వుంటాయి. ఏది ఏమైనప్పటికీ, నేను వారిని తప్పు పట్టడం లేదు గానీ, నేను ఈ సందర్భంగా తమరి ద్వారా ప్రభుత్వానికి మనవిచేసేదేమిటంటే, నిజాని జాలు నిగ్గు తేలాలంటే, హౌస్ కమిటీని నియమించండి. దాని ద్వారా సమస్య పరిష్కారమౌతుంది. దయచేసి నా మాట వినవలసిందిగా నేను ప్రభుత్వాన్ని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.చిరంజీవి: అధ్యక్షా, గత ఐదేళ్ల నుంచి ఇదే ఓబుళాపురం మైన్స్‌కు సంబంధించి ఐదారు పర్యాయాలు ఇలా క్వశ్చన్ అవర్‌లో డిస్‌కషన్ చేయడమో, షార్ట్ డిస్‌కషన్‌లో చర్చించడమో, 344, 304 తదితర సందర్భాల్లో డిస్‌కషన్స్ జరుగుతూనే వచ్చాయి. ఈరోజుకు కూడా ఈ చర్చ ఇలా కొనసాగుతూ వుందంటే, దీనికి అంతం అంటూ ఉండదు. ఇంత వరకు ఎక్కడ హౌస్ కమిటీ వేయలేదు. గతంలో వేసినది కేవలం నిజనిర్ధారణ కమిటీనే తప్ప, హౌస్ కమిటీ కాదు కాబట్టి, ఏదో విధంగా మీరు అంశంపై చర్చించేందుకు ఒక హౌస్ కమిటీని వేసినట్లైతే, అఫీషియల్‌గా తమరు ఒక హౌస్ కమిటీని కనుక వేయగల్గితే, ఈ అంశానికి ఎక్కడో ఒకచోట ఫుల్ స్టాప్ పడుతుంది. లేకపోతే ఈ విధంగా నిరంతరం జరుగుతుంది. రాబోయే ఐదేళ్లలో కూడా దీనిపై పది, పదహేను సార్లు చర్చ జరుగుతుంది. ఇది నిరంతరం సాగిపోతుంది కాబట్టి దీనిపై తమరు ప్రత్యేకించి, ఈ అంశానికి ఫుల్ స్టాప్ పెట్టడానికో, నిజం నిర్ధారించి అఫీషియల్‌గా అందరికి తెలియడం కోసమో, రాష్ట్ర ప్రజానీకానికి తెలియడం కోసమో, ఖచ్చితంగా మైన్స్‌కు సంబంధించి తమరు హౌస్ కమిటీని వేయాలని చెప్పి నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ జూలకంటి రంగారెడ్డి(మిర్యాలగూడా): అధ్యక్షా, ఇప్పుడు ఈ విషయంలో వ్యక్తిగత ప్రతిష్టలకు పోవాల్సిన పని లేదు. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెబుతున్నారు. అన్ని రైట్స్ వున్నాయి. దీనిలో ఏమి తప్పు జరగలేదని అన్నారు. తప్పు జరగనప్పుడు, వెనుకాడడం ఎందుకు సార్? హౌస్ కమిటీ అంటే ఎవరు సార్? అందులో మనమే కదా! ఉండేది. సార్, ఇప్పుడు మాట్లాడుతూ, గతంలో ఓబుళాపురం మైన్స్‌కు ఫ్లోర్ లీడర్స్ కమిటీ వెళ్లిందని అన్నారు. వెళ్లి ఏమి చేశారు సార్? మొత్తం పేపర్లు, రికార్డ్సు అన్నీ పరిశీలించాలి గానీ, మొత్తం రికార్డ్సు పరిశీలించకుండా, ఊరికె, అక్కడి భూమి మాత్రమే పరిశీలించి, భూమి అంతా బాగుందని చెబితే, ఆ సమస్యకు పరిష్కారం జరిగినట్టు కాదు కదా! అప్పుడు వేసినది హౌస్ కమిటీ కాదు కాబట్టి, గవర్నమెంటు పైన అసత్య ఆరోపణలు రాకుండా వుండాలంటే, దయచేసి తమరి ద్వారా కోరేదేమిటంటే, ఒక హౌస్ కమిటీని వేయండి. హౌస్ కమిటీ ద్వారా అంశానికి సంబంధించి లోతుగా చర్చిద్దాం. ప్రతిష్టలకు పోకుండా, హౌస్ కమిటీని వేసి, ప్రభుత్వంపై వచ్చిన ఆరోపణలను బుజవు చేసుకొండి. అందులో ఇబ్బంది, తప్పు ఏముంది? హౌస్ కమిటీని వేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారు? మీరు హౌస్ కమిటీ వేయండి సార్.

శ్రీ జి.కిషన్ రెడ్డి(అంబర్‌పేట): సార్, అప్పుడు వెళ్లినటువంటి బృందంలో నాకు తెలిసినంత వరకు, జనార్ధన్ రెడ్డి గారు, నేను ఇద్దరమే సభలో ఇప్పుడు వున్నాం. మిగిలిన వాళ్లు ఎవరూ ఈ సభలో లేరు. నాకు తెలిసినంత వరకు, తెలుగు దేశం పార్టీ తరుపున జనార్ధన్ రెడ్డి గారు, నేను మాత్రమే వున్నాం. తెలుగు దేశం పార్టీ శాసన సభ్యులు అక్కడకు విజిట్ చేయడానికి వెళ్లినప్పుడు, పోలీస్ వాళ్లు అడ్డుకున్నారు, మమ్మల్ని అక్కడకు రానివ్వలేదు అని సభలో గొడవ జరిగినప్పుడు, మేమందరం కూడా అనుమతి ఇవ్వాలని ఆరోజున అపోజిషన్ పార్టీ లీడర్లందరూ కోరినప్పుడు, తెలుగు దేశం పార్టీ చేసిన డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించి అక్కడికి వెళ్లేందుకు మమ్మల్నందరిని అనుమతించింది. అప్పుడు అందరం వెళ్లాం. సి.పి.ఐ., సి.పి.ఐ (యం), టి.ఆర్.యస్., బి.జె.పి. ఇంకా కౌన్సిల్ సభ్యులు, అదే విధంగా శ్రీ కొమిరెడ్డి రాములు గారు, తెలుగు దేశం పార్టీ సభ్యులు అందరం కలిసి ఓబుళాపురానికి వెళ్లాం. మేమందరం అక్కడకు వెళ్లగా, అక్కడ మైన్స్ పరిశ్రమకు సంబంధించినటువంటి వారందరూ కూడా ఏమన్నారంటే, మీకు ఏ సమాచారం కావాలన్నా ఇస్తామని చెప్పారు. కానీ, అక్కడ మేమందరం ఒక వైపు వుంటే, మా జనార్ధన్ రెడ్డి గారు సపరేట్‌గా ప్రెస్ మీట్‌లో మాట్లాడడం.........

(సభలో అధికార పార్టీ సభ్యులచే చప్పట్లు, షేమ్, షేమ్ అనేటటువంటి నినాదాలు)

దయచేసి కాస్త ఓపిక పట్టండి. నన్ను వాస్తవాన్ని చెప్పనీయండి. కాబట్టి అక్కడ వారు ఆ విధంగా మాట్లాడుతూ వుంటే, మాతో పాటు వచ్చినటువంటి ప్రతిపక్షపార్టీ సభ్యులు ఎవరైతే అక్కడ వున్నారో, కాంగ్రెస్ పార్టీ సభ్యుల విషయాన్ని ప్రక్కన పెట్టండి. ఆరోజున ప్రతిపక్షపార్టీ సభ్యులందరం 'హర్ట్' అయ్యాం. మేమందరం కలిసి ఒక విషయాన్ని చర్చిస్తున్నప్పుడు, ఆయన సపరేట్‌గా మీటింగ్ పెట్టుకోవడం, సపరేట్‌గా చర్చించుకోవడం, ప్రెస్ కాన్ఫరెన్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల అసలు ఇష్యూను ప్రక్క దారి పట్టించడమనేది ఆరోజున జరిగింది. అయితే, ఆ రోజున అందరూ వున్నారు. వివిధ దినపత్రికలకు సంబంధించిన వాళ్లు అక్కడ వున్నారు, కెమెరామెన్, ఫోటోగ్రాఫర్స్ వున్నారు, టి.వి.ఛానల్స్ వున్నాయి, ప్రెస్ రిపోర్టర్స్ వున్నారు, అధికారులు వున్నారు. నేను ఇప్పుడు కూడా అడుగుతున్నాను. ఈరోజు కూడా అన్ని పార్టీలు ఇంకా ఓబుళాపురం మైన్స్‌పై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. సందేహాలు నివృత్తి కావల్సిన అవసరముందని అందరూ కోరుతున్నారు. పొరపాట్లు జరగలేదని ప్రభుత్వం భావిస్తున్నప్పుడు, ఈరోజున మీరు న్యాయా, న్యాయాలను ఆలోచన చేసి, హై కోర్టు ద్వారా

లీగల్ ఒపీనియన్ తీసుకుని, అవసరమైతే ఇక్కడకు అడ్వకేట్ జనరల్‌ను కూడా పిలిపించి వారి ఒపీనియన్‌ను కూడా తీసుకుని, ఎందుకంటే వారి కోసం ఇక్కడ ఒక సీటును కేటాయించాం, కాబట్టి వారిని ఇక్కడకు పిలి పించండి. ప్రభుత్వానికి ఏ ఇబ్బంది లేనప్పుడు, స్పీకర్‌గా మీరు ఆ అధికారం తీసుకుని, హౌస్ కమిటీ వేయడా నికి ఏ విధమైన ఇబ్బంది లేనప్పుడు, ఖచ్చితంగా ఓబుళాపురం మైన్స్‌కు సంబంధించి హౌస్ కమిటీని వేసి, ఆ అంశాన్ని పరిశీలించడంలో ఏమి తప్పు లేదని నేను భావిస్తున్నాను. ఎందుకంటే, ఆ రోజున మేము అక్కడకు వెళ్లినప్పుడు, మాకు అక్కడ ఏ రకమైనటువంటి రికార్డ్స్‌ను గానీ, సమాచారాన్ని గానీ ఇస్తామని అధికారులు, అక్కడ పరిశ్రమకు సంబంధించిన వాళ్లు కూడా ఏది కావాలన్నా అందిస్తామని, పరిశ్రమకు సంబంధించిన బాండ్స్ తదితరాలన్నింటిని ఇస్తామని చెప్పారు. మేము అడిగిన విషయాలకన్నింటికి వాళ్లు జవాబు ఆ రోజున చెప్పారు. కాబట్టి, ఇప్పుడు కూడా, ప్రభుత్వం అడ్వకేట్ జనరల్ గారిని పిలిపించి, అక్కడ ఏ రకమైనటువంటి ఇబ్బంది లేనప్పుడు, ఖచ్చితంగా హౌస్ కమిటీని వేసి, కమిటీ ద్వారా వివరాలు తీసుకున్నట్లైతే, ఎటువంటి పొర పాటు లేదని చెబుతూ, నేను భారతీయ జనతా పార్టీ తరుపున భావిస్తున్నాను.

డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, ఇంగ్లీష్‌లో ఒక సామెత వున్నది. ''నీలాంటి మిత్రుడుంటే శత్రువు అక్కర్లేదయ్యా అని చెప్పి''. ఇవాళ, నాకు అనిపిస్తుంది. కొంత మంది ప్రత్యర్థులుంటే వేరే మిత్రులక్క ర్లేదు ముఖ్యమంత్రి గారికి. వారు చాలా అదృష్టవంతులు.

(సభలో అధికార పార్టీ సభ్యులచే నవ్వులు, చప్పట్లు)

ఏ రకంగా పోరాడాలో, ఏ అంశాల మీద పోరాడాలో కూడా నైపుణ్యం లేకుండా మాట్లాడుకుంటున్నాం. ముఖ్యమంత్రిగారు అన్నట్టుగా, ఓబుళాపురం మైనింగ్ కంపెనీనా, బళ్లారి మైనింగ్ కంపెనీనా అనేది ఈ సభకు అనవసరం. కానీ, నోటిఫికేషన్‌కు ముందు అప్లికేషన్లు వచ్చినా కూడా, ముందు వచ్చినాయనే కారణంగా, నోటిఫి కేషన్ వచ్చాక, ఎవరు ఫస్ట్ వస్తే వాళ్లకు రన్నింగ్ రేస్ పెట్టి, వాళ్లకు ఇచ్చామని అన్నదే, ఇప్పటి దాక.................

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్, ప్లీజ్..........

డా. ఎన్. జయప్రకాష్ నారాయణ్: కొద్దిగా ఓపిక పట్టండి. నేను ఇప్పుడు ఒక కేసు జోలికి వెళ్లడం లేదు. ఆ కేసులో ఆనాటి చట్టం ప్రకారం జరిగి వుండవచ్చు. కానీ, ఖచ్చితంగా ప్రజా ప్రయోజనాలకు ఇది విరు ద్ధం. ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా చెప్పారు. కాంపిటీషన్ కావాలి, లిబరలైజేషన్ వుండాలని చెప్పి. దానికి నేను పూర్తిగా మద్ధతునిస్తున్నాను. ప్రతిదానికి ప్రైవేటైజేషన్ మంచిది కాదు. కానీ, ప్రైవేటు రంగంలో రెండు పరి శ్రమలు వచ్చి పోటీ పడడం వేరు, ప్రజల ఆస్థుల విషయంలో ఎవరు ముందు పరుగెత్తుకుంటూ వస్తే, వారికి స్థిర మైన రాయల్టీతో శాశ్వతంగా ఇచ్చేయడం వేరు. ప్రజల ఆస్థులైనప్పుడు, లీజుకు ఇస్తున్నప్పుడు, competitive bid is important. చట్టంలో, నిబంధనల్లో మార్పు లేకపోతే, మార్పు తీసుకురండి. మీ చేతుల్లో వుంది. అందు కోసం సభలో చర్చ పెట్టండి, మైనింగ్ విధానాన్ని గూర్చి. నాకు ఓబుళాపురం మైనింగ్ కంపెనీనా, బళ్లారి మైనింగ్ కంపెనీనా అనేది అప్రస్తుతం. సభకు అప్రస్తుతం. మనకు కావల్సింది ప్రజా ప్రయోజనాలు. అందుచేత కాంపిటీ టివ్ బిడ్డింగ్‌లో మైన్స్‌ను లీజ్‌కు ఇచ్చేట్టుగా, ఆ విధానాన్ని సవరించడం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తే సంతోషం, లేదంటే, చర్చ పెట్టండి. ఆ చర్చ కోసం మీరు గడువు ఇవ్వవలసిందిగా నేను కోరుతున్నాను.

MR. SPEAKER: I think we had discussed enough. Minister garu,

(అంతరాయం)

ఇప్పుడు హౌస్ కమిటీ వేయాలని అడిగారు, What is your opinion about that. ముఖ్యమంత్రి గారు స్పష్టంగా సభకు చెప్పారు. Is there any change in your opinion?

**(సభలో ప్రతిపక్షపార్టీ సభ్యులైన సర్వశ్రీ డా. నాగం జనార్ధన్ రెడ్డి, మోత్కుపల్లి నరసింహులు, ధూళిపాళ నరేంద్ర కుమార్, ఎల్. రమణ, ఇ. దయాకర్ రావు, రావుల చంద్రశేఖరరెడ్డి, కె.ఇ. ప్రభాకర్ తదితరులచే సభకు అంతరాయం)**

శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి: No change Sir. ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా చెప్పారు. ఈ ఇష్యూ సుప్రీమ్ కోర్టులో రాష్ట్ర హై కోర్టులో పెండింగ్‌లో వుంది కాబట్టి హౌస్ కమిటీ వేసే అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్: రైట్, ఇప్పుడు హై కోర్టులో, సుప్రీమ్ కోర్టులో రెండింటిలో ఇష్యూ పెండింగ్‌లో వుంది కాబట్టి హౌస్ కమిటీ అక్కర్లేదని ప్రభుత్వం చెబుతూ వుంది. I think we will close the matter here. I think we have gone enough. We have closed the matter here. The remaining questions are deemed to have been answered(అనుబంధము-1), No, we can't help. All the papers are deemed to have been laid on the table of the House.

## సభా సమక్షము నందు ఉంచబడిన పత్రములు

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 5th August, 2009.

(అంతరాయం)

## ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)

I think, క్వశ్చన్ అవర్‌లో, ఒక క్వశ్చన్‌కు మూడు గంటల సమయం చర్చ జరిగింది.

(అంతరాయం)

Please sit down. I can't help it. All of you are the custodians of the time. You are wasting your Question Hour, I can't help it. You do not want to have discussion on the questions, we can't help it. Please take your seat. I say, please take your seat.

(Interruptions)

All of us are representing nearly three lakh people. We have to discuss public issues here. We can not go on with a single issue. మళ్లీ డిమాండ్స్ వస్తాయి మీకు మైనింగ్‌లో. You take up the issue. You discuss. I don't mind.. మైనింగ్ డిమాండ్స్ వస్తాయి, You take up the issue. Please take your seat.

(Interruptions)

See, I am the custodian of the time here. It is my duty to organize the House in a way, that all matters come for discussion. Please take your seat. We had enough discussion. Three hours we had on this. Please take your seat.

(Interruptions)

**(ప్రతిపక్షపార్టీకి చెందినటువంటి సభ్యులచే, ఐదు వేల కోట్ల రూపాయల రాష్ట్ర సంపదకు సంబంధించిన అంశమని, హౌస్ క మిటీ వేయాలనేటటువంటి నినాదాలు)**

The Government has very categorically said, it is pending in the High Court and Supreme Court. They are not willing for a House Committee. They have very categorically said. We can't do any thing more than that.

(Interruptions)

ఉ.11.30

ఇప్పటికే we are running short of time for two to three days. please కోర్టులో పెడింగ్‌లో వుంది హౌస్ కమిటి వేసే దానికి వీలులేదు. For appointing a House Committee, Government is not accepting.

( అంతరాయం)

You cannot disorganize the House and ask for permission. Ask your Members to sit down. Then I will consider. మీరు ప్రెజర్ పెడితే I will not yield. ఇట్లా డిస్‌ఆర్గనైజ్ చేసుకొని పర్మిషన్ అడిగితే i will not give Please sit down. If the Leader of the Opposition requests, I will surely consider, but not like this. Please sit down. డిస్‌ఆర్గనైజేషన్ చేసి గొడవ చేసిపర్మిషన్ తీసుకొంటే I will not give. Please keep it in mind, whenever the Leader of the Opposition ask, I will consider but you cannot disturb the House and ask. Mr. Leader of the Opposition, the subject is closed. Anything more, let me know.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఎలిగేషన్ పెట్టినప్పుడు కాని వ్యక్తి గత విమర్శలు చేసినప్పుడు కాని నేను వ్యక్తిగత విమర్శలకు పోవడం లేదు. నేను వ్యక్తిగత విమర్శలకు పోకుండా ఒక ముఖ్యమంత్రిగారు బాధ్యతలో వుండి వ్యక్తిగత విమర్శలు చేయడం చాలా దారుణం . నేను అవి అన్నీ కూడా మళ్లీ రిపీట్ చేయడంలేదు. ముఖ్యమంత్రిగారు ఎంత వ్యక్తిగత విమర్శలు చేసినా రెచ్చగొట్టినా నేను రెచ్చిపోవడం లేదు. నేను ఈ సమస్యపైన మాట్లాడుతున్నాను తప్ప ముఖ్యమంత్రిగారు ఎట్లా అయినా సరే ఈ సమస్యను డైవర్టు చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. మేము ఇక్కడ ఆల్ అపోజిషన్సు కోరింది రాష్ట్ర ప్రయోజనాలు కాపాడాలని మేము కోరుతున్నాము. ముఖ్యమంత్రిగారు వ్యక్తిగత ప్రయోజనాలు చూసుకొని, వ్యక్తిగత ప్రయోజనాలు కాపాడాలని చూస్తున్నారు.

MR SPEAKER : Mr. Leader of the Opposition, You have asked for a House Committee and the Government has rejected it. You want to protest. That is only the opportunity, I will allow. You cannot go further into discussion. You can register a protest on that. We will close the issue here. ఉదయం 8.30నుంచి ఇప్పటికి 3 గంటలు పైన అయినది అండీ, If you want to protest, you protest.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒకసారి మీరు రికార్డు చూస్తే ఎవరు ఎక్కువ మాట్లాడారు,అపోజిషన్ ఎక్కువ మాట్లాడారా? సి.ఎం .గారు మాట్లాడారా? అంటే ఈ హౌస్‌లో సి.ఎం .గారు ఒక్కరే మాట్లాడే దానికి ఇంకా హౌస్ ఎందుకండీ?

MR. SPEAKER : Six minutes is the time for each question. We have stuck in the first question itself.

శ్రీ నారా చంద్రబాబునాయడు: అధ్యక్షా, కాదండీ యాజ్ స్పీకర్ నేను మిమ్ములను రిక్వెస్టు చేస్తున్నాను. సి.ఎం .గారు అవర్సు టుగెదర్ మాట్లాడారు. అందర్ని విమర్శించి వ్యక్తిగత ఆరోపణ చేశారు. మేము దానికి కూడా పోవడం లేదు . ప్రజా సమస్య ఇది. రాష్ట్ర ప్రజలయొక్క ఆస్థులు. సంవత్సరానికి 4,500 కోట్ల రూపాయల ఆస్థులను వేరే దేశాలకు తరలిస్తున్నారు.

MR. SPEAKER: Are you on a protest, I will allow you to register your protest. The Question Hour is closed

. శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఒక అపోజిషన్ పార్టీగా నేను అడుగుతున్నాను. మీరు ప్రొటెస్టు చేయాలంటే కూర్చొంటాను, ఇంకా మేము చెప్పుకొనేది ఏమి లేదు.

మిస్టర్ స్పీకర్:గవర్నమెంటు మీరు అడిగిన దానికి రిజెక్టు చేసింది

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇక్కడ నాకు పెట్టే రూల్సు లీడర్ ఆఫ్ ద హౌస్‌కు కూడా పెట్టండి. నాకు అబ్జక్షన్ లేదు. లీడర్ ఆప్ ద హౌస్‌కి మాత్రం అన్‌లిమిటెడ్ టైమ్ ఇచ్చి లీడర్ ఆఫ్ ద అపోజిషన్ లేస్తేనే కూర్చొమంటే కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్: లేదండి, మీరు హౌస్ కమిటి రిక్వెస్టు చేశారు, గవర్నమెంటు కోర్టులో పెండింగ్ వుంది కాబట్టి హౌస్ కమిటి ఇచ్చే దానికి Government have rejected for the House Committee. There is nothing remained in the subject.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు(నిజామాబాద్ రూరల్): అధ్యక్షా, మీరు కోర్టులో వుంది కాబట్టి కుదరదు అనే మాట చెపుతున్నారు.

మిస్టర్ స్పీకర్: నేను కాదండి It is the Government which has categorically said that when the case is pending in the High Court and also in the Supreme Court, we cannot go in for a House Committee.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, కోర్టులో వుంది కాబట్టి హౌస్ కమిటీకి అవకాశం లేదనే మాట చెప్పారు. నేను క్లారిఫికేషన్ అడుగుతున్నాను. అదే సభ్యులు ఇక్కడ వున్నారు. గతంలో కోర్టులో వున్నప్పుడు కూడా హౌస్‌లో డిస్‌కస్ చేయడానికి అలాగే హౌస్ కమిటీలు వేసుకోడానికి ఇబ్బంది లేదని

వేయించిన అటువంటి సందర్భం వుందా లేదా? ఉంది. కోట్ చేస్తాను. 17 సార్లు బడ్జెటు ప్రవేశ పెట్టిన పెద్దలు వున్నారు. చేసిన సందర్భం లేదా అని నేను మీ ద్వారా అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మండవ వెంకటేశ్వరరావుగారు They have rejected your request. హౌస్ కమిటి వేయమని స్పష్టంగా తెలియచేశారు. హైకోర్టులో, సుప్రీం కోర్టులో వుంది Twice they have requested and twice it was rejected since it was pending in the Court

.

శ్రీ మండవ వెంకటేశ్వరరావు: అధ్యక్షా, రోశయ్యగారిని జవాబు చెప్పమనండి నేను కూర్చొంటాను.

MR.SPEAKER: Minister for Finance, would you like to react మీరు రియాక్ట్ కానట్లయితే Let us go to the Question Hour. If you want to protest,( ప్రతిపక్షాలను ఉద్దేశించి) I will Agive you an opportunity. Otherwise, we will close the subjegt.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, ఇది రెండు కంపెనీల మధ్య అని ముఖ్యమంత్రిగారు చిత్రీకరిస్తున్నారు. ఇద్దరు కంపెనీలు సమస్య కాదు. రెండు రాష్ట్రాల మధ్య సమస్య వున్నది. మీకు కాదు కాని ఇది వాస్తవంగా రెండు రాష్ట్రాలకు సంబంధించిన విషయం, బౌండరీస్‌కు సంబంధించిన విషయం , దోపిడికి సంబంధించిన విషయం . ప్రజల ఆస్థులకు సంబంధించిన విషయం . ఒక వ్యక్తి సమస్య కాదు లేకపోతే ఒక ఇండస్ట్రీ సమస్య కాదు. ఈ విధంగా ఆస్థులు దోచుకున్నప్పుడు ఆల్ అపోజిషన్ పార్టీస్ అందరం కూడా ముక్త కంఠంతో హౌస్ కమిటి అడిగాము. ఈ హౌస్ కమిటి వేయాలి మమ్ములను గురించి వ్యక్తిగతంగా విమర్శించారు. మీరు అవకాశం ఇవ్వకపోయినా నేను మాట్లాడలేదు. డైవర్షన్‌కు నేను ఏమాత్రం ఒప్పుకోవడం లేదు. ఎన్ని తిట్టినాపడతాం అది కూడా ప్రజల కోసం పడుతున్నాము తప్ప ఈ ముఖ్యమంత్రిగారి కోసం కాదు, పడడానికి సిద్ధంగా వున్నాము. ఇంకా తిట్టమనండి, కచ్చ తీర్చుకోమనండి, ఎగతాళి చేయమనండి అవహేళన చేయమనండి,అయినా నేను మిమ్ములను కోరేది, హౌస్ కమిటి వేసి ఇందులో జరిగిన అవకతవకలు ఎస్టాబ్లిష్ చేయాలి, చట్టాల్ని చుట్టాలుగా ఉపయోగించుకొనే అధికారం వుందని మీ ఇష్ట ప్రకారం చేస్తే మాత్రం ఇది సరికాదు. ఎట్టి పరిస్థితుల్లో హౌస్ కమిటి వేసి ప్రజలకు జవాబుదారి తనంగా ఉండాలి. కాని ఈ ముఖ్యమంత్రిగారు జవాబూదారి తనం కాదు, ముఖ్యమంత్రిగారిని కోరడం కాదు. ఇది జరగాలని మీ ద్వారా మళ్లీ ఒకసారి డిమాండ్ చేస్తున్నాను. ఒక్కొకసారి ప్రభుత్వం ముందుకు రాని సందర్భంలో స్పీకర్‌గారే హౌస్ రన్ చేయడం కోసం నేరుగా హౌస్ కమిటీలు వేసిన సందర్భాలు వున్నాయి. మీరు ఒకసారి గుర్తుకు తెచ్చుకోండి. ప్రిసిడెంట్ వుంది, సాంప్రదాయలు వున్నాయి. నేను మిమ్ములను కోరుతున్నాను. గవర్నమెంటు ముందుకు రాదు ఎందుకంటే వాళ్లు దోషులు కాబట్టి మిమ్ములను కోరేది మీరు హౌస్ కమిటీ వేయండి. హౌస్‌ని సజావుగా నడిపించమని మరొకసారి మిమ్ములను కోరుతున్నాను.

MR. SPEAKR : Minister for Finance, would you like to react?
ఉ.11.40

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఒకటే, సభను ఉ.8.30 గంటలకు ప్రారంభించాము. ఇప్పటి వరకు మనం మొదటి ప్రశ్న మీదే స్టాల్ అయివున్నాం.

(అంతరాయం)

నేను ఒకటే మనవి చేస్తున్నాను. దీని మీదే స్టాల్ అయివున్నాం. హౌస్ కమిటీ వేయాలి. హౌస్ కమిటీ వేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నేరుగా ముఖ్యమంత్రి గారే హౌస్ కమిటీ అవసరం లేదని నిర్మోహమాటంగా చెప్పడం జరిగింది. దానికి మిత్రులు వెంకటేశ్వర రావు గారు ఒక మాట అన్నారు. హైకోర్టు, సుప్రీమ్ కోర్టులో పెండింగ్‌లో వున్న సందర్భాలలో హౌస్ కమిటీ వేయలేదా, ఇలాంటివి లేవా అని అన్నారు. అది పరిశీలన చేస్తే తెలుస్తుంది. కాని, I am not an advocate. బహుశా మీరు అడ్వకేట్ ఏమో నాకు తెలియదు. అది ఆ యాంగ్లిల్ వదలిపెట్టండి. ఒక సమస్యను లేవనెత్తింది ప్రతిపక్షం. ప్రతిపక్షంలో వున్న వారందరూ కూడా ప్రభుత్వం నిర్ద్వంద్వంగా దాని మీద హౌస్ కమిటీ అవసరం లేదని అన్నారు. ఇంకా ఇది ఇక్కడ తేలేది కాదు. నేను ఒక మాట మనవి చేస్తున్నాను. గతంలో కిషన్ రెడ్డి గారు కూడా మాట్లాడుతూ చెప్పారు, ఈ సభలో వున్నటువంటి ప్రతి పక్ష నాయకులందరూ చెప్పారు. అలాగే ఆ రోజు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఫంక్షనింగ్‌లో వుంది కాబట్టి అక్కడ వున్న వారు కూడా కలిసి ఇన్‌స్పెక్షన్‌కి వెళ్లి వచ్చారు. అది హౌస్ కమిటీ కాదు. నేను అంగీకరిస్తున్నాను, కాని, నా దృష్టిలో అది హౌస్ కమిటీ కంటే కూడా మోర్ పవర్‌ఫుల్ అయినటువంటిది. ఎందుకనంటే దానిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఒకటే వున్నారు. మిగిలిన పార్టీల వారందరూ కూడా వున్నారు. రేపు హౌస్ కమిటీ వేస్తే, హౌస్ కమిటీ ఛైర్మన్‌ను ఎవరు వేసుకుంటారండీ, మెంబర్లను ఎవరూ వేసుకుంటారండీ, దాని తర్వాత మీరు మొదలు పెడుతారు మేము హౌస్ కమిటీని అడిగాము. కాని, కాంగ్రెస్ పార్టీ వారే హౌస్ కమిటీ ఛైర్మన్‌గా వున్నారు. మెంబర్లు ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ వారే హౌస్ కమిటీలో వున్నారు. మాకు ఏమి న్యాయం జరుగలేదు. మరొక హౌస్ కమిటీని వేయండి. కాదు, ఒకే సమస్యపైన ఎన్నిసార్లు వేస్తారు? సభ సమయాన్ని ఈ విధంగా వృథా చేసుకోవడం ధర్మం కాదు. నిన్న మిగిలి వున్న జవాబు నేను చెప్పవలసిన అవసరం వుంది. నాకు అనుమతి ఇస్తే, నేను చెప్పడానికి తయారుగా వున్నాను.

MR. SPEAKER: I think, we had enough discussion. We will close the subject and will go to the next question. We are directly going to the reply. It is enough. Reply by Sri K.Rosaiah Garu.

(Interruptions)

డా. నాగం జనార్ధన్ రెడ్డిః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు మాట్లాడేటప్పుడు నా పేరు తీసుకున్నారు.

MR. SPEAKER : The Government has very clearly said . The case is pending both in the High Couort and also in the Supreme Court. So,it is not proper. We have requested you. Let the business go on. We are already running short. We are short already by three days.

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు, టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు, సి.పి.ఐ., పార్టీ సభ్యులు, సి.పి.ఐ.(యం) పార్టీ సభ్యులు ఓబులాపురం గనులకు సంబంధించి ఒక హౌస్ కమిటీ వేయాలని తమ స్థానాల వద్ద నిల్చొని నినాదాలు చేశారు.)**

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు.)**

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై

## ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, బడ్జెట్‌కు సంబంధించిన సుదీర్ఘమైన చర్చలో వైద్యాన్ని గురించి చాలా మాట్లాడుకోవడం జరిగింది. ఈ రాష్ట్రములో మెడికల్ సర్వీసెస్ వున్నాయి. సామాన్య ప్రజలకు మెడికల్ సర్వీసెస్ అందచేయడంలో అన్ని రాష్ట్రాల కంటే కూడా మన రాష్ట్రం అగ్రగామిగా వున్నది. గతంలో కంటే అధికమైనటువంటి సౌకర్యాలు పెట్టడం జరిగింది. కేవలం ఆరోగ్య శ్రీ క్రింద కవర్ అయినటువంటి వారికి వైద్యమా? అది కాకుండా మిగిలినటువంటి సమస్యలు ఏమిటి? నిన్న జయప్రకాశ్ నారాయణ్ గారు కూడా ఒక మాట చెప్పారు. లక్షలాది మందికి వైద్యం అందడం లేదని వారు ఏదో ఒక సర్వేని కోట్ చేసి చెప్పారు. నేను వారికి, సభకు కూడా మనవి చేస్తున్నారు. ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఆన్ యావరేజ్ టేకింగ్ 10 వేల మందిని డేకి స్క్రీనింగ్ చేస్తున్నది. నెలకు 8 వందల హెల్త్ క్యాంప్‌లు నడుపుతున్నారు. On average per day 8,000 people are examined. Emergency Transport i.e., 108 , there are 752 mobile vans. On an average, we are helping 4000 patients to reach the hospital in time and have treatment. Health Services 104. There are 475 mobile vans వాటి ద్వారా దినానికి 40 వేల మందికి వైద్యం అందించడానికి కృషి జరుగుతున్నది. అలాగే, 104 అని ఫ్రీ ఫోన్ కాల్స్ వున్నాయి. ఆ 104 లో క్వాలీఫైడ్ డాక్టర్ గాని లేకపోతే క్వాలీఫైడ్ స్టాఫ్ నర్స్ గాని వుంటారు. సాధారణమైనటువంటి డయేరియా కాని, జర్వం గాని, తలనొప్పి గాని ఇలాంటి చిన్న చిన్న రుగ్మతలు ఏమైనా వస్తే, వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లే ప్రయత్నం లేకుండా, ఖర్చు లేకుండా, టైమ్ వృధా కాకుండా, జస్ట్ ఆన్ ది టెలిఫోన్ డాక్టర్ గారు నాకు ఇలాగు వుందని అడిగితే వారికి తగినటువంటి సూచనలు చేస్తారు. అలాంటివి On an average they are receiving 23,000 calls daily. If put all together, it comes to 85,000 patients daily. Coverage under Government Insurance. There are 34 Teaching Hospitals. In these hospitals, daily on an average, 21,000 patients are coming. Vaidhya Vidhan Parishad Hospitals:

(Interruptions)

MR. SPEAKER : I am appealing you, please take your seats. Otherwise, I am going to adjourn the House. We cannot run the House like this. We have spent three and half hours on a single question. I have given enough opportunity to every member. If you are not interested in the business and running the House, we will have to close it here. Please take your seats. Budget reply is very important. The Government has rejected your offer. It is very clear. I have given you an opportunity when you wanted to protest . Inspite of that you wanted to stall the House. Please take your seats. We cannot run the House like this If you are not interested in protecting the time of the House, , we cannot run the House like this.

**(తెలుగు దేశం, టి.ఆర్.ఎస్., సి.పి.ఐ., సి.పి.ఐ.(యం.) పార్టీ ల సభ్యులు ఓబలాపురం గనులకు సంబంధించి ఒక హౌస్ కమిటీ వేయాలని తమ స్థానాల వద్ద నిల్చొని నినాదాలు చేశారు.)**

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు.)**

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రైమరీ హెల్త్ సెంటర్స్ 1570 వున్నాయి. వీటిలో డే కు అవుట్ పేషెంట్స్‌ను 60 వేల మందిని చూడడం జరుగుతుంది. ఇన్‌పేషెంట్స్‌గా టీచింగ్ ఆసుపత్రులు 34 లో కూడా డే కు 2400 మందిని ఇన్‌పేషెంట్స్‌గా తీసుకోవడం జరుగుతున్నది. అలాగే, వైద్య విధాన ఆసుపత్రులు గాని, డిస్ట్రిక్ లెవెల్

ఆసుపత్రులు గాని, సిహెచ్‌సి లలో గాని 6, 400 మందిని ఇన్‌పేషెంట్స్‌గా డెయిలీ చూడడం జరుగుతుంది. సో, ఇవి అన్ని కూడా కలిసి పోయి దాదాపుగా ఇన్‌పేషెంట్స్, అవుట్ పేషెంట్స్ డిఫరెంట్ యాక్టివిటీ సర్వీస్‌కు వస్తే 2,47,800 మందికి నిత్యం వైద్య సదుపాయాలు అందిస్తున్నాము. ఇలాంటి ప్రక్రియ.......

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు, టి.ఆర్.ఎస్. పార్టీ సభ్యులు, సి.పి.ఐ., పార్టీ సభ్యులు, సి.పి.ఐ.(యం) పార్టీ సభ్యులు ఓబులాపురం గనులకు సంబంధించి ఒక హౌస్ కమిటీ వేయాలని తమ స్థానాల వద్ద నిల్చొని నినాదాలు చేశారు.)**

**(తెలుగు దేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిల్చొని దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు.)**

MR. SPEAKER : The House is adjourned for ten minutes .

( The House then adjourned at 11-48am for ten minutes)

(విరామానంతరం సభ తిరిగి మధ్యాహ్నం గం.12.08 నిమిషములకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల నుండి ముందుకు వచ్చి హౌజ్ కమిటీని వేయాలని నినాదాలు చే యసాగారు)

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో అవుట్ పేషెంట్స్‌ను, ఇన్ పేషెంట్స్‌ను ఏ విధంగా ట్రీట్ చేస్తున్నారు, ఎంతమందికి పరీక్షలు చేసి, వారికి ఎటువంటి సలహాలు ఇస్తున్నారనే అంశాలను మంత్రిగారు తెలిపారు. మన రాష్ట్రంలో "హెల్త్ ఫర్ ఆల్" అనే లక్ష్యం పెట్టుకొన్నాం. భారతదేశంలోని ఏ రాష్ట్రం కూడా హెల్త్ సెక్టారుకు ఇంత ప్రాధాన్యం ఇవ్వడం లేదు. సమాజంలో అట్టడుగున ఉన్న పేదవారికి మాత్రమే కాకుండా, మధ్య తరగతికె చెందిన వారికి, అగ్ర వర్ణాల వారికి కూడా పెద్ద ఎత్తున వైద్య సౌకర్యాలు కల్పిస్తేనే అందరూ ఆరోగ్యవంతులుగా, దీర్ఘాయుష్కులుగా ఉంటారు. ప్రజలు ఆరోగ్యంగా ఉంటే, వారు దేశ ప్రగతికి ఉపయోగపడతారనే భావనతో "రాజీవ్ ఆరోగ్యశ్రీ కమ్యూనిటీ హెల్త్ ఇన్సూరెన్స్ స్కీమ్ " ని 01.04.2007న మూడు జిల్లాలో మొదలుపెట్టాం.

మ. 12.10

తర్వాత, రాష్ట్రం మొత్తం మీద తేది 17 జులై, 2008 నాటికి 2 కోట్ల, 3 లక్షల బిపిఎల్ ఫ్యామిలీస్ ఉన్నాయి. వాళ్లకి 23 జిల్లాలలో ఈ పథకాన్ని విస్తరించడం జరిగింది. అధ్యక్షా, నెంబరాఫ్ హాస్పిటల్స్ 344.

అందులో ప్రైవేట్ హాస్పిటల్స్ 246. గవర్నమెంట్ హాస్పిటల్స్ 98. సెంబరాఫ్ హెల్త్ క్యాంప్స్ 11,771. పేషెంట్ స్క్రీనింగ్ 20 లక్షల 23 వేలు. అవుట్ పేషెంట్సు 4 లక్షల 80 వేల మంది. సర్జరీస్ అండ్ తెరపీస్ 3 లక్షల 45 వేల మంది. Cost incurred for all these treatments so far is Rs.1,69.61 crores. గవర్నమెంట్ హాస్పిటల్స్ ఈ ఆరోగ్యశ్రీ పథకాన్ని అమలు చేసినందువల్ల వారికి కూడా ప్రైవేట్ హాస్పిటల్సుతో బాటుగా ....

('హౌస్ కమిటీ వేయాలి ' అంటూ తెలుగుదేశం పక్షానికి చెందిన సభ్యులు నినాదాలివ్వసాగేరు.)

MR. SPEAKER: You are not so serious. I can't help it.

శ్రీ కె. రోశయ్య : శాసన సభ సమయం కూడా రాష్ట్ర ప్రజలకు సంబంధించిందే. శాసన సభ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సంస్థ. ఇక్కడ పెట్టే ఖర్చు ఇట్లా దుర్వినియోగం అయిపోతూ వుంటే, నిముషానికి రూ.10 వేలు ఈ ఆగడాల వల్ల నిరర్ధకంగా పోతూ వుంటే, ఇది ప్రజల్ని దోపిడీ చేయడం అవుతుందో మరొకటో ఆలోచించమని కోరుతున్నాను.

## ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)

SRI AKBARUDDIN OWAISI: Sir, I request the Leader of Opposition to just listen me.

I would like to quote from Kaul & Shakdher at Page No. 1069. The Rule of sub judice is clear. It says, "Rule of sub judice has application only during the period when the matter is under active consideration of a court of law or courts martial. That would mean as under –

(INTERRUPTIONS FROM TDP)

Let me complete. If we see Guideline 8 (d), it says, "in writ petitions – from the time they are admitted till orders are passed." This means, the matter is sub judice.

When a matter is sub judice, neither the Government nor this House can have a House Committee. It is very clear from this book.

Opposition has got ample chance to expose the Government in this House. Debate had taken place for more than three hours. Government gave its reply. The matter is in the High Court and also in the Supreme Court. If justice from the Courts is not as expected by the Opposition, finally People's Court is there. The Opposition has got ample chance. Let the House run now. Let the business go on. They can't hold the House to ransom.

I request the Speaker to bring the House in order. If needed, the Members should be suspended and the House should continue. Please take action.

(INTERRUPTIONS FROM TDP)

MR. SPEAKER: Please take your seats.

SRI GALI MUDHUKRISHNAM NAIDU: I want a clarification.

MR. SPEAKER: No clarification please. I have requested you. Let the business go on. ప్రశ్నావరులో 10 ప్రశ్నస్సు మనం ఒక గంటలో పూర్తి చేస్తాము. 6 నిమిషాల చొప్పున 3 గంటలు, మూడున్నర గంటలు అయింది. దాని తర్వాత మీరు డిమాండు చేశారు హౌస్ కమిటీ వేయమని. లీగల్ పొజిషన్ గురించి స్పష్టంగా గవర్నమెంటు చెప్పింది. హైకోర్టులో వుంది, సుప్రీం కోర్టులో వుంది, కాబట్టి హౌస్

కమిటీ వేయలేమని గవర్నమెంటు చెప్పింది. In spite of that, if you don't allow the House to function, there is nothing I can do. You are all responsible Legislators representing nearly 3.00 lakhs population each. మూడు లక్షల మంది మనల్ని ఎన్నుకుంటే మనం ఇక్కడకు వచ్చాం. హౌస్ టైము సక్రమంగా వినియోగించుకోవాలి. In spite of that, if you don't allow the House to function, there is nothing I can do. You are all responsible Legislators representing nearly 3.00 lakhs population each. I request you to please take your seats. Please sit down.

(INTERRUPTIONS FROM TDP)

MR. SPEAKER: I am again appealing all of you. Let us not waste time of the House. I am appealing once again.

SRI AKBARUDDIN OWAISI: We want the House to run. The House should run. What is this? Three hours we have already spent on the same question.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, నేను మిమ్మల్ని రిక్వెస్టు చేసేది, ఈ రోజు మధ్యాహం మీరు అడ్వకేట్ జనరల్‌ను పిలిపించుకుని, రేపు రూలింగ్ ఇవ్వండి. ఇప్పుడు సభని నడిపించండి. సభను వాయిదా వేయకండి. గత 5 సంవత్సరాల నుంచి చూశాము. ఇదే విధంగా 2 పార్టీల మధ్య సభా సమయం దుర్వినియోగం అవుతోంది. సమస్యలు చర్చకు రావడం లేదు. అడ్వకేట్ జనరల్‌ను మధ్యాహ్నమో ఎప్పుడో పిలిపించుకుని, మీరు వారితో కనుక్కుని, లీగల్ విషయాలు కనుక్కుని, రేపు రూలింగ్ ఇవ్వండి. హౌస్ కమిటీ వేయనక్కర్లేదు. సభను జరిపించాలని మిమ్మల్ని, ప్రధాన ప్రతిపక్షాన్ని కోరుతున్నాను. ఇది విధాన సభ. లేకపోతే జన సభ. విధాన సభలో ప్రభుత్వం వినకపోతే జనానికి చెప్పుకుందాము. మనకున్న పరిధిలో ప్రొటెస్టు చేయవచ్చు, వాకవుట్ చేయవచ్చు, నిరశన తెలియజేయవచ్చు. అంతే తప్ప ఈ రకంగా గంటల తరబడి సభను స్టాల్ చేయడం మంచి సాంప్రదాయం కాదు. అనేక మంది కొత్త సభ్యులు సభకు వచ్చారు. ఈ విషయంలో రేపు రూలింగ్ ఇస్తామని చెప్పి, సభను సజావుగా జరిగేలా చూడాలి. 8 కోట్ల మందికి సంబంధించిన ఈ బడ్జెటు మీద రోశయ్య గారు జవాబు చెప్పాలి. నిన్న వాయిదా పడింది. ఈ రోజు వాయిదా పడింది. క్లారిఫికేషన్సుకి, ఇంకా బడ్జెట్‌లో అనేక విషయాల మీద మాట్లాడటానికి మాకు సమయం దొరకలేదు. ఖచ్చితంగా బడ్జెటు మీద రోశయ్య గారు జవాబు చెప్పే విధంగా మీరు చర్యలు తీసుకోవాలి.

MR. SPEAKER: I am again appealing to you. Please take your seats. You are wasting valuable time of the House.

(The TDP Members were on their feet chanting slogans like 'We want House Committee')

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభలో కొందరు గౌరవనీయ సభ్యులు అటు పక్కనున్న వారు గాని, ఇటు పక్క నున్న వారు గాని కొన్ని ప్రధానమైన సమస్యల గురించి ప్రస్తావన చేసారు. వాటికి సమాధానం చెప్పే దానికి నేను ప్రయత్నం చేస్తున్నాను. వారు వినడానికి తయారుగా లేరు. వారికి ఒక్కటే – సభని సజావుగా నడవడానికి వీల్లేదు. నడిస్తే మేము చెప్పినట్లే నడవాలి. మిగిలిన వారిని పరిగణనలోకి తీసుకోవద్దు – అంటే ఇది ప్రజా స్వామ్యం కాదు. సభను అడ్డగోలుగా నిర్వహించి, ఆటంకాలు సృష్టించడానికి ప్రయత్నిస్తే ప్రజలు హర్షించబోరు. సభలో ప్రజా సమస్యలు చర్చించడానికి అవకాశం లేకుండా చేస్తున్నారు. ధరల పెరుగుదల గురించి మాట్లాడదామన్నారు. కరువు గురించి మాట్లాడదామన్నారు. ఏమయ్యాయి అవన్నీ. ఎందుకు వెనక్కి వెడుతున్నారు? గవర్నమెంటు వాటికి సమాధానం చెప్పడానికి చర్చించడానికి సిద్ధంగా వున్నప్పటికీ కూడా సహనం లేకుండా ఆ సమస్యలని పక్కన పెట్టి, హౌస్ కమిటీకి పోదాం, హౌస్ కమిటీకి పోదాం అంటున్నారు. ఏమిటి కోరేది? కోరే

హక్కు మీకు ఉంది కాని ప్రభుత్వం పరిశీలన చేసి, అంగీకరిస్తే మంచిది. కాదని చెప్పే హక్కు కూడా ప్రభుత్వానికి వుంది. ప్రజలు ఇచ్చిన అవకాశం. మీరు పరిపాలన చేయండి అన్నారు. మీరు అక్కడ కూర్చోండి అన్నారు. మీరే పరిపాలన చేద్దామని అనుకుంటే అది పొరబాటు.

MR. SPEAKER: Again I am appealing to you. Please resume your seats. We are losing valuable time. We can't run the House like this. Don't waste valuable time of the House. We have some procedures. We have some conventions. The time of the House is the property of the Members of the House. If you don't want me to run the House, I can do nothing. I am appealing once again. Take your seats.
మ.12.20

స్పీకర్ సర్,తమరు చెప్పినా, ఈ సభలోని పెద్దలు చెప్పినా విననందుకు విధిలేని పరిస్థితుల్లో ఈ మోషన్ మూవ్ చేయవలసివస్తున్నది. సభ్యులను బయటకు పంపించటం ఎవరికీ సంతోషకరమైన విషయం కాదు. కాని సభకు అంతరాయం కలిగిస్తూ అదే పనిగా ఉదయం నుంచి కార్యక్రమాలు జరగకుండా అడ్డుతగులుతున్నందుకు మూవ్ చేయాల్సి వస్తోంది......

MR. SPEAKER: One Minute. Again I am appealing. I have given an opportunity to protest. You have not chosen to it. I have given you enough opportunity.

(కొంతమందితెలుగుదేశం సభ్యులు ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అని నినాదాలు చేశారు )

శ్రీ జి.ముద్దుకృష్ణమ నాయుడు(మైకు లేకుండానే) : హౌస్ కమిటీ వేయమనండి సార్......

శ్రీ కె.రోశయ్య: సార్, దొంగలని ఎవరు ఎవరినైతే అంటున్నారో వాళ్లే దొంగలని ప్రజలు తరిమి తరిమి కొట్టారు. ఎందుకంటే ప్రజలకు దొంగలెవరో, దొరలెవరో తెలుసు. దోపిడి రాజ్యం దొంగల రాజ్యమట! రాజ్యం బాగానే ఉంది. దొంగలుగా ముద్ర పడిన వారిని, దోపిడీ చేసిన వారినీ వేలాది కోట్ల ప్రజాధనాన్ని లూటీ చేసిన వారిని ప్రజలు తరిమి తరిమి కొట్టారు. ఇట్లాగే ప్రవర్తిస్తూ వుంటే మీరు మరల ఇక్కడికి వచ్చే ఆస్కారం లేదు. ఇది మీరు గుర్తు పెట్టుకోండి. మీ ప్రవర్తనను సవ్యంగా మార్చుకుంటే ఏదో ప్రజలు మరల ఆదరిస్తారేమో కాని ఇట్లా అసందర్భమైన రీతిలో సభామర్యాదలు మంట కలిపి, ప్రజాస్వామ్య విలువల్ని పాతిపెట్టేలా వ్యవహరిస్తే ప్రజలు మిమ్మల్ని తమ దరిదాపుల్లోకి కూడా రానివ్వరు.

(తెలుగుదేశం పక్షంసభ్యులు కొంతమంది ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం దోపిడి రాజ్యం దొంగల రాజ్యం అని నినాదాలు చేస్తూనే ఉన్నారు)

Sir, I beg to move:

(At that juncture Sri G. Mallesh was on his legs attempting to speak)

MR. SPAKER: Mallesh Garu, would you have any solution?

శ్రీ జి.మల్లేష్ః అధ్యక్షా, ఒక ప్రశ్న విషయంలో ఆందోళనకరమైన పరిస్థితి ఏర్పడింది. మా సహచర సభ్యులు శ్రీ జి.కిషన్ రెడ్డి గారు చెప్పినట్లు రేపు అడ్వకేట్ జనరల్ గారితో మాట్లాడి దీనిపై తగిన నిర్ణయం తీసుకోండి.

MR. SPEAKER: Government has rejected it. The rules are very clear. That can't be done. Once the Government has very clearly said that they are not coming forward to constitute a House Committee due to legal problems. We have to leave it there. We can't stretch it further.

శ్రీ టి. హరీష్ రావు (సిద్ధిపేట) ః సార్, ప్రభుత్వం అంటున్నదేమంటే, హౌస్ కమిటీ వేయడానికి వీలులేదంటోంది. గతంలో కోర్టు పరిధిలో వున్న విషయాలలో హౌస్ కమిటీలు వేసిన సందర్భాలున్నాయి. మొన్న స్కాలర్‌షిప్స్ స్కాంలో హౌస్ కమిటీ వేశారు, ఏలేరు స్కాంలో కూడా హౌస్ కమిటీ వేశారు . ఇందులో పట్టింపులకు పోనవసరం లేదు. ప్రభుత్వం ఎలాంటి తప్పు చేయలేదని గట్టిగా నమ్ముతున్నపుడు దీనిపై హౌస్ కమిటీ వేసి మీ నిజాయితీ నిరూపించుకోండి. మీరు హౌస్ కమిటి వేయకపోతే మీదగ్గర తప్పుందని ప్రజలనుకునే అవకాశం వుంది. కాబట్టి ఎటువంటి పట్టింపులకు పోకుండా హౌస్ కమిటీ వేస్తే మంచిది.

శ్రీ కె. రోశయ్య ః గౌరవనీయులైన హరీష్ రావ్ గారు ఇదివరలోహౌస్ కమిటీ వేశారు ఇప్పుడు వేయవచ్చని అన్నారు. సార్, నేను చెప్పిన మాట ఒకసారి తిరిగిదయచేసి రికార్డులలో చూడమని చెబుతున్నాను. లీగల్ యాంగిల్‌లోనే కాదు.నేను ఒకటే మాట చెప్పాను ప్రభుత్వం హౌస్ కమిటీ వేయటానికి తయారుగా లేదని.

(Interruptions from TDP Members)

"ఓ,ఓ,ఓ ఏంది ఓ......... ఏమన్నా................... " కనీసం జనం ఏమంటారో చూసుకోవయ్యా?

సార్, ఆంధ్రప్రజానీకం తమ తీర్పు ద్వారా మమ్ములను పరిపాలించమని మాకు హక్కు కల్పించారు. ప్రతిపక్ష పాత్ర వహించమని వారిని కోరారు. వారు రాష్ట్రంలో ఎవరికి ఏ పాత్ర అసైన్ చేశారో ఆ పాత్ర నిర్వహించాలి. గవర్నమెంటుకు సంబంధించినంత వరకు నేను ఫైనల్ స్టాండ్ చెప్పాను. మీరు లేవనెత్తిన అంశాలపైన జవాబు చెప్పాలి అది వినే ఓపిక మీకుండాలి. దీనికి సహకరించండి బాగుంటుంది. లేదూ మమ్మల్ని పంపిస్తే తప్ప కుదరదంటే అది మీ ఇష్టం. Choice is yours.

(continued interruptions from TDP Members)

MR. SPEAKER: I am again appealing. Please take your seats.

DR. K. ROSHAIAH: Speaker sir, with your permission, I beg to move:

## ప్రభుత్వ తీర్మానము

## తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుల సస్పెన్షన్ గురించి

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri Vooke Abbaiah
Sri N. Amaranatha Reddy
Sri P. Ashok Gajapathi Raju
Smt. A. Annapurna
Sri V. Chander Rao
Sri Ravula Chandra Sekar Reddy
Sri M. Chandra Shekar
Sri Errabelli Dayakar Rao
Sri K. Dayakar Reddy
Sri Bojjala Gopala Krishna Reddy
Sri G. Govardhan
Sri M. Hanumanth Rao
Sri Hanmanth Shinde
Smt. H. Hemalatha
Dr. Nagam Janardhan Reddy
Sri Payyavula Keshav
Sri M. Kishan Reddy
Sri M. Linga Reddy
Sri P. Mahender Reddy
Sri B. Masthan Rao
Sri K. Meenakshi Naidu
Sri Gali Muddukrishnama Naidu
Sri G. Nagesh
Sri D. Narendra Kumar
Sri M. Narasimhulu
Sri K.E. Prabhakar
Sri Ch. Prabhakar
Sri T. Prabhakar Rao
Sri T. Prakash Goud
Sri B.K. Partha Sarathi
Sri Palle Raghunatha Reddy
Sri L. Ramana
Sri J. Ramanna
Sri Ch. Ramesh
Sri G. Ramanaidu
Sri K.S. Ratnam
Smt. Seetha Dayakar Reddy
Sri S. Soma
Sri K. Sreedhar
Sri Pocharam Srinivas Reddy
Smt. Paritala Sunithamma
Smt. A. Uma Madhava Reddy
Sri Devineni Uma Maheswara Rao
Smt. T. Vanita
Sri D. Venakta Bala VardhanRao
Sri A. Venkata Praveen Kumar Reddy
Sri M. Venkateshwara Rao
Sri Y. Yella Reddy

Kum. B. Chandravathi
Sri G. Mallesh
Sri K. Sambasiva Rao
Sri J. Ranga Reddy
Sri G. Aravinda Reddy
Sri Tanneru Harish Rao
Sri Etala Rajender
Sri K. Taraka Rama Rao

MR. SPEAKER: Motion moved. The question is:

"That under sub rule (2) of Rule 340 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the following Members be suspended from the service of the House for the day:

Sri Vooke Abbaiah
Sri N. Amaranatha Reddy
Sri P. Ashok Gajapathi Raju
Smt. A. Annapurna
Sri V. Chander Rao
Sri Ravula Chandra Sekar Reddy
Sri M. Chandra Shekar
Sri Errabelli Dayakar Rao
Sri K. Dayakar Reddy
Sri Bojjala Gopala Krishna Reddy
Sri G. Govardhan
Sri M. Hanumanth Rao
Sri Hanmanth Shinde
Smt. H. Hemalatha
Dr. Nagam Janardhan Reddy
Sri Payyavula Keshav
Sri M. Kishan Reddy
Sri M. Linga Reddy
Sri P. Mahender Reddy
Sri B. Masthan Rao
Sri K. Meenakshi Naidu
Sri Gali Muddukrishnama Naidu
Sri G. Nagesh
Sri D. Narendra Kumar
Sri M. Narasimhulu
Sri K.E. Prabhakar
Sri Ch. Prabhakar
Sri T. Prabhakar Rao
Sri T. Prakash Goud
Sri B.K. Partha Sarathi
Sri Palle Raghunatha Reddy
Sri L. Ramana
Sri J. Ramanna
Sri Ch. Ramesh
Sri G. Ramanaidu
Sri K.S. Ratnam
Smt. Seetha Dayakar Reddy

Sri S. Soma
Sri K. Sreedhar
Sri Pocharam Srinivas Reddy
Smt. Paritala Sunithamma
Smt. A. Uma Madhava Reddy
Sri Devineni Uma Maheswara Rao
Smt. T. Vanita
Sri D. Venakta Bala VardhanRao
Sri A. Venkata Praveen Kumar Reddy
Sri M. Venkateshwara Rao
Sri Y. Yella Reddy
Kum. B. Chandravathi
Sri G. Mallesh
Sri K. Sambasiva Rao
Sri J. Ranga Reddy
Sri G. Aravinda Reddy
Sri Tanneru Harish Rao
Sri Etala Rajender
Sri K. Taraka Rama Rao

(PAUSE)

The motion was carried and the Members were suspended from the service of the House for one day.

MR. SPEAKER: I request the Members suspended to leave the House.

మ.12.30

MR.SPEAKER: Members suspended for today may please leave the House. All the Members who are named may please leave the House. Is this a way to protest in a Democracy? You should maintain dignity. Please leave the House.

(MEMBERS SUSPENDED LEFT THE HOUSE)

## ప్రశ్న నెం.81(444)(కొనసాగింపు)

©శ్రీ కె. చిరంజీవి : అధ్యక్షా, ఇంతకు ముందు మేము డిమాండ్ చేసినట్లుగా – ఓబులాపురం మైన్స్‌కు సంబంధించి ఎన్నో అనుమానాలున్నాయి కాబట్టి దీని మీద ఖచ్చితంగా హౌస్ కమిటీ వేయాలని మేము ప్రజారాజ్యం పార్టీ తరపున కోరుకుంటున్నాం . ఈ విషయం కోర్టులో వుంది కాబట్టి వేయడానికి వీలు లేదన్నారు . కోర్టులో వున్నప్పటికీ గతంలో ఇలాంటి సమస్యల మీద హౌస్ కమిటీలు వేసిన సందర్భాలున్నాయని తోటి గౌరవ సభ్యులు అంటున్నారు. ఏదేమైనా సరే ఇక ప్రభుత్వం విజ్ఞతకే వదలేసి మేము నిరసన వ్యక్తం చేస్తూ మేము ఇక్కడే కూర్చుంటున్నాం .

© An astersik before the name indicates confirmation by the Member.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, పెద్దలు చిరంజీవి గారు పదేపదే హౌస్ కమిటీ అంటున్నారు. ఒకటే చెబుతున్నాను. శాసనసభ కంపోజిషన్ ఎలా ఉంటుందంటే – సభలో రూలింగ్ పార్టీ వుంటుంది, అపోజిషన్ పార్టీ ఉంటుంది. ఎవరి పాత్ర వారు నిర్వహించాలి. కాని అపోజిషన్ వాళ్లు మేమే రూలింగ్ పార్టీగా కూర్చుంటాం, మేమే జడ్జిమెంట్స్ ఇస్తాం, మేము ఏది చేయాలంటే అది చేయాలి అని అడగడం సాంప్రదాయం కాదు. శాసనసభలో ఎన్నో ఏళ్ల చరిత్ర చూడండి. ఏవైనా అంశాలను అపోజిషన్ రెయిజ్ చేయవచ్చు, గవర్నమెంటు కన్‌సెంట్ వుంటే అంగీకరించవచ్చు . లేనపుడు వాళ్లు అర్థం చేసుకోవాలి. మరొక రూపంలో రావాలి.

MR. SPEAKER : Finance Minister garu, let us get into the subject.

శ్రీ కె. రోశయ్య : Sir, with your permission, వారి పట్ల వున్న గౌరవంతో చెబుతున్నాను. దయచేసి చూడండి. ఉదయం 8.30 నుంచి ఇప్పటి వరకు we have wasted four hours' time and Public money ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగం అయివుంటుంది? అందువల్ల గవర్నమెంటు అన్ని కోణాల నుంచి విచారించి , ఆలోచించి అక్కర్లేదని చెప్పాం . అంతేగాకుండా నేనొక మాట కూడా చెప్పాను. హౌస్ కమిటీ వేస్తే దానికి ఛైర్మన్‌గా కాంగ్రెస్ పార్టీకి చెందిన వ్యక్తే వుంటాడు, కమిటీలో మెజారిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ వాళ్లే వుంటారు, అప్పుడు ఇదేమి హౌస్ కమిటీ అని వాళ్లే అంటారు. తర్వాత ఇంకొకటి వేయమంటారు. పోయిన సారి ప్రతిపక్షాల వాళ్లు వెళతామంటే గవర్నమెంటు దానికి అంగీకరించి వెళ్లి చూసి రమ్మని చెప్పడం జరిగింది. ఒక్క నాగం జనార్ధన్‌రెడ్డిగారు తప్ప మిగతా వాళ్లందరూ కూడా అక్కడేమీ ఇర్రెగ్యులారిటీస్ లేవని చెప్పారు. నోముల నర్సింహయ్య, కిషన్‌రెడ్డి, చాడ వెంకటరెడ్డి, విజయరామారావు వీళ్లందరూ కూడా జనార్ధన్‌రెడ్డిగారి పద్ధతి, వ్యవహారం బాగాలేదని అన్నారు.

మిస్టర్ స్పీకర్ : రెండు ఇన్సిడెంట్స్ కోట్ చేస్తున్నాను. స్కాలర్‌షిప్స్ విషయం మేము రెయిజ్ చేసిన టైముకు అది అప్పటికి కోర్టులో లేదు. I was a Member then, మేము రెయిజ్ చేసిన తర్వాతే హౌస్ కమిటీ వేశారు. I wanted to rectify that because I spoke on that issue. It was an issue raised under Rule 304 given by the then Ruling Party. మేము ఇక్కడ రెయిజ్ చేసిన తర్వాతే అది కోర్టుకెళ్లింది. In the Eleru land scam, a Judicial Commission was appointed and a Judge was appointed to go into that. Anyhow, that is not the matter now. Let us go into the subject.

## 2009-2010 సంవత్సరానికి ఆదాయ – వ్యయ పట్టిక (బడ్జెటు) చర్చ పై ఆర్థిక శాఖా మంత్రిగారి జవాబు (కొనసాగింపు)

శ్రీ కె. రోశయ్య : సార్, హెల్త్ సెక్టారుకు ఈ ప్రభుత్వం చాలా ప్రాధాన్యతనిస్తోంది. గౌరవ సభ్యులు చాలా మంది మాట్లాడుతూ, మనం రూ. 1069 కోట్లు ఖర్చు పెట్టినపుడు, అదే గవర్నమెంటు హాస్పిటల్స్‌లో ఖర్చు చేసి వున్నట్లయితే అక్కడ సౌకర్యాలు మెరుగై ఇంకా ఎక్కువ ప్రజలకు సేవ చేయడానికి వీలు వుండేది కదా అనే సూచనలు చేశారు. ఆసూచనలను మనసులో పెట్టుకుని గవర్నమెంటు హాస్పిటల్స్‌లో కూడా రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద క్వాలిఫై అయిన డాక్టర్స్, ఎక్విప్‌మెంట్‌ను ప్యానల్‌లో పెట్టి, ప్రైవేటు హాస్పిటల్స్‌కు ఎలా అయితే

బిల్స్ పే చేస్తున్నామో అలాగే గవర్నమెంటు హాస్పిటల్స్ విషయంలో కూడా చేస్తున్నాం. ఈ రోగాలున్న వారందరికీ ఫ్రీ ట్రీట్‌మెంటు అనలేదు. మామూలుగా ఫిక్స్‌డ్ రేట్స్ ఏవైతే వున్నాయో అవే రేట్లు గవర్నమెంటు హాస్పిటల్స్‌కు ఇస్తే అక్కడవున్న డాక్టర్స్ గానీ, నర్సులు గానీ కొంత ఇన్సెంటివ్స్ తీసుకుని మిగిలినది హాస్పిటల్ డెవలప్‌మెంటు, ఎక్విప్‌మెంటు కోసం ఖర్చు పెట్టే సౌకర్యం కల్పిస్తూ జాగ్రత్త తీసుకుంటామనే మాట మనవి చేస్తున్నాను. ఈ సందర్భంలో మరొక మాట కూడా చెప్పాలి. 2004 లో రాజశేఖర్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, బహుశా నాలుగైదు మాసాల తర్వాత అనుకుంటాను, చిన్న పిల్లలందరూ కూడా ఒక చోట చేరారు. అప్పట్లో మందకృష్ణ మాదిగ, కిషన్‌రెడ్డిగారు ప్రముఖ పాత్ర వహించారు. ఆ పిల్లలందరూ గుండెజబ్బు వున్నవారే. వీళ్లకు ఆదరణ లేదు, సౌకర్యం లేకుండా వుందని చెబితే, ముఖ్యమంత్రిగారు పెద్ద మనసుతో స్పందించి 8800 మంది చిన్న పిల్లలకు ప్రభుత్వ ఖర్చుతో ప్రత్యేకమైన ట్రీట్‌మెంటున్న హాస్పిటల్స్‌లో సర్జరీ చేయించిన ప్రభుత్వం ఈ రాష్ట్ర ప్రభుత్వం . ఎందుకు ఈ విషయం మనవి చేస్తున్నానంటే, ఆరోగ్యానికి, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని దేశం మొత్తం కూడా ఆలోచిస్తున్న తరుణమిది. ప్రధానమైనదేమంటే ఆరోగ్యశ్రీ లో అక్రమాలు వున్నాయని అన్నారు. దానికి మిత్రులు చంద్రశేఖర్ రెడ్డిగారు నాలుగు కేసులు తీసుకొచ్చారు. ఒకటి – ఎల్లమ్మ అనే మహిళకు ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌లో ట్రీట్‌మెంటు జరిగిందని, ఆమెకు వైట్ రేషన్ కార్డు వరంగల్‌లో వుంది. Case - Neurosurgery, Date of Pre-authorization approved – 12-3-2009, date of surgery 13-3-2009, date of discharge 27-3-2009. ఇందులో యాక్చువల్‌గా ఎలిగేషన్ ఏమంటే – సియం గారు పేషంట్‌కు ఉత్తరం రాస్తే అది ఎల్లమ్మకు బదులు నీలమ్మ అనే మహిళకు డెలివరీ కావడం జరిగింది. దాన్ని పట్టుకుని నీలమ్మకు అసలు వైద్యమే జరగలేదని పత్రికలలో రాస్తే .. ఓ.కె. పత్రికలలో వచ్చిన సమాచారమంతా తోసిపారేయమని చెప్పడం లేదు. దాన్ని దగ్గర పెట్టుకుని వెరిఫికేషన్ చేసుకుని అది వాస్తవమా కాదా నిర్ధారించుకుని ఆరోపణ చేస్తే సబబుగా వుంటుంది. సభలో వున్నటువంటి కిషన్‌రెడ్డిగారికి, చిరంజీవి గారికి, జయప్రకాశ్ నారాయణగారికి దీన్ని పంపిస్తున్నాను. చేసినటువంటి ఎలిగేషన్స్ అన్నీ కూడా పొరపాటున ఒక అడ్రస్‌కు కు బదులుగా మరొక చోటికి వెళ్లినవి, ఎల్లమ్మకు బదులు నీలమ్మకు డెలివరీ అయిన లెటర్స్ లాంటివే. రెండు – అబ్దుల్ రషీద్ . ఇది genuine claim. Person of same name ఆ ఊరిలో వుంటే అతనికి డెలివరీ చేశారు సియం గారి లెటర్ . అదే పేరుతో మరొకరు ఆ ఊరిలో వున్నపుడు పొరపాటు జరిగితే వెరిఫై చేసుకోవాలి. మూడు – ఉప్పరి లక్ష్మి . Here, again, Chief Minister's letter was wrongly delivered by the postman to another person of same name. 4) Sattaiah – Based on an enquiry, Trust stopped all payments to the hospital from 18-6-2009.
మ.12.40

సర్ ఇది క్లెయిమ్ జెనియన్. పే చేశారు కాని డబ్బు లేదు. ఎక్స్‌ట్రా వసూలు చేశారని తెలిసింది తరువాత. వారిని బ్లాక్‌లిస్టులో పెట్టడం జరిగింది.

5.పకీరమ్మ క్లెయిమ్ అసలు డబ్బు ఇవ్వలేదు. Patient left against medical advice and the hospital updated discharge in the website. Patient's son gave a letter that even blood transfusion was done in the hospital and they have left the hospital against advice. ఇలా జరిగిందే తప్ప, తప్పు లేదు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ క్రింద 17వ తేదిన 114 మంది పేషెంట్సు అప్రిషియేట్ చేస్తూ లెటర్సు వ్రాశారు. ఎక్కడికి వెళ్లినా ఇది సక్సెస్‌ఫుల్‌గా ఉందని అంటున్నారు. పాపం ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి ఇటువంటి

ప్రోగ్రామ్ వల్ల శాటిస్‌ఫాక్షన్ రేటు పెరిగితే వారికి కష్టం కాబట్టి వారు ఆవేదనతో ఆరోపణలు చేస్తున్నారు. ఆరోపణలు సహేతుకంగా ఉండాలి. ప్రాపర్ వెరిఫికేషన్ చేసుకుంటే వారి గౌరవం పెరుగుతుంది. అలా కాకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం మంచిపద్ధతి కాదు.

పవర్ గురించి మాట్లాడారు. ఈ రాష్ట్రంలో ప్రజెంట్ ఇన్‌స్టాల్డ్ కెపాసిటీ యాజ్ ఆన్ ఆగస్టు ఒకటి నాటికి 13936 మెగావాట్స్, ఎపి జెన్‌కో ద్వారా 7588 మెగావాట్స్ అంటే 54 శాతం, ఐపిపిఎస్ ప్రయివేటు వారి ద్వారా 2337 మెగావాట్స్ అంటే 17 శాతం, షేర్ ఫ్రమ్ సెంట్రల్ జనరేటింగ్ స్టేషన్స్ ద్వారా 2963 మెగావాట్స్ అంటే 21 శాతం, జాయింట్ సెక్టార్‌లో 272 మెగావాట్స్, నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ సోర్స్ అంటే బయోగ్యాస్ మొదలైన వాటి ద్వారా 776 మెగావాట్స్ అంటే 6 శాతం, దీనిలో థర్మల్ కెపాసిటీ 67శాతం, హైడల్‌కు 27 శాతం, నాన్‌కన్వెన్షనల్ 6 శాతం ఉంది. ఈ రాష్ట్రంలో పవర్ జనరేషన్ కోసం దీర్ఘకాలికమైన ఆలోచన చేసుకోవాలి. తమకు తెలుసు. ఇదివరకు కేంద్రప్రభుత్వం దగ్గర గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా వద్ద నుండి ప్రయివేట్ డెవలపర్స్ నలుగురు కాండక్ట్ సర్టిఫికెట్‌తో ఉత్తరం తీసుకువచ్చారు. దానిలో గ్యారంటీ లేదు. అంతకుముందు థర్మల్ స్టేషన్సుకు కోల్ కావాలంటే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కోల్ మినిస్ట్రీ ద్వారా ఫలానా మైన్ నుండి ఇవ్వాలని అలాట్ చేస్తారు. దానిలో కండిషన్సు ఉంటాయి. ఆ మైన్ ఇన్‌టైమ్‌లో కోల్ ఇవ్వలేకపోతే వారు పెనాల్టీ కట్టాలి. ఒకవేళ కోల్ ఇస్తే కూడా పవర్ స్టేషన్సులో వాళ్లు డెలివరీ తీసుకోలేకపోతే వారు పెనాల్టీ కట్టాలి. గ్యాస్‌కోసం ప్రయత్నం చేసిన తొలి రోజులలో ఆలోచన లేకుండా పవర్ ప్రాజెక్టు అగ్రిమెంట్సులో కండిషన్ తొలగించి కేవలం కాండక్ట్ సర్టిఫికెట్‌లాంటి కాగితం తీసుకొని నాలుగు పవర్ ప్రాజెక్ట్స్ అగ్రిమెంట్సు చేసుకోవడం జరిగింది. దాని వల్ల వారి టర్మ్ అయిపోయే నాటికి గ్యాస్ ఎక్కడా రాలేదు. గ్యాస్ దొరకక పోయినా టెస్ట్ చేసి డిక్లేర్ చేస్తే రాష్ట్రం సంవత్సరానికి రు.1200కోట్లు ఒక్క యూనిట్ పవర్ తీసుకోకుండా చెల్లించవలసిన దుర్గతిలో పడేవాళ్లము. రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ పరిస్థితిని చూసి పవర్ డెవలపర్స్‌తో చాలాసార్లు మాట్లాడి ఒక క్యాబినెట్ సబ్ కమిటీ వేసి చాలా ఎఫర్ట్ చేసిన తరువాత వారిలో ఒకరిని సహకరించడానికి ముందుకు తీసుకువచ్చాము. అటు తరువాత మిగతా ముగ్గురు ముందుకు రావడం జరిగింది. అందువల్ల గ్యాస్ వచ్చేవరకు మెల్లగా చర్చలు చేసి డిక్లరేషన్ ఇవ్వకుండా జనరేషన్ లేకపోయినా డీమ్డ్ జనరేషన్ కింద డబ్బు కట్టే పరిస్థితి నుండి తప్పించుకోగలిగాము. ఇప్పుడు వీరందరికీ వస్తుంది. అప్పట్లోనే థర్మల్ పవర్ స్టేషన్సు గురించి ఆలోచన చేయలేదు. జెన్‌కో అనే సంస్థను పెట్టుకున్నాము. అంతకుముందు నుండి కూడా పని చేస్తుంది. ఆ సంస్థ ద్వారా ఏ ప్రాజెక్ట్ టేకప్ చేస్తున్నామో , టైమ్ షెడ్యూల్‌కు ఖచ్చితంగా జనరేషన్‌కు వస్తున్నారు. కోల్ సప్లైస్ ఉంటాయి. లింకేజ్ ఉన్నందువల్ల ఇబ్బంది లేదు. మనకు ఆ రకమైన కోల్ బేస్డ్ థర్మల్ స్టేషన్సు జెన్‌కో ద్వారా ఉండే వాటిని లాస్ట్ 9 సంవత్సరాల పీరియడ్‌లో అసలు జెన్‌కోకు తలుపు తాళం వేశారు, మీకు పని లేదు. మీరు కూర్చోండి. అంటే అప్పుడున్నటువంటి విటిపిఎస్, కెటిపిఎస్‌కు పని లేదు. మీరు కొత్తగా ఏదీ టేకప్ చేయవద్దని, ఒక ప్రాజెక్ట్ కూడా ఇవ్వలేదు. ఈప్రభుత్వం వచ్చిన తరువాత జెన్‌కోను పునరుద్ధరించి దానిని బాగా వైటలైజ్ చేసి దానికి కావలసిన ప్రాజెక్టు ఇచ్చి జెన్‌కో ద్వారా మాత్రమే పురోగతి సాధించగలుగుతాము. అది డిపెండబుల్ సోర్సు అవుతుంది. ప్రయివేటు పవర్ పర్చేజర్స్ కాని గ్యాస్ కాని మరొకటి కాని తరువాత ముందు జెన్‌కోకు థర్మల్ స్టేషన్స్ అప్పగించాలని ప్రభుత్వం చర్య తీసుకుంటే as on 1.4.2004 total generation 6551 MW and as on 1.8.2009 1037 MW. అదనంగా కలిపి జనరేషన్ వెంట్ అప్ టూ 7588 మెగావాట్స్. దీనిలో థర్మల్ జెన్‌కో ప్రాజెక్ట్స్ నేను చెప్పింది. దానిలో బ్రేకప్ చేస్తే థర్మల్ పవర్ 2963 1.4.న , 1.8.న 3883 మెగావాట్స్ అంటే 920 మెగావాట్స్ థర్మల్ పవర్ ఇంక్రీజ్ అయింది. అలాగ్ హైడల్ పవర్ ఒరిజినల్‌గా 2004లో 3586 మెగావాట్స్ ఉంటే 1.8.2009కి 3703

మెగావాట్స్ అంటే 117 మెగావాట్స్ కలుపుకోగలిగాము. జెన్‌కో జనరేషన్‌కు మామూలుగా చూస్తే 2009కి ...........

(అంతరాయం)

జెన్‌కో జనరేషన్ మిలియన్ యూనిట్సులో ఉంటుంది. కాస్ట్ ఆఫ్ జనరేషన్ జెన్‌కో ద్వారా 109 పైసలు పడుతుంది. ఒక రకంగా చీపెస్ట్. జెన్‌కో పవర్ స్టేషన్సు నెంబర్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్సు ఇదివరలోవి కాకుండా నెంబర్ ఆఫ్ పవర్ ప్రాజెక్ట్సును కంటెప్లేట్ చేసి మనం ప్రగతి సాధించాలి. విద్యుత్‌ను అధికంగా ఉత్పత్తి చేయాలని ప్రయత్నం చేస్తున్నాము. మొత్తం కెపాసిటీ అడిషన్ 1999 నుండి 2004 వరకు 1169 మెగావాట్స్ దయచేసి కిషన్ రెడ్డి వినాలి. 1999 నుండి 2004 వరకు ఐదు సంవత్సరాలలో కెపాసిటీ అడిషన్ 1169 మెగావాట్స్ . దీనిలో కాంగ్రెసు ప్రభుత్వం ఏనాడో మొదలు పెట్టిన శ్రీశైలం పవర్‌హౌస్ 900 మెగావాట్స్ అంటే పని పూర్తి అయింది, కొబ్బరికాయ కొట్టి రిబ్బన్ కట్ చేయడానికి వారికి అవకాశం వచ్చింది. అది మా జెనరేషన్‌లోనే జరిగింది కాబట్టి మా ఖాతాలో వ్రాయమన్నారు. కొత్తగూడెం స్టేజ్-5లో 250 మెగావాట్స్ , సింగూరు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్‌లో 15 మెగావాట్స్, మినీ హైడల్‌కు నాలుగు మెగావాట్స్ మొత్తం 1169 మెగావాట్స్. ఇది గతంలో జరిగింది. ఇప్పుడు మేము నెంబర్ ఆఫ్ ప్రాజెక్ట్స్ జెన్‌కో ద్వారా చేపట్టాము. అది 2014 వరకు మాకు ప్రోగ్రామ్ ఉన్నది. అప్పటి వరకు ఇయర్ ఆఫ్టర్ ఇయర్ కెపాసిటీ అడిషన్ చేసుకుంటూ పోవాలి.

మ 12.50

అధ్యక్షా, తమరికి తెలుసు, కాంగ్రెస్ పార్టీ 2004 ఎన్నికలకు ముందు 7 గంటలు విద్యుత్ రైతాంగానికి ఉచితంగా ఇస్తామని రాజశేఖర రెడ్డి గారు ఒక హామీని ఇచ్చారు, ఆ హామీని అమలుచేయడం కోసం వారు ప్రమాణ స్వీకారం చేసిన రోజున ప్రారంభించడం కూడా నేను గుర్తుచేస్తున్నాను. అయితే మొన్న మరొక రెండు గంటలు ఇస్తామనే మాట కూడా చెప్పారు. ఆ రెండు గంటలు ఇవ్వడం అనేది కొంత ప్రయత్నం జరిగినా కూడా ఇంకా ప్రారంభించలేదు. కొంత కెపాసిటీ అడిషన్‌గా వస్తే తప్ప కష్టం అయ్యేట్లుగా కనబడుతుంది, ఎందుకంటే డిమాండ్ బాగా పెరిగింది. దురదృష్టవశాత్తూ వర్షాలు పడలేదు. కనుక అండర్ గ్రౌండ్ వాటర్‌ను పైకి తీసుకువచ్చే దానికి ఎక్కువగా పంపులు పనిచేస్తున్నాయి. అనూహ్యమైనటువంటి రీతిలో డిమాండ్ బాగా పెరిగింది. డిమాండ్ పెరిగిన సందర్భంలో ఈ రెండు గంటలు అడిషనల్‌గా ఇవ్వడమనేది కొంచెం ఇబ్బందికరంగా వుంది. త్వరలోనే దానిని కూడా, చెప్పినటువంటి మాటను పూర్తి చేయడం కోసం తప్పకుండా ప్రయత్నం చేస్తామనే మాటను మనవి చేస్తున్నాను. రాబోయే నాలుగు సంవత్సరాలలో 6,128 మెగావాట్స్ శక్తి కలిగినటువంటి పవర్ స్టేషన్‌లు మనం పెట్టుకోవాలని అనుకుంటున్నాము. పోచంపాడు హెచ్ఇపి యూనిట్‌కి 9 మెగావాట్స్, కాకతీయ టిపిపి స్టేజ్‌కి 500 మెగావాట్స్, ప్రియదర్శిని-జూరాల హెచ్ఇపి రెండు యూనిట్ 78 మెగావాట్స్ ఇవి 2009-10 నుండి ప్రారంభిస్తాయని, ఇప్పుడు పనులు జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. 2010 మార్చి నాటికి ఇవి పూర్తయ్యి 587 మెగావాట్స్ పవర్ మన గ్రిడ్‌కు అదనంగా కలుస్తుందని అనుకుంటున్నాము. అలాగే 2010-11కు సంబంధించినంతవరకూ ప్రియదర్శిని-జూరాల హెచ్ఇపి-1 యూనిట్ 39 మెగావాట్స్, రాయలసీమ టిపిపి యూనిట్-5 210 మెగావాట్స్, కొత్తగూడెం టిపియస్ స్టేజ్-6 500 మెగావాట్స్, నాగార్జునసాగర్ టేల్ పాండ్ డ్యాంలో 25 మెగావాట్స్, పులిచింతల హెచ్ఇపి స్టేషన్‌లో 30 మెగావాట్స్ ఇవన్నీ కలిపితే 804 మెగావాట్స్. అలాగే 2011-12 సంవత్సరానికి నాగార్జున సాగర్ టేల్ పాండ్ డ్యాం మరొకటి 25, పులిచింతల హైడల్ పవర్ స్టేషన్‌ది 3 యూనిట్‌లు 90, లోయర్ జూరాల

120, మొత్తం ఇది 235. ఇలాగా లెక్క వేస్తే అన్నీ కూడా కలిపితే రాబోయే నాలుగేళ్లలో 6,128 మెగావాట్స్ పవర్‌ను మన జెన్‌కో ద్వారా మనం జనరేట్ చేసుకుంటే మనం సేఫ్టీలో వుంటాము, మనం ఇబ్బందుల పాలు కాకుండా వుంటాము. అంతేకాకుండా వీళ్లు షెడ్యూల్డ్ టైంలో పూర్తి చేయగలుగుతారు. AP GENCO has earned a good name. మనకు సపోర్టు ఇచ్చే దానికి కావలసినంతమంది ఫైనాన్షియర్స్ నేషనల్-వైడ్‌గా, ఇంటర్నేషనల్‌గా వున్నారు. అందువల్ల ఈ రకమైనటువంటి ప్రయత్నం చేస్తున్నాము. గ్యాస్ గురించి కూడా మనం ఈ సందర్భంగా మాట్లాడుకోవలసిన అవసరం వుంది. బయట కూడా కొన్ని టి.వి. ఛానల్స్‌లో ప్రత్యేకంగా ఆంధ్ర ప్రదేశ్‌కి రావలసిన గ్యాస్ రాకుండా బయటకు వెళుతూ వుంటే మీరు చూస్తున్నారని, లేకపోతే మనం ఒక ప్రజా ఉద్యమం ద్వారా కేంద్ర ప్రభుత్వం ద్వారా వత్తిడి తెచ్చి గ్యాస్‌ని సాధించాలని అంటున్నారు. వారి సలహాలను కూడా మనసులో పెట్టుకుంటాము. ఇప్పటి వరకూ జరిగిన ప్రయత్నాలు వివరిస్తాను. ఇదివరలో 4 గ్యాస్ ఆధారిత పవర్ ప్రాజెక్టులకు గ్యాస్ లింకేజ్ సవ్యమైనటువంటి రీతిలో గ్యారంటీ లేకుండా మొదలుపెట్టి దానికి పడ్డ ఇబ్బంది ఇప్పుడే చెప్పాను. ఆ నాలుగింటికి కూడా రాజశేఖర రెడ్డి గారి ప్రత్యేకమైనటువంటి కృషి ద్వారా ప్రైం మినిష్టరు మన్మోహన్ సింగ్ గారితో కానివ్వండి, ఇప్పుడు పవర్‌లో వున్నటువంటి పవర్ మినిష్టరు అయినటువంటి షిండే గారు వీరందరితో కూడా చివరకు UPA ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ గారితో కూడా పలు సందర్భాలలో మాట్లాడి 4 యూనిట్స్ వున్నాయి, అవి గ్యాస్ ఆధారితమైనవి, మాకు పవర్ షార్టేజ్ వుందని చెప్పిన తరువాత ఆ నాలుగు యూనిట్స్ ఇవ్వడం జరిగింది. అంటే మనకు ఇప్పుడు 2,770 మెగావాట్స్ పవర్ జనరేషన్ గ్యాస్‌తో నడుస్తున్నాయి, వాటికి కావలసినటువంటి We are getting 100% requirement for our gas based projects.

అధ్యక్షా, ఆర్టికల్ 297 ప్రకారంగా భారత రాజ్యాంగములో మామూలుగా ఆఫ్ షోర్‌లో వున్నటువంటివి అన్నీ కూడా గ్యాస్ కానివ్వండి, పెట్రోలు కానివ్వండి, ఇంకొకటి కానివ్వండి ఈ నిక్షేపాలు రాజ్యాంగంలోని 297వ నిబంధన ప్రకారంగా కేంద్ర ప్రభుత్వం పరిధిలో వుంటాయి. అవి మనకు దగ్గరలో వుండి ఆన్ షోర్‌లో వుంటే మనకు వస్తుంది. మనకు ఆఫ్-షోర్ కూడా ఆంధ్ర ప్రాంతానికి ఆనుకొని వున్నటువంటి సముద్ర తీరంలో వుంది కాబట్టి దానిలో మనకు రాయల్టీ ఇవ్వాలి. మీ హక్కులు, రాజ్యాంగం మార్చమని అడగలేదు. ఇప్పుడు గుజరాత్‌కు వున్నాయి, లేకపోతే మహారాష్ట్రకు వున్నాయి. ఆఫ్-షోర్‌లో డ్రిల్లింగ్ అయినటువంటివి అన్నీ for instance తీసుకుంటే ఆ గ్యాస్ అంతా అనేక రాష్ట్రాలకు పంపిణీ అవుతుంది గానీ బాంబే హై కు దగ్గరలో వుంది కాబట్టి అదంతా మహారాష్ట్రకు ఇవ్వడం లేదు. అలాగే గుజరాత్‌లో. So, same principle మనకు కూడా. మనం రాజ్యాంగాన్ని violate చేసి ఉద్యమాలు చేయడం కానీ, పోరాటాలు చేయడం గానీ అభిలషణీయం కాదు. కానీ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో, పట్టుదలతో కృషి చేస్తుంది. అందుకే కొంత కాలంగా మూతపడి వున్న పవర్ ప్రాజెక్ట్స్‌కు కూడా మనం గ్యాస్ తీసుకురాగలిగాము. అలాగే అక్కడ Government of Indiaలో ఒక Empowered Committee of Ministers వేశారు. వారి దగ్గరికి కూడా వెళ్లి చెప్పారు. Sir, the EGOM on Natural Gas at their meeting held on 28-5-2008 decided that first supplies of natural gas from KG Basin should go to meeting requirements of natural gas of existing stranded Power and Fertilizer Projects and balance, if any, should be allocated to city gas distribution and new power and fertilizer projects. ఇది 2008 మే, 28న. అంతేగాకుండా ఈ మధ్య కాలంలో కూడా మరలా మనం వెళ్లి అడిగినప్పుడు మనకు సుముఖమైన సమాధానం ఇచ్చారు. మీకు రాబోయేటటువంటి ఫెర్టిలైజర్ యూనిట్స్ గానీ, గ్యాస్ బేస్డ్ థర్మల్ పవర్ స్టేషన్స్ వస్తే మీ రిక్వైర్‌మెంట్ చేస్తామని అన్నారు. ఇది కాకుండా మన ముఖ్యమంత్రి గారికి ఒక పెద్ద సాహసమైనటువంటి ఆలోచన అంటే ఈ గ్యాస్‌ను రాష్ట్రంలో డొమెస్టిక్ పర్పసెస్‌కు కూడా పైప్ లైన్స్ ద్వారా ప్రముఖమైనటువంటి సిటీలు అయిన హైదరాబాద్, విజయవాడ, ఈ గ్యాస్ లైన్ వెళ్లేటటువంటి దారిలో పెద్ద పెద్ద సిటీలకు అన్నిటికీ

కూడా మనం వాటర్ ఎలా అయితే పైపుల గుండా వస్తుందో, వైర్ల ద్వారా కరెంటు వస్తుందో అలాగే గ్యాస్‌ను కూడా డొమెస్టిక్ సప్లయ్ కూడా పైప్ లైన్స్ ద్వారా ఇవ్వాలనే ఆలోచన వుంది. అయితే మనం ఇంటర్నల్‌గా పైప్ లైన్ వేసుకోడానికి చాలా పెట్టుబడి కావాలి. సరైనటువంటి అంచనాలు నాకు తెలియదు కానీ సుమారుగా ఒక అనుభవం కలిగిన వారు చెప్పిందేమంటే lanes, by-lanes అన్నీ కూడా కలిపితే atleast it will come to 5,000 crores అనే మాట చెబుతున్నారు. అయితే గ్యాస్ మనం ఎప్పుడు అడగగలుగుతామంటే మనం కూడా పైప్ లైన్స్‌కి సిద్ధమవుతూ ఒక ప్రణాళిక పెట్టుకొని మనం అడిగితే తప్పనిసరిగా రిలయన్స్ కానివ్వండి, మరొకటి కానివ్వండి, ప్రైవేటు గ్యాస్ డెవలపర్స్ కానీ కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలకు లోబడి ఇవ్వవలసిందే తప్ప, అలాగే ధర కూడా కేంద్ర ప్రభుత్వ పరిధిలో వున్న కమిటీ నిర్ణయం మేరకు ధర వుంటుంది గానీ ఈ ప్రైవేటు డెవలపర్స్ వాళ్ల ఇష్టానికి దోచుకొనే దానికి గానీ, వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా లాభాల ఆపేక్షతో ఇబ్బంది పెట్టే దానికి గానీ ఆస్కారం లేకుండా ఈ విధానం వుంటుంది. అందువల్ల మనకు సంబంధించినంత వరకూ ఉదాహరణకు రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ వారిని చూస్తే they started supplying gas from the first week of April, 2009 beginning with 5 MM SC MD. As on 1-8-2009, their production has reached 31 MM SC MD. Out of this, the Reliance Industries Limited is supplying 10 MMSCMD of gas to projects in Andhra Pradesh. 5 MM SC MD of gas to projects in Maharashtra; 7 MMSCMD for projects on the HBJ pipleline and 8 MMSCMD for projects in Gujarat. ఇది కరెక్ట్ అవునో, లేదో నాకు తెలియదు. Measurement of Gasలో అంటే వాళ్లకు జనరేషన్ బాగా పెరుగుతుంది, పెరుగుతున్నటువంటి జనరేషన్‌లో ముందు మన రాష్ట్రానికి సంబంధించినంతవరకూ మనం మొదటి నుండీ గట్టిగా పట్టుదలతో వున్నాము. పైప్‌లైన్ అంతా మా రాష్ట్రం ద్వారా వెళుతుంది, మాకు అసలు మామూలుగా సముద్ర గర్భంలో నుండి తీసే గ్యాస్ మొదట ల్యాండ్ అయ్యేది మన రాష్ట్రంలో, మన సైట్‌లో. అందువల్ల మనకు మోరల్‌గా కూడా అడిగే హక్కు వున్నది, అలాగే అడుగుతున్నాము అనే మాట కూడా చెబుతున్నాను. APGENCO has already initiated steps for promotion of 2100 MW of Gas Based Power Projects in Karimnagar District. నిన్న బహుశా ఆ హౌస్‌లో కూడా ఒక ప్రశ్నకు సమాధానం కూడా చెప్పాను. గ్యాస్ వస్తే అక్కడ వాటర్ వుండదు కాబట్టి ల్యాండ్ ఎక్విజిషన్ మిగిలిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా కూడా సిద్ధముగా వుంది. 2,100 మెగావాట్స్ విద్యుత్ ఉత్పాదనకు గ్యాస్ కనుక మనం ఇస్తే దానిని ప్రారంభించే దానికి అవకాశం వస్తుంది, పనులన్నీ కూడా వేగవంతముగా అవుతాయి.

మ.1.00

అలాగే గవర్నమెంట్‌ని మనం అడుగుతున్నది ఏమిటంటే, మనకి ఇచ్చిన తరువాతే ఎవరికైనా ఇవ్వమన్నాము, ఒకటి. రెండవది, ఇంకా మనం ఒక నిర్ణయానికి రాలేదు. వివిధ స్థాయిలలో చర్చలు జరుగుతున్నాయి. గుజరాత్‌లో ఉన్నటువంటి ప్రభుత్వం గతంలోనే ఒక కార్పొరేషన్‌ని పెట్టి అక్కడి బిడ్స్‌లోనే కాకుండా మన దగ్గరకు వచ్చి బిడ్స్‌లో పార్టిసిపేట్ చేసి సక్సెస్ అయ్యారు. ఆనాడున్నటువంటి ప్రభుత్వం, ప్రభుత్వంలో పాలకులుగా ఉన్నటువంటి పెద్దలు గుజరాత్ నుండి వచ్చి బిడ్స్‌లో పార్టిసిపేట్ చేస్తున్నారు, మన సంగతి ఏమిటి? మన భవిష్యత్ అవసరాలు ఏమిటి, వారికి ఎందుకు ఆలోచన రాలేదు అని అనుకున్నారు. నేను వారిని తప్పుపట్టడం లేదు. వారు రియలైజ్ అయితే మంచిది. గుజరాత్ నుండి ఇక్కడికి వచ్చారు. మనకు రిక్వైర్‌మెంట్స్ ఉన్నాయి కదా, మనం ఎందుకు ప్రయత్నం చేయకూడదనే ఆలోచన రాలేదు. గుజరాత్ చీఫ్ మినిస్టర్ హెచ్.పి.ఎన్.మోడీ కరీంనగర్ వచ్చినప్పుడు ఒక మాట అన్నారు. మేము గుజరాత్ నుండి వచ్చి ఇక్కడ బిడ్‌లో పార్టీసిపేట్ చేశాము, ఇక్కడున్నటువంటి ప్రభుత్వం దద్దమ్మ ప్రభుత్వం అందుకని బిడ్ చేపట్టలేకపోయింది. చేతకాని వారు, దద్దమ్మ అని ఏదో మాట అన్నారు. ఆ సర్టిఫికేట్ వారికి వస్తుంది. 2004

సంవత్సరానికి ముందు ఉన్న ప్రభుత్వానికి ఈ సర్టిఫికేట్ వస్తుంది. వారికి ఆ సర్టిఫికేట్ వచ్చిందని నేను సంతోషపడడం లేదు. వారు చొరవ తీసుకుంటే బాగుండేది. వారు కూడా ప్రయోజనకరంగా ప్రవర్తించి ఉంటే, రాష్ట్రానికి నష్టం వచ్చేది కాదు, ఈ జాడ్యం వచ్చేది కాదు.

అధ్యక్షా, గ్యాస్‌కి సంబంధించినంతవరకూ ఈ రాష్ట్రప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తుంది. ఆలస్యం అయ్యింది. ఇప్పుడైనా మనం స్వంతంగా కార్పొరేషన్‌ని పెట్టుకోవాలా లేక ప్రైవేట్ వాళ్లతో కలిపి, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్‌తో కలిపి ఏమైనా చేయడమా అన్న దానిపై థరోగా ఎక్సర్‌సైజ్ చేస్తాము. రాష్ట్ర ప్రయోజనాలు ముఖ్యం. రాష్ట్ర అవసరాలకు కావలసిన గ్యాస్‌ను పొందడానికి చేయవలసిన పనిలో ఏమాత్రం అలసత్వం ఉండదు. దీనిపై ఉద్యమాలు చేపట్టవలసిన అవసరం లేదు. రాష్ట్రప్రభుత్వం పై కేంద్రప్రభుత్వానికి సంపూర్ణ సానుభూతి ఉంది. మన ముఖ్యమంత్రి గారు తరచూ వెళ్లి కేంద్రప్రభుత్వంతో చర్చలు జరపడం, రిటెన్‌గా ఉత్తరాలు రాయడం చేస్తున్నారు. ఇవన్నీ ఫలప్రదం అవుతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈ మధ్యనే వేతన సవరణ సంఘాన్ని వేయడం జరిగింది. ఒక సంవత్సరంలో వారిని రిపోర్ట్ ఇవ్వమని అన్నాము. జనరల్‌గా వేతన సవరణ సంఘం వేసిన తరువాత వాళ్ల టెన్యూర్‌లో అంటే ఒక సంవత్సరంలో రిపోర్ట్ ఇవ్వలేకపోతే, జాప్యం జరుగుతుంటే ఇంటీరియం రిలీఫ్ ఇచ్చేవారు. కొంతకాలం అసలు ఇంటిరీయిం రిలీఫే లేదు. కేంద్రప్రభుత్వంలో ప్రిన్సిపాల్ ఆఫ్ ఇంటీరియం రిలీఫ్ అనేది లేదు. మొట్టమొదట నలభై అయిదు రూపాయలు ఇచ్చేవారు. తరువాత డెబ్బై అయిదు రూపాయలు ఇచ్చారు. తరువాత పర్సెంటేజ్ ఇవ్వడం మొదలుపెట్టారు. ఇంతకు ముందు వేసినటువంటి పి.ఆర్.సి పై రిపోర్ట్ వచ్చే లోపు ఇంటీరియం రిలీఫ్ ను రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలో మేమే ఇచ్చాము. అలాగే మొన్న కూడా పి.ఆర్.సి వేసిన రెండు నెలల తరువాత ప్రభుత్వ ఉద్యోగులందరూ జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో ముఖ్యమంత్రి గారిని కలిసి ఇంటీరియం రిలీఫ్ ఇవ్వాలని అడిగారు. కమిటీ రిపోర్ట్ వచ్చే వరకూ వెయిట్ చేసి ఒక వేళ ఆలస్యం అయితే ఇవ్వగలము కాని ఇప్పుడే ఇంటీరియం రిలీఫ్ ఇచ్చే సాంప్రదాయం లేదని చెప్పాము. కాని, పెరుగుతున్న ధరల దృష్ట్యా సార్, మీరు పెద్ద మనసు చేసుకొని సాయం చేయాలి, ఎక్కడా లేదని అనొద్దు, మీరు కొత్త మార్గాన్ని చూపండి, ఇదే ముందు, ముందు అందరికీ ఉపయోగంగా ఉంటుంది అని అన్నారు. ఆర్థికంగా కొన్ని ఇబ్బందులు, చిక్కులూ ఉన్నప్పటికీ సాహసం చేసి, 22 పర్సెంట్ ఇంటీరియం రిలీఫ్‌ని ఈ ప్రభుత్వం ఇచ్చింది. జె.ఏ.సి నాయకులు ముఖ్యమంత్రి గారితో మాట్లాడినప్పుడు ఆ రోజు నేను కూడా ఆ సమావేశంలో పాల్గొన్నాను. మేము లాగి,లాగితే 17, 18 శాతం ఇస్తారు, ఫరవా లేదని అనుకోవచ్చు, కాని 22 శాతం ఇచ్చారు. మేము ఊహించిన దానికంటే ముఖ్యమంత్రి గారు ఎక్కువ ఇచ్చారని వాళ్లే స్పష్టంగా మీడియా ముందు చెప్పారు. ఇంటీరియం రిలీఫ్ ఇచ్చాము. ఇస్తున్నాము. పి.ఆర్.సి రిపోర్ట్ ఇస్తే, ఆ ఖర్చును భరించడానికి బడ్జెట్‌లో చూపించలేదు అని కొంతమంది సభ్యులు మాట్లాడారు. ఆ జాప్యాన్ని దృష్టిలో పెట్టుకునే ఇంటీరియం రిలీఫ్ ముందే ఇచ్చాము. ప్రభుత్వ ఉద్యోగులను ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వ నాయకులైనటువంటి శ్రీ రాజశేఖర రెడ్డి గారు కుటుంబసభ్యులుగా భావించి, వారి సంక్షేమానికి కావలసిన సౌకర్యం కల్పించి, వారిని అన్ని విధాలా ఆదుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము. వారి బాగే ఈ రాష్ట్ర బాగని అనుకుంటున్నాము. గవర్నమెంట్ ఏ ప్రోగ్రామ్ అయినా చేయాలనుకుంటే, డెలివర్ చేయవలసిన వాళ్లు వారు. వారిని కుటుంబసభ్యులుగా భావించి, వేతన సవరణ సంఘం నివేదిక వచ్చిన తరువాత, బడ్జెట్‌లో లేకపోయినా సరే, మరొక చోట ఎక్కడైనా సర్దుబాటు చేసి, దానిని తప్పనిసరిగా అమలుచేస్తామని చెబుతున్నాము. ప్రభుత్వ

ఉద్యోగులకు ఏ రకమైన సందేహం ఉండవలసిన అవసరం లేదు. వారి తరపున ఎవరూ ఆందోళన పడవలసిన అవసరం లేదని విన్నవించుకుంటున్నాను.

అధ్యక్షా, డిఫరెంట్ డిపార్ట్‌మెంట్స్‌కి కేటాయింపులను సరిగ్గా చేయలేదు, చాలా తక్కువగా చేశారని ఒక మాట అన్నారు. ప్రజల వెల్ఫేర్‌కి సంబంధించినంతవరకూ ఆ కార్యక్రమాలలో మోతాదు ఎక్కడా తగ్గదు, తగ్గబోనివ్వము. ఒక వేళ మేము చూపించిన మెతాదు సరిపోనట్లయితే during the course of the year, to the fullest satisfaction of that particular welfare department, we will provide funds. దానికి అత్యధిక ప్రాధాన్యతను ఇస్తామని మనవిచేస్తున్నాను.

అధ్యక్షా, బి.సి.వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ని తీసుకుంటే, ఊరికే పర్సెంటేజ్ కోసం చెబుతున్నాను. 2000-2001 సంవత్సరంలో 184 కోట్ల రూపాయలు, 2001-02 సంవత్సరానికి సంబంధించి 206 కోట్ల రూపాయలు, 2002-03 సంవత్సరంలో 250 కోట్ల రూపాయలు, 2003-04 సంవత్సరంలో 348 కోట్ల రూపాయలు అంటే ఈ నాలుగేళ్లలో 980 కోట్ల రూపాయలు కేటాయించారన్నమాట. మేము అధికారంలోకి వచ్చిన తరువాత 2004-05 సంవత్సరంలో 238 కోట్ల రూపాయలు, 2005-06 సంవత్సరంలో 327 కోట్ల రూపాయలు, 2006-07 సంవత్సరంలో 414 కోట్ల రూపాయలు, 2007-08 సంవత్సరంలో 496 కోట్ల రూపాయలు, 2008-09 సంవత్సరానికి సంబంధించి అకౌంట్స్ ఇంకా పూర్తి కాలేదు, బడ్జెట్ ఎస్టిమేట్స్‌లో 1489 కోట్ల రూపాయలు, 2009-10 సంవత్సరానికి 1305 కోట్ల రూపాయలు వారి వెల్ఫేర్ కోసం కేటాయించడం జరిగింది. గతంలో నాలుగేళ్లకి కలిపి 988 కోట్ల రూపాయలు కేటాయిస్తే, ఈ అయిదేళ్లవి కలిపి 4269 కోట్ల రూపాయలు అవుతుంది.

అదే విధంగా సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌ని తీసుకుంటే, ఆ పీరియెడ్‌లో 244 కోట్ల రూపాయలు కేటాయిస్తే మేము 7365 కోట్ల రూపాయలు కేటాయించాము. 2009-10 బడ్జెట్ ఎస్టిమేట్స్‌తో కలిపి చెబుతున్నాను.

అదే విధంగా ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి ఆ నాలుగేళ్లలో 1267 కోట్ల రూపాయలు కేటాయిస్తే మేము ఇప్పటివరకూ కలిపి 3789 కోట్ల రూపాయలు కేటాయించాము. మైనారిటీ వెల్ఫేర్‌కి సంబంధించి నాలుగు సంవత్సరాలలో 151 కోట్ల రూపాయలు కేటాయిస్తే మేము వచ్చిన తరువాత 681 కోట్ల రూపాయలకి పెంచాము. ఉమెన్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి నాలుగు సంవత్సరాలలో 199 కోట్ల రూపాయలు,248 కోట్ల రూపాయలు,358 కోట్ల రూపాయలు,441 కోట్ల రూపాయలు అంటే మొత్తం 1246 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మేము వచ్చిన తరువాత ఇప్పటివరకూ 5207 కోట్ల రూపాయలు కేటాయించాము. మొత్తం వెల్ఫేర్ స్కీమ్స్‌కి వారి నాలుగేళ్ల కాలంలో 6096 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మేము ఇప్పటివరకూ 21,233 కోట్ల రూపాయలు కేటాయించాము. వారి కేటాయింపులకు, మా కేటాయింపులకు సంబంధం లేదు. హస్తిమశకాంతరం అంత తేడా ఉంది. అన్ని సెక్టార్లకి కలిపి , ఆర్థిక మాంద్యం ఒక వైపు ఇబ్బంది పెడుతున్నా, ఉన్నంతలో సర్దుకొని welfare of the people is the top most priority for us. అలాగే సార్, ఇరిగేషన్‌కి కూడా నాలుగు సంవత్సరాలలో 5984 కోట్ల రూపాయలు కేటాయించారు, పదేళ్ల కాలంలో 10,175కోట్ల రూపాయలు కేటాయించారు. 2004-05 సంవత్సరంలో 3469 కోట్ల రూపాయలు కేటాయించాము.

మేం అధికారంలోకి వచ్చిన 2004వ సంవత్సరంలో 3469 కోట్లు, 2005-06లో 6690 కోట్లు, 2006-07 అకౌంట్స్ ప్రకారం 9154 కోట్లు, 2007-08 12,244 కోట్లు, 2008-09 సవరించిన బడ్జెట్ అంచనాల ప్రకారం 13262 కోట్లు, 2009-10 బడ్జెట్ అంచనాలలో 17,812 కోట్లు. వారు అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాలు కలిపి 5984 కోట్లు అంటే సంవత్సరానికి సుమారుగా 1500 కోట్ల రూపాయలు వేసుకోవచ్చు. మేం అధికారంలోకి వచ్చిన ఆరు సంవత్సరాలలో 62,636 కోట్ల రూపాయలు. గృహనిర్మాణానికి వారి పాలనలో నాలుగు సంవత్సరాలలో 743 కోట్లు కేటాయించగా మేం అధికారంలోకి వచ్చిన ఆరు సంవత్సరాల కాలంలో కలిపి 12082 కోట్లు. వ్యవసాయ, వ్యవసాయానుబంధ రంగాలకు వారు నాలుగు సంవత్సరాల కాలంలో 3792 కోట్లు కేటాయించగా మేం 13,643 కోట్లు. ఎడ్యుకేషన్.........

(శ్రీ జి.కిషన్‌రెడ్డి మాట్లాడేందుకు అవకాశమివ్వాలని కోరసాగారు)

MR.SPEAKER : Kishan Reddy garu, I will give an opportunity.

శ్రీ జి.కిషన్‌రెడ్డి : అధ్యక్షా, ఆర్థిక శాఖమంత్రిగారు ఫిగర్స్ చెప్పడంతోబాటు పర్సెంటేజీ కూడా చెబితే బాగుంటుంది. గతంలో పదివేల కోట్ల రూపాయలుండే బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్ల రూపాయలకు చేరింది. కావున పర్సెంటేజీ కూడా చెబితే ప్రజలకు, మాకూ అర్థవవుతుంది. సంవత్సరంవారీగా ఎంత శాతం పెంచారో చెబితే ఇంకా బాగా అర్థమవుతుంది.

డా.కె.రోశయ్య : కిషన్‌రెడ్డిగారూ, నాకు తెలియదు కానీ, మీ జేబులో కాలిక్యులేటర్ ఉంటుంది. ఒకసారి బటన్ నొక్కితే తెలుస్తుంది. పర్సంటేజీని దాచిపెట్టుకోవాల్సిన అవసరం నాకు లేదు. లెక్కలు పోతాయి గానీ, పంచాంగాలు, నక్షత్రాలు పోతాయా? పోవు కదా! ఇపుడు నావద్ద రెడీగా లేవు, వేరే డాక్యుమెంట్‌లో ఉన్నాయి, అవి తెస్తాను.

MR.SPEAKER : What ever figures you want, you quote.

డా.కె.రోశయ్య : నావద్దనున్న మిగతా పేపర్లలో ఎక్కడైనా పర్సెంటేజీ ఉంటే వాటిని తెలియజేయడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. అలాగే గ్రామీణాభివృద్ధికి వారి నాలుగు సంవత్సరాల పాలనా కాలంలో 1356 కోట్లు కేటాయించగా మేం అధికారంలోకి వచ్చిన ఆరు సంవత్సరాలలో ఇప్పటివరకు 9757 కోట్లు కేటాయించాం. దాంట్లో పింఛన్లు, రూరల్ డెవలప్‌మెంట్ పెన్షన్లు కలిపి వస్తాయి. అప్పట్లో నెలకు కేవలం 75 రూపాయల పెన్షన్ మాత్రమే ఇచ్చేవారు, ఆ విషయం మీకు కూడా తెలుసు. మార్చి 31, 2004వ సంవత్సరంనాటికి రాష్ట్రంలో వితంతు పింఛన్లు, వృద్ధాప్య పింఛన్లు, వికలాంగుల పింఛన్లు, చేనేతకారుల పింఛన్లు అన్నీ కలిపి పద్దెనిమిది లక్షలు మాత్రమే ఉండేవి. ఇవాళ 71,62,000 మందికి పింఛన్లు అందిస్తున్నాం. కానీ మా ముఖ్యమంత్రి గారికి ఏమంటే గత మార్చి నెలకే ఆ సంఖ్యను ఎనభై లక్షలకు పెంచాలని ఆకాంక్ష ఉంది. కానీ పంపిణీలో కొంత ఆలస్యం జరిగింది. వారి పరిపాలనా కాలంలో అందుకోసం 490 కోట్ల రూపాయలు కేటాయిస్తే, మేం అయిదు సంవత్సరాల కాలంలో 5741 కోట్లు కేటాయించాం . బియ్యం సబ్సిడీకి వారు నాలుగు సంవత్సరాలలో 1887 కోట్లు కేటాయించగా, ఇప్పుడు 8100 కోట్లు కేటాయించాం. విద్యుత్ సబ్సిడీ కోసం అప్పుడు 6314 కోట్లు, ఇపుడు 15725 కోట్లు. మున్సిపల్ పరిపాలనకు అప్పుడు 2609 కోట్లు కాగా,

ఇప్పుడు ఆరు సంవత్సరాలకు కలిపి 12,871 కోట్లు. Kishan Reddy garu, See the Page No.42 of Andhra pradesh Budget in Brief 2009-10 Volume -VI. మీ దగ్గర జాగ్రత్తగా దాచిపెడతారు. ఒకసారి అందులోని పర్సెంటేజీలు చూడండి. దానిలో చాలా సమాచారం ఇచ్చాం. నేను వాటిని ప్రిసైజ్ చేసి చెబుదామనే ఉద్దేశం తప్ప పర్సెంటేజీలు దాచాల్సిన అవసరం లేదు.

నేను మరొక ముఖ్య విషయం సభకు తెలియజేసేందుకు సంతోషపడుతున్నాను. ఉద్యోగావకాశాలను ఈ ప్రభుత్వం ఏమాత్రం కల్పించడంలేదని వారు అన్నారు. గతంలో పొద్దున వారు క్యూలో నిలబడితే వారికి ఉదోగం ఇచ్చామని అన్నారు. వారికొక మాట చెబుతాను. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం నియామకాలను ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ ద్వారా జరుపుతుంది. కమీషన్ గ్రూప్-1 నియామకాలు మాత్రమే గాక గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4 నియామకాలు కూడా చేస్తుంది. అదే కాకుండా పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, జిల్లా సెలక్షన్ కమిటీలు కూడా ఉన్నాయి. ఇలా పలువిధాలైన రిక్రూటింగ్ సంస్థలున్నాయి. గత పది సంవత్సరాలలో మొదటి పది సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తలుపే తీయలేదు. ఒక్క నోటిఫికేషన్ లేదు, ఒక్క ఉద్యోగమూ లేదు. అసలు ఏపీపీఎస్సీ ఉందనే విషయం కూడా తెలియదు. అసలు ఉద్యోగాలు ఇచ్చేదే లేదన్నారు. కానీ, మేం అధికారంలోకి వచ్చిన తరువాత 2004వ సంవత్సరంలో గ్రూప్-1 నోటిఫికేషన్ ద్వారా 615, గ్రూస్-2లో 3612, ప్రత్యేక నియామకాల్లో 10,583, మొత్తం కలిపి 14,810 ఖాళీలను భర్తీ చేశాం. స్టేట్ లెవెల్ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా 43,171, జిల్లా సెలక్షన్ కమిటీలద్వారా 17,957, ఇతర సెలక్షన్ కమిటీలద్వారా 2039, ఎంప్లాయ్‌మెంట్ ఎక్చేంజీలద్వారా 167 భర్తీ చేశాం. మొత్తం కలిపితే 78,142 అవుతాయి. టీచర్ల డీఎస్సీద్వారా మొన్న పర్మిషన్ ఇచ్చినవి 70,286. ఉపాధ్యాయ ప్రతినిధులు ఇక్కడ లేరు కానీ, అదే కౌన్సిల్ అయితే బల్లలు చరిచి సంతోషపడేవారు. టోటల్‌గా రెగ్యులర్ టీచర్స్ కలిపితే 1,48,428 మందికి రెగ్యులర్ సిస్టంలో ఇచ్చాం. ఇది కాకుండా రాజీవ్ ఉద్యోగశ్రీ పెట్టాం. దానికి పెద్దగా క్వాలిఫికేషన్ లేకపోయినా అనగా పదవ తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన, ఫెయిలైనవారికి పెద్ద పెద్ద ఉద్యోగాలు రావు. వారి అవసరం చాలా చోట్ల ఉండదు. వారికి ఉద్యోగాలు కల్పించడంకోసం కొన్ని ప్రైవేట్ సంస్థలతో కోఆర్డినేట్ చేసే మంచి ఉద్దేశంతో రాజీవ్ ఉద్యోగశ్రీ కార్యక్రమం కింద జిల్లాకు ఒకటి, రెండు క్యాంపులు పెట్టి వారిని రిక్రూట్ చేసి, వారి యాటిట్యూడ్‌ను బట్టి వారిని ఎంపికచేసి వారికి మూడు లేదా ఆరు నెలల శిక్షణ ఇచ్చి వారిని అవసరమైన సంస్థలకు లింక్ చేసే ప్రయత్నం చేశాం. ఆ విధంగా గత అయిదు సంవత్సరాలలో 7,35,403 మందికి ఉద్యోగాలు కల్పించాం. వారికి గవర్నమెంట్ పే స్కేల్సు రావు. మూడు, నాలుగు, అయిదు వేల రూపాయలు మాత్రమే జీతం ఉంటుంది. మనకు హైదరాబాదు సమీపంలో జువెల్ పార్క్ ఉంది. నాకు స్నేహితుడైన ఒకాయనకు ఆ రంగంలో నిపుణులైన పనివారు కావాలి. మీ నియోజకవర్గమైన చీరాలలో ఉద్యోగాలు లేవనేవారిని రెండు వందల మందిని తనవద్దకు పంపిస్తే, వారికి అవసరమైన తగిన శిక్షణ ఇచ్చి ఉద్యోగం ఇస్తామని చెప్పారు. మా నియోజకవర్గానికి చెందినవారిని అడిగితే మీ రికమెండేషన్‌తో మేం హైదరాబాదు వచ్చి మూడు వేలు, మూడు వేల అయిదు వందల రూపాయలకు మేం పని చేయాలా? మా ఊరిలో ఉన్నా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో రోజుకు వంద, నూట యాభై రూపాయలు వస్తుంది కదా, దీనికోసం హైదరాబాదు రావడం ఎందుకు అన్నారు. మా మిత్రుడు నన్ను కలిసిన రెండు, మూడు సార్లు కలిసి నేను చేసిన రెక్వెస్ట్ ఏమి చేశారని అడిగారు. మా వాళ్లు ఇంకా బండి ఎక్కలేదని నేను చెప్పాను. వారికి వారి వారి ప్రాంతాల్లోనే సమృద్ధిగా అవకాశాలున్నాయి. రాజీవ్ ఉద్యోగశ్రీ పథకమే కాకుండా గ్రామీణ ఉపాధికోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం దేశంలో బాగా వాడుకుంటున్న రాష్ట్రాలలో ఆంధ్ర ప్రదేశ్ మొదటి రాష్ట్రం. ఈ సంవత్సరం ఆర్థికంగా కొంత లోటు ఏర్పడింది కాబట్టి మనకు ఎక్కువ వత్తిడి ఉంది కాబట్టి

దానిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంనుంచి ఇంకా ఎక్కువ లిబరలైజ్ చేసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాం. గత సంవత్సరం మనకు అందించిన మొత్తం కంటె 149 శాతం ఎక్కువ కేటాయించమని కోరుతున్నాం.

కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తున్న మరొక మంచి కార్యక్రమం జెఎన్ఎన్‌యూఆర్ఎం. పురపాలక సంఘాలు పట్టణాలను అభివృద్ధి పరచాలంటే వాటికున్న అల్పాదాయంతో అభివృద్ధి చేయలేకపోతున్నాయి. పట్టణాభివృద్ధికి అవసరమైన రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, 24 గంటల తాగునీటి సౌకర్యం అందించడానికి ఈ కార్యక్రమంకింద పనులు చేపట్టడానికి అవకాశం, వీలు ఉంది. గత సంవత్సరం ఈ పథకం కింద వచ్చిన మొత్తం కన్నా ఎక్కువ మొత్తం ఈ సంవత్సరం కూడా పొందడానికి ప్రయత్నం చేస్తున్నాం. వీటినన్నింటిని సాధించడానికి ముఖ్యమంత్రిగారు గానీ, నేను గానీ, ఇతర ఉన్నతాధికారులు గానీ పలుమార్లు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఆర్థికశాఖాధికారులకు మన అవసరాన్ని, ఆర్థిక పరిస్థితులను వివరించి తోడ్పాటు ఇవ్వమని అంటే వారేమన్నారంటే, మీకు ఔట్‌రేట్‌గా ఇరవై, ముప్పై వేలకోట్ల రూపాయలు ఇవ్వడం మావల్ల కాదు, దేశంలో అన్ని రాష్ట్రాలకు ఇచ్చినట్లుగా మీ రాష్ట్రానికి కూడా వస్తుందన్నారు. కేంద్ర ఆర్థిక శాఖమంత్రి కూడా మీరు కోరుతున్నట్లుగానే దేశంలోని అన్ని రాష్ట్రాలు కూడా అడుగుతున్నాయి, మాకు కూడా ఇబ్బంది ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం మొదలుపెట్టిన కార్యక్రమాలకింద ఇంకా లిబరలైజ్ చేయండని కోరాం.

మ.1.20

We have got all the sympathy for Andhra Pradesh. మీరు ఆ స్కీముల ద్వారా రండి మీకిస్తామనే మాట చెబుతున్నారు. అందువల్ల మనకు గ్యాప్ ఏదైతే ఏర్పడిందో రిసోర్సెస్‌కి మన డిమాండ్‌కి మధ్య గ్యాప్‌ని ఫిలప్ చేయడానికి ప్రజల మీద పన్నులు వేసే సాహసం చేయలేదు ఈ ప్రభుత్వం. మేము ఇంత వరకు అయిదు సంవత్సరాల్లో ఏ పన్నూ వేయలేదు. ఆర్టీసీ ఛార్జీలు పెంచిన పాపాన పోలేదు. ఎన్ని సార్లు ఆయిల్ ప్రైసెస్ హైక్ అయ్యాయండి? అలాగే పేస్కేల్స్ పెరుగుతున్నప్పటికీ, ఆర్టీసీ మాకు ఇబ్బందికరంగా ఉందని పదే, పదే డిమాండ్ చేస్తున్నప్పటికీ ప్రభుత్వమే వారికి ఏదో ఒక రకంగా సర్దుబాటు చేసి ప్రజల మీద భారం వేయకుండా 5 సంవత్సరాలు నెట్టుకు వచ్చాము. రాబోయే 5 సంవత్సరాలు కూడా.....

పవర్ ఛార్జీల విషయానికొస్తే, అధ్యక్షా, మీకు తెలుసు. ఇక్కడ ఉన్న కిషన్‌రెడ్డి గారికి, అక్బర్ గారికి తెలుసు. చిరంజీవి గారంటే అప్పుడు ఈ ఫీల్డులోకి రాలేదు కాబట్టి సినీ ఫీల్డులో ఉన్నా అబ్‌జర్వ్ చేసే ఉంటారు. 2000 సంవత్సరంలో పవర్ ఛార్జెస్ పెంచడానికి ప్రయత్నం చేశారు. ఆరోజు మాతో కమ్యూనిస్టులు కలిసి వచ్చారు. బిజెపి వారు కూడా కలిసి వచ్చారు. (ఆ సందర్భంలో బిజెపి వారు మనతో కలిసి రాలేదు అని అధికార పక్షం వైపు నుంచి అన్నారు) సరే వారు విడిగా వచ్చారు. అందరూ కలిసి అధికారంలో ఉన్న టిడిపిని ఛార్జీలు పెంచవద్దు, ఇప్పటికే భారంగా ఉన్నాయి. డొమెస్టిక్ టారిఫ్ ఎక్కువగా ఉంది, పెంచవద్దంటే ససేమిరా పెంచవలసిందే అన్నారు. అంతేకాకుండా మేము ఆర్గ్యుమెంట్ కూడా చెప్పాము. "మీ ట్రాన్స్‌కోని ఆరు మాసాలు నాకు

అప్పగించండి. మీ జీతం గానీ, మీ భత్యం గానీ, మీ కారు గానీ అక్కరలేదు. నా సొంత ఖర్చుతో వస్తాను. ఆరు మాసాల్లో ట్రాన్స్‌కోని ఛార్జీలు పెంచకుండా నిర్వహించడం ఎట్లాగో చూపించలేకపోతే మీరు నాకు రాజకీయంగా పర్మినెంట్ పనిష్‌మెంట్ ఇవ్వండని కూడా చెప్పాను". కానీ ఆ ప్రభుత్వం.... ఒకాయన అప్పుడు అన్నారు. సీతారామ్ గారని మంత్రి ఉండేవారు. ఆయనేమన్నారంటే "Yes మేము ఈ ఛాలెంజ్‌ని యాక్సెప్ట్ చేస్తున్నాం మీకిస్తాం" అన్నారు. నేను రెడీ అవుతున్నాను, ఎప్పుడు ఇస్తారా లగ్నం అని. (సభలో నవ్వులు) పాపం ఆయన ఎన్‌టిఆర్ భవన్‌కు వెళ్లగానే చంద్రబాబు నాయుడు గారు క్లాస్ తీసుకొన్నారు. "ఏమి సీతారామ్ ట్రాన్స్‌కో ఇవ్వమంటే ఇస్తావా? రేపు అసలు నా గవర్నమెంటునే నువ్వు తప్పుకో చంద్రబాబు అంటే నేనివ్వాలా? ఇట్లాంటి మాటలు కుదరదు, నువ్వు విత్‌డ్రా చేసుకోమనంటే" మరలా పాపం ఆయన సైలెంట్‌గా అదేదో ఒక మాటన్నాను గానీ మీకు సాధ్యం కాదండి అన్నారు. నేనెందుకు మనవి చేస్తున్నానంటే అంత కఠినంగా వ్యవహరించడం వల్ల కాల్పుల్లో నలుగురు మరణించిన సందర్భం ఉంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఛార్జీలు పెంచకుండానే ప్రభుత్వాన్ని నడపవచ్చనే మాటను ఈ 5 సంవత్సరాల్లో రుజువు చేసింది ఈ ప్రభుత్వం అనే మాటను నేను మనవి చేస్తున్నాను.

(అధికార పక్షం నుంచి హర్షధ్వానాలు)

అధ్యక్షా, కేవలం డొమెస్టిక్ టారిఫ్ కాదు, రైతులకు ఏడు గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తున్నాం అది ఒక విషయం. పాపం పెద్దలు స్వర్గీయ ఎన్‌టిరామారావు గారు ముఖ్యమంత్రి కాగానే 1994 ఎన్నికల్లో వారు ప్రజలకు ఒక వాగ్దానం ఇచ్చారు. "నేను ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తాను" అని ఒక వాగ్దానం. రెండవది పవర్‌కి సంబంధించి హార్స్ పవర్ రు.50/- చొప్పున నేనిస్తాను అని. ఇలాంటి ప్రధానమైన వాగ్దానాలు చేశారు. సరే వారి వాగ్దానాలను ప్రజలు నమ్మి వారికి ఓటు వేశారు. పాపం 8 మాసాలు అయ్యేసరికి వారిని పైకి పంపించేశారు. సరే ఆయన చనిపోక ముందు ఆవేదన పూర్వకంగా ఏమి మాట్లాడారు? జామాత దశమ గ్రహం అని ఏమి చెప్పారు. అది కూడా క్యాసెట్ పట్టుకు వచ్చాను. అది రిటెన్ స్క్రిప్ట్ కూడా ఉన్నది చదివి వినిపిస్తాను at a later stage. కానీ వీరు వచ్చిన తరువాత రు.50/- ని రు.100/-, రు.100/-ని రు.200/-, రు.250/-, రు.350/- వరకు కూడా హార్స్ పవర్ పెంచారు. వాళ్లు పెంచితే, మేము ఫ్రీ పవర్ ఇచ్చాం. అంతే కాదు ఆర్టీసీ ఛార్జీలు గానీ మిగతావి గానీ ఏ ట్యాక్సు వేయకుండానే..... ట్యాక్సులు వేయకుండా ఉంటే ముఖ్యమంత్రి గారికి సంతోషం. నా వరకు నాకు బాధ, ఈ ఖర్చులను ఎట్లా మీట్ చేయడమా అని.

(సభలో నవ్వులు)

కానీ ఆయన సహృదయంతో చేస్తున్నారు. అన్నీ కలిసి వస్తున్నాయి. నేను భయపడుతున్నా, నా భయం తప్పని తేలుతున్నది. నాకు సంతోషం. నేను ఓడిపోయాననుకోవడం లేదు. వారు గెలుస్తూ ఉండాలి. వారి మాటే నెగ్గుతూ ఉంటే నాకు సంతోషం.

(ఆ సందర్భంలో శ్రీ అక్బరుద్దీన్ ఓవైసీ క్లారిఫికేషన్ కోసం అనుమతి ఇవ్వవలసిందిగా అడగాలని గౌరవ సభాపతిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : కంప్లీట్ చేయండి సార్, మరలా క్లారిఫికేషన్లు ఉంటాయి. Akbar garu, I will allow to clarifications.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, అవతల ప్రతిపక్ష పార్టీ నుంచి ఒక మిత్రుడు మాట్లాడుతూ... ఆయన పేపరు కూడా పట్టుకు రాలేదు. కానీ నా పేరు చెప్పకుండా ఒక మాట అన్నారు. లేకపోతే నేను ఇట్లాంటి ప్రస్తావన తీసుకు రాను. వారేమన్నారంటే ఒక మంత్రి బంధువు పబ్‌లో ఉంటే పట్టుకున్నారని అన్నారు. పబ్ అనే మాట నేను వినలేదు. కానీ ఏదో హోటల్‌లో అని నాకు తెలుసు కాబట్టి నేను లేచి చెప్పాను. మీరు చెప్పేది మా అల్లుడు గురించి. మా అల్లుడు విశాఖపట్టణంలో ఉన్నాడు. ఒక ఫ్రెండు బర్త్‌డే సెలబ్రేషన్ జరుపుకుంటూ ఉంటే ఆహ్వానం అందిన వాళ్లలో ఈయన కూడా ఒకడు. అక్కడకు వెళితే ఎవరో డ్యాన్స్ వేస్తున్నారట. ఈయన ఆ ఫంక్షన్‌కి వెళ్లేటప్పుడు ఆ పిలిచిన ఫ్రెండును ఏ టైప్ ఆఫ్ డ్యాన్సు పెడతావని గానీ, ఏమేమి కూరలు పెడతావని గానీ అవన్నీ అడిగి వెళ్లలేదు. సహజంగా మనం సినిమాకు వెళుతుంటాం. సినిమాలో కొన్ని చోట్ల పర్టిక్యులర్‌గా విలేజెస్‌లో ఇంటర్వెల్‌లోనో, ఎప్పుడో కొన్ని ★★ © ఫిల్ములో ఏవో అంటారు. అవి చూపించిన సందర్భాలున్నాయి.

మిస్టర్ స్పీకర్ : అభ్యంతరకమైన

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, పొరపాటునో, గ్రహపాటునో మీరు, నేను చూడక, తెలియక సినిమా టిక్కెట్‌లు కొనుక్కుని వెళితే......

MR.SPEAKER : It will not go into the record. Will remove that.

శ్రీ కె.రోశయ్య : సినిమా హాలుకు వెళితే హాలు యజమాని మధ్యలో అదేదో ★★ చూపిస్తే వాణ్ణి పట్టుకోవాలా? హాలులో ఉన్న ప్రేక్షకులను పట్టుకు వెళతారా?

మిస్టర్ స్పీకర్ : అది వద్దులెండి సార్. రికార్డులో అది వద్దు. అభ్యంతరకరమైన.......

శ్రీ కె.రోశయ్య : నా మాట వినండి. సార్, ఇది చాలా పవిత్రమైన సభ. ఈ సభలో మెన్షన్ చేసిన మాటకు నేను జవాబు చెప్పకుండా ఉంటే తప్పిదం చేసిన వాణ్ణి అవుతాను.

---

© Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్ : అది కాదు సార్, మీరు ఏదైతే ఫిల్మ్ గురించి పదం వాడారో అది అభ్యంతర కరమైన ఫిల్మ్ అని చెబుతున్నాను.

శ్రీ కె.రోశయ్య : సార్, అక్కడ అసభ్యకరమైన డ్యాన్సు జరుగుతున్నదని అరెస్ట్ చేశారండి. సరే, ఆయన తెలిసో, తెలియకో పబ్ అన్నాడు, ఏదో అన్నాడు, అయిపోయింది. నేను స్క్రిప్ట్ తెప్పించుకొని చూశాను. పబ్ అని అన్నాడు. ఓహో ఇదా, పబ్ సంగతి ఆయనకు తెలుసేమో. పబ్, వాటికి నాకేమో తేడా తెలియదు. Believe me. నా లైఫ్‌లో నేను పబ్‌లో కాలు పెట్టి ఎరుగను. అసలు ఆ పబ్ అంటే అర్థం తెలియదు నాకు.

అధ్యక్షా, స్వర్గీయ ఎన్‌టీ రామారావు గారి ప్రసంగం క్యాసెట్ నాకు ఇక్కడ సభలో చూపించే అవకాశం లేదు. మిమ్మల్ని పర్మిషన్ కూడా అడగలేను. కానీ మిమ్మల్ని ప్రార్థించేదేమంటే మీకు పంపిస్తాను, మీరు మీ ఛాంబరులో పెట్టుకొని వారు మాట్లాడిన మాటలు, ఆయన ఆత్మ ఘోష ఒక్కసారి వినమని మాత్రం ప్రార్థిస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : సార్ కన్‌క్లూడ్ చేయండి. మరలా క్లారిఫికేషన్లు ఉంటాయి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, వారు ఆ క్యాసెట్‌లో చెప్పిన మాటల్లో కొద్ది మాటలు వినిపించి... అంటే క్యాసెట్ ప్లే చేసే అవకాశం లేదు కాబట్టి. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు గారు మరణించడానికి 15 రోజుల ముందు చేసిన ప్రసంగం క్యాసెట్‌ను ఆయన పెద్దల్లుడు డా.దగ్గుబాటి వెంకటేశ్వరరావు పత్రికా గోష్టిలో వినిపించారు. ఎన్‌టిఆర్ ఆ క్యాసెట్‌లో ఇలా అన్నారు.

"మీ అన్నను మాట్లాడుతున్నాను. శ్రద్ధగా వినండి. ఆలోచించి నిర్ణయం తీసుకోండి. ప్రజలే నాకు దేవుళ్లు. ప్రజా సేవే నా లక్ష్యం. బడుగు వర్గాల అభ్యున్నతే నా కర్తవ్యం. నాటి నుండి నేటి వరకు జరిగింది ప్రజా న్యాయస్థానం ముందు ఉంచుతున్నాను. 1982లో టిడిపిని స్థాపించి పార్టీని అధికారంలోకి తీసుకొని వచ్చాను. 1994 ఎన్నికల్లో పార్టీకి భారీ మెజారిటీ లభించి 220 సీట్లతో మరలా అధికారంలోకి తీసుకొని వచ్చాను. ఆ అధికారంలో కూర్చోవడానికి, గూడుపుఠాణీకి, ఈ మోసానికి మూల స్థంభం, ఈ పద్మవ్యూహానికి మూల కారకుడు చంద్రబాబే. నా అల్లుడైనా నా గుండెల్లో చిచ్చు పెట్టాడు. టిడిపి ఆవిర్భావానికి ముందు అతనేమిటో మీ అందరికీ తెలుసు. టిడిపి అఖండ విజయం సాధించి అధికారంలోకి రాగానే పార్టీలో వచ్చి చేరుతానని నన్ను ప్రాధేయ పడ్డాడు.

మ.1.30

అప్పట్లో కొందరు పార్టీ నాయకులు ఆయన్ను పార్టీలోకి తీసుకోవద్దన్నారు. ఆ తరువాత బ్రతిమలాడటంతో చంద్రబాబును పార్టీలో చేర్చుకున్నాం. పార్టీలో అతనికి పదవులిచ్చాం. ప్రజా సంక్షేమం, ప్రజా

సేవ తప్ప మరొకటి మేము ఆలోచించలేదు. తెర వెనుక నుండి అతను తయారుచేసుకున్న గ్రూపును, ముఠాను మేము గుర్తించలేకపోయాం. పెద్దవాణ్ణని ఆలోచించకుండా నన్ను వెన్నుపోటు పొడిచాడు. ఇంత దారుణమా? ఆ తరువాత నాపై అభియోగాలు సృష్టించాడు. అవేమిటంటే, కార్యకర్తలకు అన్యాయం జరిగిందని. ప్రజల కోసం, పార్టీ కోసం పనిచేసే వారికి ఎక్కడా అన్యాయం జరగలేదు. అన్యాయం జరిగితే, అది చంద్రబాబు గ్రూపుకు జరిగి వుండవచ్చు. చంద్రబాబు మేకవన్నె పులి. తేనెపూసిన కత్తి. మీకు వెన్నుపోటు. మీరు ఆశించిన ఆశయాలకు, మీరు వేసిన ఓటుకు అది వెన్నుపోటు. చేతులతో నమస్కరించి, తుపాకీ పేల్చి గాంధీని పొట్టనపెట్టుకున్న గాడ్సే కన్నా నీచమైన వ్యక్తి చంద్రబాబు". దీంట్లో అధ్యక్షా, ఇది నా మాట కాదు. అంతేకాకుండా అధ్యక్షా, మరొక్క మాట కూడా చదివి వినిపిస్తాను. ఎందుకంటే, ఆ క్యాసెట్లో వున్నటువంటి మాటలే.

(ఈ సందర్భంలో ప్రజారాజ్యం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు శ్రీ కె. చిరంజీవి గారు, ప్రధాన ప్రతిపక్ష నాయకులు సభలో లేని సమయంలో వారి గురించి మాట్లాడటం మంచి సాంప్రదాయం కాదంటూ గౌరవ సభాపతి గారికి విజ్ఞప్తి చేసారు.)

మిస్టర్ స్పీకర్ : మళ్లా క్లారిఫికేషన్స్ వుంటాయి. You have to finish your speech.

శ్రీ కె. రోశయ్య : సరే సార్.. more or less same కాబట్టి, I do not waste the time of the House. ఇదే కాకుండా..

MR.SPEAKER : I will give it to you (to Mr. Chiranjeevi)

శ్రీ కె. చిరంజీవి : వారు (ప్రధాన ప్రతిపక్ష నాయకులు) సభలో లేనప్పుడు, వారి గురించి మాట్లాడవద్దని మీ ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : చిరంజీవి గారూ...దయచేసి...

శ్రీ కె. చిరంజీవి: అధ్యక్షా, అవన్నీ గతంలో మేము విన్నవే. వారు ఇప్పుడు సభలో లేరు. వారు ఇక్కడ వుండుంటే మీరు మాట్లాడవచ్చు. ఇవన్నీ బయట వుండి మేము విన్నవే, మళ్లా పునరావృతం అవుతోంది. ఇది అంత అవసరమా? వదిలేయండి.

మిస్టర్ స్పీకర్ : రైట్... మినిస్టరు గారూ.. కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. రోశయ్య : చిరంజీవి గారూ.. ఒక్కమాట. వాళ్లున్నప్పుడు మాట్లాడటానికి నాకేం బెరకూ లేదూ, భయమూ లేదు. వాళ్లను చూసి భయపడే బాపతు కాదు. కానీ, ఒకటి.. వాళ్లంతట వాళ్లు వెళ్లిపోతిరి. ఏం చేయమంటారు? సభకు అంతరాయం కలిగించి, సభ నడవకుండా, పదే, పదే స్పీకర్ గారు అప్పీల్ చేసినా వినకుండా, సభకు అడ్డం తగులుతుంటే, ఈ సాంప్రదాయాల ప్రకారంగా పంపించాలి ఒకటి. వారు చేసిన ప్రసంగాలకు జవాబులు చెప్పాలి కదా! కనుక నేను ప్రస్తావన చేసాను గాని లేకపోతే వాటి గురించి ప్రస్తావన చేసే స్థాయి కాదు నాది. బడ్జెట్ గురించి మాట్లాడమంటే, పిల్లల గురించి మాట్లాడితే నేనేం చెప్పేది అధ్యక్షా. నేను కూడా కొడుకులు గురించి, కూతుళ్ల గురించి మాట్లాడమంటారా? ఛీ,ఛీ.. అది మాట్లాడలేకే.. పెద్దవారూ,

స్వర్గీయ ఎన్.టి. రామారావు గారి ఆత్మఘోష వారి నోటి మాటల్లో వున్నది వున్నట్లు చదివి వినిపించా. అంతేగానీ, నేను వాళ్ల కుటుంబాల్లో పిల్లల గురించి మాట్లాడటం మొదలుపెడితే, మరీ దరిద్రమైనటువంటి సంస్కారమౌతుంది, నేను దానికి నేను పాల్పడను. కానీ, వారు మర్యాద కూడా లేకుండా, సందర్భోచితంగా కాకుండా, నేను బడ్జెట్ ప్రవేశపెడితే, మా అల్లుణ్ణి ఎక్కడో పబ్‌లో పట్టుకున్నారని మాట్లాడితే, ఏం మాట్లివన్నీ? That is not enough…

శ్రీ కె. చిరంజీవి ః మళ్లా రిపీట్ చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.. కంక్లూడ్ చేయండి.

శ్రీ కె. రోశయ్య ః చిరంజీవి గారూ.. That is not enough వాళ్లకి. ఒక్కసారి చెబితే మార్చుకునే వాళ్లైతే పర్వాలేదు.

MR. SPEAKER : Please conclude Minister garu.. One minute… Let's go on to the business.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయ సభ్యులందరూ మాట్లాడినటువంటి మాటలకు కూడా నా దగ్గర టోటల్‌గా ప్రతి సభ్యుడూ మాట్లాడినటువంటి మాటలకి వున్నంతలో సమాచారం తీసుకువచ్చాను. సార్..

మిస్టర్ స్పీకర్ ః క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ కె. రోశయ్య ః సార్, ముద్దుకృష్ణమ నాయుడు గారు మాట్లాడుతూ, రెవిన్యూ ఆదాయంలో సరిగ్గా వసూలు చేయలేకపోవడం వల్ల 2008-2009 బడ్జెట్‌లో సుమారు రు. 90 కోట్లకు కుదించారని అన్నారు. అది కరెక్టు కాదు. పన్నుల వసూలు వ్యవస్థలో కొత్త పన్నులు వేయకుండా చేపట్టిన సంస్కరణల మూలంగానే మా ఆదాయం బాగా పెరిగింది. సంక్షోభం ఏర్పడినప్పటికీ పన్ను వసూళ్లు పదిహేను శాతం అదనంగా పెరిగాయి. మూలధన వసూళ్లు తగ్గడంవల్ల 2008-2009 బడ్జెట్‌లో సవరించిన అంచనాల్లో వచ్చింది. అట్లాగే బడ్జెట్ కంటే అప్పులు ఎక్కువగా వున్నాయి. అధ్యక్షా, నేను నిన్న హౌస్‌లో ఈ అప్పులు సంగతి చాలా సేపు చెప్పాల్సి వచ్చింది, చాలా సేపు చెప్పాను కూడా. అధ్యక్షా, ఒక్కటి. అభివృద్ధి చెందే దేశాలు ఏవైనా సరే, లేదూ.. మన దేశం నుంచే చూసుకుందాం. టాటాలు కానివ్వండి, బిర్లాలు కానివ్వండి, రిలయన్స్ అంబానీలు కానివ్వండి, పెద్దపెద్ద కోటీశ్వరులైనటువంటి వాళ్లు, వందలకోట్ల ఆస్తులు కలిగినటువంటి వాళ్లు, బహుముఖమైన వ్యాపారాలు కలిగినవాళ్లు, పరిశ్రమలు కలిగినవాళ్లు బ్యాంకుల నుంచి అప్పులు తెచ్చి వారి బిజినెస్‌ను ఎక్స్పాండ్ చేసుకునే దానికి, లాభాలను ఆర్జించేదానికి ప్రయత్నాలు చేస్తారు. కానీ అధ్యక్షా, ప్రజల చేత ఎన్నికైనటువంటి పాలకపక్షాలు లాభార్జన కోసం కాదు, ప్రజల అవసరాలను సక్రమంగా తీర్చడం కోసం, కావాల్సినంత మేరకు అప్పులు తెస్తాం. అధ్యక్షా, మనకు సంబంధించినంత వరకు 2005 లో ఎఫ్ఆర్‌బీఎం చట్టం చేసుకున్నాం. ఆ చట్టానికి లోబడి, ఖచ్చితంగా వీసమెత్తు కూడా దాటకుండా, చట్టానికి లోబడే ఆర్థిక వ్యవహారాల నిర్వహణ చేసిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అనే మాట నేను వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, అట్లా చేస్తూ కూడా ఈ సంక్షేమాన్ని చూడవలసి వస్తుంది. సభలో మిత్రులు అక్బరుద్దీన్ గారు కూడా వున్నారు. అప్పుడే జరిగిన చర్చలో ఓల్డ్‌సిటీకి సంబంధించినంత వరకు, ఆ కాలంలో ఏం జరిగింది, ఈ కాలంలో ఏం జరిగిందనేది వారే చెప్పారు. అంతే కాకుండా, చెప్పినంతే కాకుండా, భవిష్యత్తులో కూడా ఓల్డ్‌సిటీ డెవలప్‌మెంట్ పట్ల ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకమైనటువంటి శ్రద్ధ వుంది. ఈ ప్రభుత్వం శ్రద్ధతో కూడినటువంటి కార్యక్రమాలు చేస్తుందనేటువంటి మాట కూడా నేను మనవిచేస్తున్నాను. అంతేకాకుండా, ఇటీవల కాలంలో మనం చూస్తున్నాం. ప్రైస్ రైజ్ అనే మాట ఇబ్బంది పెడుతోంది. ఇది అందర్నీ ఇబ్బంది పెడుతోంది. ఇది ప్రభుత్వంలో వున్నటువంటి ముఖ్యమంత్రి గారు కాని, మంత్రులం గాని సంబరపడేది, సంతోషించేది కాదు. ప్రైస్ రైజ్ ప్రతి గృహిణిని ఇబ్బంది పెడుతోంది. అయితే, రాష్ట్ర ప్రభుత్వ పాత్ర ఏమిటి? ఉదాహరణకు, మన రాష్ట్రంలో బియ్యం ధరలు చూస్తే ప్రిఫర్డ్ వెరైటీలకు ధర బాగా పెరిగింది. కానీ కామన్ వెరైటీస్ ఏవైతే వున్నాయో, వాటికి ఆఫ్ టేక్ లేకుండా వున్నదనే మాట బహుశా ఇవాళో, నిన్నో ఈనాడులో కూడా పెద్ద అక్షరాలతో వచ్చింది. రాబోయే రెండు మాసాల్లో మిల్స్‌లో వున్నటువంటి స్టాక్ గాని, ఫుడ్ కార్పోరేషన్ గోడౌన్లలో మూలుగుతున్న లక్షలాది టన్నుల బియ్యం గాని, బయటకు వెళితే తప్ప స్పేస్ లేకుండా పోయే ప్రమాదముంది. రెండు నెలల్లో ధాన్యం మార్కెట్‌లోకి రాబోతుంది. మార్కెట్‌లోకి ధాన్యం వచ్చిన తరువాత కొనే నాధుడు లేకపోతే ఇబ్బంది కలుగుతుందని. అంటే ఈనాడు అని ఎందుకు చెప్పానంటే, ఒక ప్రముఖ దినపత్రిక .. గవర్నమెంట్ అంటే కొంచెం క్రిటికల్‌గా వుండటానికి ప్రయత్నం చేసేదే గాని, రియలిస్టిక్‌గా ఒక ప్రాబ్లం చెప్పినందుకు వారిని మెన్షన్ చేసాను. అధ్యక్షా, ఒక పర్టిక్యులర్ వెరైటీకి రేటు పెరిగింది. అవి కూడా సార్. జాయింట్ కలెక్టరు, రైస్ మిల్లర్స్ కలిపి సివిల్ సప్లైస్ అథారిటీ సూచనల మేరకు, చీఫ్ మినిస్టరు గారు తరచూ వీడియో కాన్ఫరెన్స్‌లు పెట్టి, కలెక్టర్లకు ఇస్తున్నటువంటి ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో కొన్ని సెలక్టెడ్ పాయింట్స్.. మార్కెట్ యార్డుల్లో కానివ్వండి, రైతు బజార్లలో కానివ్వండి, లేకపోతే ఒక ప్రముఖమైన కూడళ్లలో కానివ్వండి, ఆ ప్రిఫర్డ్ వెరైటీ రైసుని కూడా రు. 22, 23 కు ఇచ్చేందుకు ఏర్పాటు చేసారు. అవి కావాలని అక్కడికి వెళ్లినవాళ్లకి దొరుకుతాయి. కానీ, జనరల్‌గా ఇంప్రెషన్ ఏమంటే ఆ ప్రిఫర్డ్ వెరైటీ రైస్ జనరల్ మార్కెట్‌లో రు. 33, 34, 35 గా వుంది. కొన్ని సూపర్ మార్కెట్లేవో వున్నాయి. వాటిల్లో అయితే రు. 59, 60 లకు కూడా వుందట. ప్యాక్ చేసి బాగా నీట్‌గా, అందంగా వుంటుంది, వెరైటీ మాత్రం లోలుండేది అదే. కానీ అక్కడుంటాయి. ఇవి అన్ని షాపుల్లో స్టాక్ చేసేంత అవైలబిలిటీ లేదు. కానీ, ఈ సంవత్సరం వ్యవసాయ శాఖ ప్రత్యేకమైన కృషి చేసి 30 శాతం ఏకరేజ్ పెరిగేట్లుగా, అంటే నెక్స్ట్ ఖరీఫ్ వచ్చేసరికి ఆ ప్రిఫర్డ్ వెరైటీస్ రైస్ కూడా సమృద్ధిగా ఇంత ధర పెరకుండా చూసుకునేదానికి లాంగ్ టర్మ్ ప్లాన్. షార్ట్ టర్మ్ ఇమిడియట్ ప్రాబ్లమేమంటే అక్కడక్కడా షాప్స్ ఓపెన్ చేసి సరఫరా చేస్తున్నాము. మిగిలినటువంటిది తీసుకోవడం లేదు.

అధ్యక్షా, అప్పుడప్పుడు కూరగాయల ధరలు పెరుగుతున్నాయి. దాన్ని కూడా ప్రభుత్వం గమనంలోకి తీసుకుని, కూరగాయల ధర పెరిగితే, ఆ ధరలని ఎందుకు పెరిగింది? పంట తక్కువగా వుంటే రంగారెడ్డి జిల్లాలో గాని, మెదక్‌లో గాని, మహబూబ్‌నగర్ జిల్లాలో గాని, చుట్టుపక్కల ప్రాంతాల్లో కూరలు అధికంగా షార్ట్ పదిహేను, ఇరవై, నెల రోజుల్లో పండే పంటగాని, మూడు నెల్లకు వచ్చే పంట గాని, వాళ్లకు ప్రోత్సాహకాలిచ్చి పండిస్తున్నాము. హార్టీకల్చర్ డిపార్టుమెంటు ప్రత్యేకమైన కృషి చేస్తోంది. ముఖ్యమంత్రి గారు ప్రైస్ కంట్రోల్ మీద ప్రతి వారం కూడా గవర్నమెంట్ రెవ్యూ చేయాలనే ఉద్దేశంతో క్యాబినెట్ సబ్‌కమిటీని వేస్తే, ఆ క్యాబినెట్ సబ్‌కమిటీ కూడా దాదాపుగా ఎన్నికల ముందువరకూ వారం, వారం కలిసేవాళ్లం. ఈ ఎన్నికలైపోయి, ఇప్పుడు కొత్తగా వచ్చిన తరువాత మళ్లా, వారం, వారం కాదు గాని పది రోజులకొకసారన్నా కలుస్తున్నాం. ఈ కమిటీ పనేమిటంటే, వాచ్ చెయ్యడం. సార్, ఇప్పుడు ఉదాహరణకి ఉల్లిపాయల ధర ఇక్కడ పెరిగింది. పెరిగితే,

తగ్గించేందుకు ఏం ప్రయత్నం చేయాలి? ఎక్కడ ఉల్లిపాయ పండుతుంది? దాన్ని ఎట్లా తక్కువ చార్జ్‌తో ట్రాన్స్‌పోర్టు చేయాలి? మళ్లా దాని మీద గవర్నమెంట్ కోట్లు ఖర్చు పెట్టి నష్టపోయే పరిస్థితి రాకుండా. కన్స్యూమర్‌కు తక్కువకు రావాలి, కానీ ప్రొడ్యూసర్ కూడా బ్రతకాలి. అతనికి మినిమం సపోర్టు ప్రైస్ లేకపోతే కష్టం. అధ్యక్షా, ఈ మధ్య ఒక రెండు మాసాల క్రితం కర్నూలులో ఉల్లిపాయలు కిలో రూపాయిన్నర అమ్మడం మొదలుపెట్టింది. ఉత్పత్తిదారులందరూ కూడా బజారులోకి వచ్చి ఆందోళన చేయడం మొదలుపెట్టారు – మేం ఇంత కష్టపడి పండిస్తే, కిలోకు రూపాయిన్నర వస్తే, మేము ఎందుకీ పంట వేయాలని.

మ.1.40

ఇక్కడ చూద్దామంటే, రూ.10 వరకు ఉంది. ప్రభుత్వం వెంటనే మార్క్‌ఫెడ్‌ని పిలిచి, మీరు డెయిలీ కర్నూల్లో నాలుగు రూపాయలిచ్చి, రూపాయన్నరకు అక్కడ మార్కెట్లో అమ్ముతున్నారు, మీరు నాలుగు రూపాయలిచ్చి ఖరీదు చేయండి, అది తెచ్చి ట్రాన్స్‌పోర్ట్ ఛార్జీలను కూడా కలుపుకొని హైదరాబాద్‌లో డిఫరెంట్ ఏరియాలలో ఆరు, ఏడు రూపాయలకు అందించండని చెప్పాం. అంటే, మార్కెట్లో ఇంటర్వీన్ కాగలుగుతాంగాని, కూరగాయల ధర పెరిగింది కాబట్టి, ప్రభుత్వమే కూరగాయల తోటలు వేయడం గాని, లేకపోతే ఇంకొకటి పెరిగితే అది మనమే వ్యాపారం చేద్దామని గాని అనేది సాధ్యం కాదు. ప్రభుత్వం ధరల పెరుగుదల పట్ల తగు జాగ్రత్తలు తీసుకొని, తగిన నివారణా చర్యలు సకాలంలో తీసుకుంటున్నది. అలాగే, రైసుకు సబంధించినంతవరకు తమకు తెలుసు, రెండు రూపాయలకే కిలో బియ్యం ఇస్తున్నాం. అవి కూడా ఎక్కడ ఇస్తున్నాం, ఏ ఫెయిర్ ప్రైజ్ షాపుకైతే కార్డు లింకై ఉంటుందో, ఆ కార్డు తీసుకొని అక్కడికెళితే దొరుకుతుంది. నా దగ్గర కార్డు ఉందండీ, బజార్లో ఎక్కడికైనా వెళతానంటే, అక్కడ దొరకదు. కనుక ఫుడ్ గ్రెయిన్స్ ధర తగ్గించేదానికి, అలాగే పామాయిల్, ఆయిల్ ధర పెరిగితేప్రభుత్వం ఇంపోర్ట్ చేసుకొని, సివిల్ సప్లైస్ కార్పోరేషన్ ద్వారా అంటే ఫెయిర్ ప్రైస్ షాప్స్ ద్వారా పామాయిల్ ఇచ్చేదానికి, కందిపప్పు కూడా మొన్నటివరకు కిలో ఇచ్చాం. షార్టేజ్ వచ్చి ధర ఒక్కసారిగా పెరిగేసరిగి అరకిలో చేసాం. అదృష్టవశాత్తు మళ్లా రెండు రోజుల నుంచి కొంచెం ధరలు కంట్రోల్లోకొస్తున్నాయి. కొన్ని జిల్లాల్లోనైతే దాల్ మిల్స్ మరియు కలెక్టర్లతో మాట్లాడి, మాకు తెలిసినంతవరకు మెదక్ జిల్లాలో రూ.55 చొప్పున అమ్మడానికి వాళ్లు షాప్స్ ఓపెన్ చేసి అమ్ముతున్నారు. అలాగే మిగిలిన జిల్లాల్లో కూడా కలెక్టర్లకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడం జరిగింది. మీ దగ్గర ఉన్నటువంటి దాల్ మిల్స్‌కి సంబంధించిన వారిని పిలిచి, వాళ్ల దగ్గర ఉన్నటువంటి సరుకుని రూ.10 నష్టం వచ్చినా సరే, కష్టకాలంలో ఆదుకోవాలని వాళ్లకి ఆ మాట చెప్పి, ఒప్పించి సాధ్యమైనంతవరకు కంట్రోల్ చేయమని చెప్పాం. ఇట్లా ఏ సరుకుకైనా ధర పెరిగితే కంట్రోల్ చేసేదానికి ప్రయత్నం చేస్తాం. అది మెకానికల్‌గా చేయడమే తప్ప, ఏది పెరిగితే అదల్లా ఆ వ్యాపారం ప్రభుత్వమే చేయడం అనేది ఎప్పుడూ సాధ్యం కాదు. ప్రభుత్వం పరిపాలన చేయాలి, పరిపాలన చేస్తుందేగాని వ్యాపారం చేస్తే కష్టం. సరే ఒకసారి, ఇట్లాగే ఉల్లిపాయల ధర పెరిగిందనంటే, మన రాష్ట్ర ప్రభుత్వం మనం వ్యాపారం చేద్దామని రూ.10 కోట్లు పెట్టి తెచ్చారు. నేను లెక్కలు చూసాను. రూ.10 కూడా రియలైజ్ కాలేదు, మొత్తం ఎండిపోయింది. కనుక గవర్నమెంటే వ్యాపారం చేద్దాం, మొదలుపెడదామనంటే అసలుకే మోసం వస్తుంది. అది జాగ్రత్తగా మనస్సులో పెట్టుకొని, ఇంటర్వీనై మార్కెటింగ్ ఆపరేషన్స్‌లో కంట్రోల్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. నేను తమ ద్వారా, తమకు ముఖ్యంగా ఇంత సమయం ఇచ్చి, నేను ఈ నాలుగు మాటలు వివరించే దానికి అవకాశం కల్పించారు. తమరు కృతజ్ఞతలు చెబుతున్నాను. అలాగే గౌరవ సభ్యులందరు కూడా ఒకటిన్నరకు వెళ్లవలసిన వాళ్లం ఇంకో పది నిమిషాలుండి, ఓపికగా విన్నందుకు పెద్దలందరికీ నా హృదయపూర్వకమైన నమస్కారాలు తెలియజేస్తున్నాను. సార్, ఇంకా డిఫరెంట్ మెంబర్సు రెయిజ్ చేసిన ఇష్యూస్ ఉన్నాయి. అవి సాధ్యమైనంత వరకు మామూలుగా డిమాండ్స్

మీద డిస్కషన్లో వారికి ఆ సంబంధిత డిపార్ట్‌మెంట్స్ ద్వారా జవాబులు చెప్పించే ప్రయత్నం చేస్తాను. ఇంకా ఏమైనా ఉంటే, వారికి సంబంధం లేకుండా ఉన్నవి ఉంటే జవాబులు కూడా తెప్పించేదానికి ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ స్పీకర్ః చిరంజీవి గారూ... షార్ట్‌గా క్లారిఫికేషన్స్ ఏమైనా అడుగుతారా? వాళ్లు (విపక్ష సభ్యులు) ఓపికగా విన్నారు. We have to respect them also (to ruling party members). Don't make it very long Chiranjeevi garu.

శ్రీ కె.చిరంజీవి : అధ్యక్షా, ఇందాక గౌరవ మంత్రిగారు మాట్లాడిన మాటల్లో నాకు మా తల్లి గుర్తుకొచ్చింది. మీ నాన్నకేంట్రా.. సంపాదించి ఇచ్చేస్తారు, సెలంతా ఎలాగ బడ్జెట్ గడపాలి, ఎలాగ సర్దుకోవాలి అని చాలా సతమతమవుతుంటాను అనింది. పన్నులు విధించకూడదని చెప్పేసి, మన ముఖ్యమంత్రిగారు చెబుతారు. ఆయనకేం పోయింది పన్నులు విధంచకపోతే హాయిగా ఉంటారు, కాని ఎక్కడలేని బాధ నాకే అని రోశయ్యగారు అంటుంటే, గబుక్కన మా అమ్మగారు నాతో చిన్నప్పుడు అనే మాట నాకు గుర్తుకొచ్చింది. ఇది నిజంగా చాలా కష్టసాధ్యమయ్యిందే, కష్టతరమయ్యిందే కాని, సాధ్యమైనంతవరకు మీ అపార అనుభవాన్ని జోడించి, చాలా చక్కగా చేసారని మిమ్ములను అభినందిస్తూ, ఎన్నో క్లారిఫికేషన్లు .....

(ఈ సందర్భంలో అధికార పక్ష సభ్యులు బల్లలు చరుస్తూ హర్షధ్వానాలు తెలిపారు )

ఆపొద్దు, కొట్టండి పర్వాలేదు. ముఖ్యంగా ఇన్ని రోజుల్లోను వారి ముఖంలో ఆ ప్రశాంత వదనం కానివ్వండీ, ఆ వాగ్ధాటి కానివ్వండీ, నాకు చాలా ముచ్చటగా అనిపిస్తుంది. బహుశా కారణం, ఇటుప్రక్క వారెవరూ (ప్రధాన ప్రతిపక్షం) లేకపోబట్టి, ఆ ఇరిటేషను ముఖంలో లేకపోబట్టి, ఆయన ఆలాగున్నారేమో.. కాని, సార్, వారున్నాసరే ఇదేరకంగా మీరు ఉండగలిగితే అన్ని రకాలుగా బాగుంటుంది, మాకు కూడా మిమ్ముల్ని చూస్తుంటే, ఒక ఆరాధనగా ఉంటుంది. ఇదంతా అప్రస్తుతమైనా సరే కొంచెం చొరవ తీసుకొని మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, ఇక బడ్జెట్‌కు సంబంధించి నాన్-ప్లాన్ బడ్జెట్‌లో రూ.63 వేల కోట్లు పెట్టారు. ఈరోజు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయి. వాటిని స్థిరీకరించేందుకు గాను, మార్కెట్ ఇంటర్వెన్షన్ వీటి గురించి, ఏదో ఉల్లిపాయలు అని చెప్పారు గాని, టోటల్‌గా కాయగూరలు అదుపుచేయడం మా బాధ్యత కాదు అని అన్నారు. కానీ, ఏమైనా సరే, ప్రజలేం తింటున్నారో, అవన్నీ కలిపి మీరు ధరలను స్థిరీకరించడం, వారికి అనుకూలంగా ఉంచడం మీ బాధ్యత.

డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి : మా బాధ్యత కాదు అనలేదు.

శ్రీ కె.చిరంజీవిః అంటే కాయగూరలు కూడా ఎక్కడ చూస్తామని మంత్రిగారన్నారు. ప్రతీది ఎక్కడ చూస్తాం అన్నారు, అంటే మార్కెట్. సరే ఏమైనా సరే, అది అనకపోతే గనుక వ్యాపారం అని అన్నారు. పోనీ, వ్యాపారస్తులను కంట్రోల్ చేయడం అనేది కూడాను, వాళ్ల ధరలను కంట్రోల్ చేయడమనేది కూడా మీ బాధ్యతగా తీసుకుంటే గనుక ఎంత బడ్జెట్‌లో మీరు ధరల స్థిరీకరణ కోసం మీరేమైనా ఆలోచిస్తున్నారా? అలాగే ఎక్కువ మంది ప్రజలు ఆధారపడే వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందనే విషయం అందరికీ తెలుసు. ముఖ్యంగా ఇప్పుడు కరువు కూడా విలయతాండవం చేస్తోంది. ఇందులో 4.5 శాతం నుంచి 2.52 శాతానికి పడిపోయిందని తెలుసు, ఇలా సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగానికి, నిధులు పెంచుతారా? లేక కోతలు

విధిస్తారా? నిధులు పెంచాలని మేము డిమాండ్ చేస్తున్నాం. అలాగే, మద్యం మీద ఒక వెయ్యి నాలుగు వందల అరవై కోట్లు గత సంవత్సరం ఆదాయాన్ని ఆర్జిస్తున్నారన్నారు. అమ్మకాలు పెంచకుండా, ఆదాయాన్ని పెంచుకునే ఆలోచన ఏదైనా ఉందా? దానికి గాను, మరిన్ని షాపుల్ని పెంచి ఆదాయాన్ని పెంచుకోవాలనుకుంటున్నారా? మరి బెల్టు షాపులు తీసివేసేవిషయంలో మీరు ఎలాంటి స్టాండ్ తీసుకుంటున్నారనేది ఒక క్లారిఫికేషన్ కావాలి.

అలాగే, సంక్షేమం విషయంలో, సంక్షేమ కార్యక్రమాలు తగ్గించమని, యథావిధిగా కొనసాగిస్తామని చెప్పారు. ఇంతకు ముందు కేటాయించిన నిధులలో కోత పెట్టి, అన్ని సంక్షేమ కార్యక్రమాలను తగ్గించకుండా ఎలా కొనసాగిస్తారు అనే దాని మీద. అలాగే, బడ్జెట్‌లో మీరు రెండు లేదా మూడు ప్రాజెక్టులకు జాతీయ హోదా కల్పించాలని, అక్కడ ఆ విధంగా నిధులను రాబట్టాలని అన్నారు. జాతీయ హోదా అనేది ఎక్కడో ఇంకా నమ్మకంగా ప్రజలకు లేదు, దీని మీద ఆశాభావం మాత్రం వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కేంద్రం వాటికి జాతీయ హోదా కల్పించకపోతే, వాటిని పూర్తిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన నిధుల్ని ఏవిధంగా సమీకరిస్తుంది?

అలాగే, మధ్యాహ్నభోజన పథకం చూస్తే, ఈ పథకం పేదలకీ, వారి కుటుంబంలో పుట్టిన విద్యార్థులు చదువుకోవడానికి చాలా ఉపయోగకరం, చాలా చాలా మంచి ప్రోగ్రాం ఇది. ఈ పథకానికి కేటాయిస్తున్న నిధులు సుమారు ఒక వెయ్యి ఏడు వందల కోట్లు, ఇది పూర్తిగా ఖర్చు చేయకుండా కేవలం వెయ్యి కోట్లు మాత్రమే ఖర్చు చేస్తున్న మాట నిజం. ఇది పూర్తి స్థాయిలో కేటాయిస్తారని మేము ఆశించవచ్చా? ఎందుకంటే వాళ్లకు కేటాయిస్తున్న మూడు రూపాయలు వాళ్లకు సంపూర్ణంగా రావడం లేదు. ఎందుకంటే, వంట వండే వాళ్లు కూడాను మూడు రూపాయలకు వండటం కష్టంగా ఉందని చెప్పేసి చాలా మంది వదిలేసి వెళ్లిపోతున్నారు. అది ఏవిధంగా కొనసాగిస్తారనేదొకటి క్లారిఫైచేయాలి.

అలాగే, మన బడ్జెట్లో యువతకీ, మహిళలకీ, మహిళాభివృద్ధికి నిధులుగాని, వాళ్ల ప్రస్తావనగాని నామమాత్రంగానే ఉంది. దీని పైన మీరు నిధులు పెంచుతారా? వాళ్లకు ఏరకంగా సాధికారత కలుగజేస్తారు, ఏరకంగా వారికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగజేస్తారు?

(అంతరాయం)

అంటే ఉద్యోగాల విషయానికి వస్తే, ఐదేళ్ల కాలంలో డెబ్బై ఎనిమిది వేల ఉద్యోగాలకు పైగా కల్పిచామన్నారు. అయితే, బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టులు లక్షా ఇరవై వేలున్నాయని, వాటిని ఐదేళ్లలో భర్తీ చేస్తామని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఎన్ని బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా వున్నాయి, వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారు? అట్లాగే, ఔషధాల బడ్జెట్‌కు సంబంధించి 2006-2007 లో రు. 145 కోట్లు కేటాయించారు. అలాగే 2007-2008 లో రు. 165 కోట్లు కేటాయించారు. అలాగే రోగాలు పెరుగుతున్నాయి, రోగులు పెరుగుతున్నారు, వాళ్ల అవసరాలు పెరుగుతున్నాయి, మందుల ఆవశ్యకత ఉంది, అయినాగాని బడ్జెట్‌ను మాత్రం మళ్లీ అదే రు. 165 కోట్లు కేటాయింపులు కొనసాగిస్తున్నారు గాని, దానికసలు ఎంతవరకు చేస్తారు? మీ ద్వారా వారిని క్లారిఫికేషన్ అడుగుతున్నాను.

మ.1.50

అధ్యక్షా, చిరంజీవి చెప్పిన వాటికి నేను సమాధానం చాలా బ్రీఫ్‌గా చెబుతాను. ఒకటి,ధరల పెరుగుదలను జాగ్రత్తగా గమనిస్తూ ప్రభుత్వం కంట్రోల్ చేయడానికి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ స్కీమ్ ద్వారా ఆపరేట్ చేస్తుందే గాని, ధరలు పెరిగాయని ప్రభుత్వం వ్యాపారం చేయడం మొదలు పెట్టదు. మొదలు పెట్టినప్పుడు ఒకప్పుడు రూ.10 కోట్లు పెట్టి ఉల్లిపాయలు కొనుగోలు చేస్తే దాని నుంచి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి రాలేదు. ఎందుకంటే ఆ ఉల్లిపాయలు మొత్తం ఎండిపోయాయి. ధరలను అదుపు చేయాలంటే ప్రొడ్యూసర్‌కు గిట్టుబాటు ధర రావాలి. కన్స్యూమర్‌కు కూడా మరీ మోతాదు మించకుండా రీజనబుల్‌గా వుండే ధర వుండాలి. ఈ బాధ్యతను ప్రభుత్వం తీసుకొని ఎంతో జాగురూకతతో, ఎప్పుడూ నిర్లక్ష్యం చేయమని చెప్పాను.

రెండవది ఎక్సైజ్ ఆదాయానికి సంబంధించి 2003-2004 సంవత్సరంలో వున్న ఆదాయం రూ.1,914 కోట్లు. ఆ సంవత్సరం రాష్ట్రం మొత్తం ఆదాయం రూ. 26,868 కోట్లు, దీనికి సంబంధించి పర్సెంటేజ్ లెక్క వేస్తే మొత్తం రాష్ట్ర ఆదాయంలో ఎక్సైజ్ ఆదాయం 7.12%. అలాగే, 2009-2010 సంవత్సరంలో మేం అంచనా వేసింది రూ.6,260 కోట్లు. ఈ సంవత్సరం మొత్తం రాష్ట్ర ఆదాయం రూ.78,963 కోట్లు. దీన్ని పర్సెంటేజ్ వైజ్‌గా లెక్క వేస్తే 7.92%.

చిరంజీవి గారు ఎక్సైజ్ గురించి ఏం మాట్లాకపోయినా, మా ప్రభుత్వం ఎక్సైజ్ ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని బాగా పెంచుకుంటున్నారనే అపోహ చాలా మందికి వున్నది. అసలు ఎక్సైజ్ విధానంలో మేం కొత్తగా మార్పు చేసిందేమీ లేదు. మన రాష్ట్రంలో 2005 సంవత్సరంలో 6,594 షాపులున్నాయి. ఇప్పటికి కూడా ఒక్క షాపు పెరుగలేదు. 2005 సంవత్సరంలో లైసెన్సుడు బార్లు 1413 వున్నాయి. ఇప్పుడు ఆ నంబరు కొంత తగ్గి 1363 కు వచ్చాయి కాని పెరుగలేదు. అమ్మకాలకు ఎలాంటి అనధికారిక షాపులు అనుమతించ లేదు. అంటే ఎక్కడైనా అనధికారిక షాపులున్నట్లు ఫిర్యాదులొస్తే ఎక్సైజ్ శాఖ చర్యలు తీసుకుంటుంది.

బెల్టు షాపులను నిరోధించాలన్నది అందరు కూడా అంగీకరిస్తున్న విషయమే. కాని బెల్టు షాపులు లేకపోతే మళ్లీ అక్రమంగా మద్యం తయారు చేసే వారు ఒక్కసారిగా వచ్చేస్తారు. అప్పుడు దాన్ని కంట్రోల్ చేయడం కూడా కష్టం. ఇది వరకు ప్రజలు కల్తీ కల్లు, సారా తాగి అనేక మంది మరణించారు.

అధ్యక్షా, ఈ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేస్తామని అధికారంలోకి రాలేదు. గతంలో మద్యపాన నిషేధాన్ని అమలు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఏం చేసిందో ఒక్కసారి చరిత్ర చూడండి. మేం బెల్టు షాపుల నియంత్రణకు ప్రయత్నం చేస్తున్నాం, అందుకని వాటి సంఖ్య చెప్పాను. బార్ల సంఖ్య పెరగకుండా, లైసెన్సుడు షాపుల సంఖ్య పెరుగకుండా అదుపు చేస్తున్నాం. రాష్ట్ర ఆదాయం ఎట్లా పెరిగిందంటే, అక్రమంగా దారి తప్పిపోయే ఆదాయానికి కొంచెం అడ్డుకట్ట వేసి , కట్టలు బలం చేసి, ఆ ఆదాయం రాష్ట్ర ఖజానాకు రావడానికి గట్టిగా ప్రయత్నం చేసుస్తన్నాము. మాములుగా చిరంజీవి గారు బెల్టు షాపులకు సంబంధించి ఏమన్నారంటే.................

(బెల్టు షాపులకు సంబంధించి నేను ఏమీ అనలేదని చిరంజీవి గారు అన్నారు)

డా.కె. రోశయ్యః-బెల్టు షాపులకు సంబంధించి నేను సమాధానం చెప్పాను అది మీ కోరిక, నా కోరిక మరియు అందరి కోరిక. కాని, అది ఒక మేరకు మాత్రమే చేయగల్గుతున్నాం. రాష్ట్రంలో పూర్తిగా బెల్టు

షాపులు లేకుండా చేయడమనేది కొంచెం కష్టసాధ్యమైన మాట, అయినా కూడా ఆ ప్రయత్నం చేయడానికి ఎప్పుడూ ఎక్సైజ్ శాఖ వుండనే వున్నది.

(బెల్టు షాపులకు కూడా లైసెన్సులు ఇస్తే బాగుంటుందని ఒక సభ్యుడు వ్యాఖ్యానించారు)

డా. కె. రోశయ్య:- బెల్టు షాపులకు లైసెన్సులు ఇవ్వాలంటే ప్రస్తుతం వున్న పాలసీ మార్చాలి. ఇప్పుడున్న పాలసీలో అలాంటి అవకాశం లేదు.

మిస్టర్ స్పీకర్:-ఇంకా మాట్లాడటానికి సభ్యులు అక్బరుద్దీన్, కిషన్ రెడ్డిలు ఇద్దరు వున్నారు. మరి చర్చ కంటిన్యూ చేద్దామా?

డా. కె. రోశయ్య:-అధ్యక్షా, నా రిక్వెస్ట్ ఏమిటంటే మళ్లీ చర్చను పొడిగించారనే అపవాదు కూడా మాకు అవసరం లేదు. కాకపోతే వారేదన్నా షార్ట్‌గా ఒకటి రెండు మాటలు అడిగితే సమాధానం చెబుతాను. డిమాండ్స్ మీద చర్చ వున్నప్పుడు you will get a detailed answer.

మ.2.00

**SRI AKBARUDDIN OWAISI(Chandrayana Gutta)**: Speaker Sir, first of all, I thank you for giving me this opportunity.

Secondly Sir, with due respect, through you, I would like to give a suggestion to the Hon'ble Finance Minister.

Sir, the Hon'ble Finance Minister is presenting this Sixth Budget to the House since the year 2004. Sir, Telugu Desam Party was made to sit for five years in opposition and was again made to sit for another five years in the opposition. So, I personally feel redundant for the Finance Minister to ponder over the dismal performance of Telugu Desam Party Government when it was in Government. Sir, people have given judgment not once but twice. On the other hand, the Congress party Government has considerable achievements to its credit for the past five years, which has been already been spoken about. Therefore, rather than comparing the Telugu Desam party's performance, which was a proven fact, the Finance Minister might have made comparisons with progressive States on their economic performance. He might have compared our State's performance with the performance of Haryana, Maharastra, Tamilnadu

and Karnataka. So let us forget the past, the present, but plan for a much brighter future. Sir, with due respect, I am making this suggestion.

Sir, our Stat e economy is not as rosy as is being presented by the Hon'ble Finance Minister in Budget. In brief for the year 2009-2010. The Hon'ble Finance Minister is repeating the figures, which were already there in the Book and which has already been circulated in the House. When we all are saying that we have to save the valuable time of the House, I think repetition has to be avoided because the books are already there with us.

MR. SPEAKER: Here we have to understand one thing . When we are speaking here, we are addressing not only the House but also for the whole State of Andhra Pradesh. It is not possible for us to supply the books for the whole of Andhra Pradesh. That is the reason why, when we speak, we quote figures so that the people of the entire State will know about it.

SRI AKBARUDDIN OWAISI: Sir, we are also having a website…

MR. SPEAKER: But, not all people are educated. Therefore, not every body can read it; not every body can go through it..

SRI AKBARUDDIN OWAISI: Sir, if we go on arguing on this, there is end to it. Sir, you are a senior Member you can well argue on that and Hon'ble Finance Minister is an expert in argument. Therefore, I cannot argue with him. But sir, I want to be realistic and feel that when the figures were already given, there is no reason why….

MR.SPEAKER: Your suggestion was well taken.

SRI AKBARUDDIN OWAISI: Sir, a comparison from 1999 was mentioned in this book. Even the 1995 is also there. The information with

regard to debts is there, loans are there. Everything was mentioned. That was the reason I made the suggestion, that too with due respect….

MR.SPEAKER: Kindly, continue the debate.

SRI AKBARUDDIN OWAISI: Sir, first I would like to refer to Power Sector. Sir, it is most important to ensure 12% energisation target and to have a 9% growth. However, the Government has not made enough provision in the Budget to the power sector. But the Hon'ble Finance Minister in his reply stated that Rs.10,936 Crores were earmarked for A.P. Genco and A.P. Trasco for free power distribution and Rs. 1230 Crores to increase the power supply from 7 to 9 hours. But, the Budget allocation made in this regard was only Rs.6040 crores, which is totally insufficient. We should also keep in mind that during the coming years, we have to provide large extent of power for lift irrigation purpose. We should also keep in mind the increasing cost considerations in this regard during future years. In this connection, through you, I would like to bring to the notice of the Hon'ble finance Minister the pattern being followed in Tamil Nadu State under a separate scheme. There, the power being provided to farmers would be generated through Solar Energy. Through you, I would like to request the Hon'ble Minister to kindly look into this suggestion, because solar energy is much cheaper and perennial and would greatly reduce the Governmental spending on power.

Sir, I would like to bring to the notice of the House another point. Recently a recruitment was made for 52 Sub-Inspectors posts in the Hyderabad city. Only, two Muslims candidates were selected for the above posts along with others. But, they could not go through the final selection on the pretext that they do not know Telugu. Sir, even with regard to IAS, and IPS Selection, the probationers were asked to learn the local language during the probation period. Through you, I would request the Government to provide similar procedure in our recruitment

pattern also. Sir, unlike Andhra Muslim, Hyderabad Muslim is not aware of Telugu. Therefore, while selection, they may be asked to learn Telugu during the probation period.

Sir, for the past five years, I am pleading in this House for the constitution of a official Language Commission for Urdu, which so far has not been materialized. Sir, there should be an Official Language Commission for Urdu to monitor Urdu being implemented as Second Official Language, In fifteen districts where Urdu was declared as the Second Official Language. Sir, even though Urdu was given such a status, its implementation was tardy. Either in the Secretariat or in the district offices, nobody is there to read an application given in Urdu. In our Assembly, also similar position is existing. Therefore, through you, I would request the Government to kindly constitute an Official Language Commission for Urdu as early as possible.

Sir, another most important thing that the Hon'ble Finance Minister has forgotten to mention is about the Prime Minister's 15 Point Revised Programme and the implementation of Sachar Committee Report. Sir, the Prime Minister's 15 Point Programme is a beautiful programme and worthy of implementation. Through you, I would request the Government to kindly look into both these aspects.

Sir, I want to say a few words with regard to DSC-2006. Sir, the posts of Urdu Teachers have to be in the denotified and it is pending for the past three years. I would also like to know about the recent DSC recruitment wherein we are going to recruit 52,000 teachers. Had there been any recruitment of Urdu teachers in the said DSC ? I want to know about this from the Government during the reply.

Sir, next I want to talk about Irrigation Projects. Through you, I would like to know from the Government, the detail information pertaining

as to how many Irrigation Projects were completed and are going to be completed in the coming five years. If delay was there, I would like to know from the Government, the reasons for the said delay and the cost over runs accrued due to such delays. I would also like to know about the requirement of power with regard to Lift Irrigation and like to know as to how the Government is going to meet such a heavy requirement.

Sir, about Indiramma Programme,

(BELL)

Sir, I will conclude it. With regard to this programme I want to make a suggestion. Under this scheme four lakhs beneficiaries were identified. I want to know the progress made in this regard.

Sir, with regard to Rajiv Gruha Kalpa Programme, nearly 88,000 people have submitted their applications along with necessary fees. But, the implementation of this programme was no where to see. Sixty Crores of rupees have been collected from the people and sofar no House has been delivered to them. They are still paying rents. The reason for the delay, as I found was that no Government land is available within Hyderabad and Ranga Reddy Districts. For the past four years, the Government is trying for the same, but could not succeed. Therefore, the Government has left with no choice but to identify the land beyond the limits of GHMC. Through you I request the Government to take up the scheme outside the GHMC limits, at the earliest, so as not to cause any inconvenience to the above 88,000 people, who mainly constitute the salaried class.

Sir, though the Government is extending the economic assistance to the Minorities, it is not enough hence, needs to be further extended. I will suggest that more credit should be extended to the self-help groups, extending the limit imposed for scholarships, economic assistance to mass

marriages. etc., should also be added in this list. I also strongly feel, that the budget allocation for Minorities should be increased considerably. Sir, this year, the Central Government assistance is to the tune of Rs. 45 crores . If you remove this amount from the total allocation made to Minorities, the figure is the same as was being allocated during the previous year.

Sir, there is every need to increase the annual income limit earmarked for giving scholarships. There is every reason to increase it from Rs. 1 lakh to Rs. 2 lakhs, mainly keeping in view the present day income levels. Sir, when I was entering the House, I had a talk with a Police personnel who has requested me to raise this issue on the Floor of the Assembly. He stated " Akbar Saab, I receive a salary every month to the tune of Rs. 18,000 including all allowances. Therefore, my children are not in a position to receive scholarship benefit, because I was kept out of the income limit. Though my children badly need the benefit, they could not get it due to existing income limit. Sir, there is every reason to raise the income level from Rs. 1 lakh to 2 lakhs, so as to bring in more genuine cases into its fold. Kindly speak about it in the House." Sir, he requested me like that.

Sir, particularly, at a time, when the global economic melt down is existing, in our State nearly 1 lakh Engineering graduates are coming out of our Engineering Colleges every year. To provide them job avenues is not an easy task. Therefore, mushrooming of new colleges further aggravates the situation. Therefore, I request the Government to kindly keep this aspect in mind. Sir, the teaching faculty in colleges is not upto the mark. WE are also having a great dearth in teaching staff. I request the Government to kindly look into this.

Through you I would also like to know the information from the Government on 260 projects they have taken up under JNNURM with

Rs.12,224 crores. I want to know the share of Hyderabad in that. Sir, the Government is talking about bringing in Godavari Waters, but I would like to know as to what has happened to Krishna Waters Phase-III. I also would like to know the budget allocation made for Godavari waters. I would also like to know as to what happened to MMTS Phase-II , which needs 100 crores of rupees.

Next Sir, the sanctioned strength with regard to upkeep of law and order, including all ranks is 1,29,707. Through you, I would like to bring to the notice of the Government that leaving aside all the ranks, the real force was only 97,088.

మ.2.10

The total number of vacancies are as high as 32,619. Will the Government spell out the time-bound programme to fill up these vacancies? This insistence is because of law and order problem which is prevailing in the State. I hope that I will get answers from the Hon'ble Minister.

Thank you very much.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: అధ్యక్షా, కొద్దిగా సమయం ఇవ్వలసిందిగా కోరుతున్నాను. వ్యవసాయ రంగం తరువాత అత్యధిక సంఖ్యలో ప్రజలు ఈ రోజు చేతి వృత్తుల మీద ఆధారపడి వున్నారు. మీరు లక్ష కోట్ల రూపాయలు బడ్జెటు పెట్టారు అందులో చేతి వృత్తుల వారికి కేటాయించింది ఎంత? నేను ఆరోపించడం కాదు రాజకీయాలకు అతీతంగా సూచన ఇస్తున్నాను. ఎందుకంటే అత్యంత వేగంగా వస్తున్నటువంటి ఆర్థిక, రాజకీయ, సామాజిక మార్పులు కారణంగా గీత కార్మికులు, చేనేత కార్మికులు, విశ్వబ్రాహ్మణులు, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, నాయిబ్రాహ్మణులు, గొర్రెల పెంపకందార్లుకు మనం వాళ్ల గురించి బడ్జెటులో ఎక్కడైనా ఏమైనా పొందుపొర్చామా? వాళ్లకు నామమాత్రంగా కూడా ఏరకమైనటువంటి స్వయం ఉపాధి పథకాలకు సంబంధించి బడ్జెటులో పొందుపర్చలేదు. అత్యధికమైన జనాభాలో లక్షాలాదిమంది ఈ వర్గాల మీద ఆధారపడినటువంటి ప్రజలు వున్నారు. వీళ్లకి స్వయం ఉపాధికి సంబంధించి ఏరకంగాను ఏర్పాటు చేయలేదు. కొన్ని కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు అవి ఉత్సవ విగ్రహాలుగా వున్నాయి. హైద్రాబాదు సిటిలో 80 లక్షల మంది వుంటే అందులో 6 నుంచి 7 లక్షల మంది రజకులు వుంటే దోభి ఘాట్సు గురించి 50 లక్షల రూపాయలు గత సంవత్సరం ఇచ్చారు. 2,3 దోభి ఘాట్సు కూడా రావు. ఇది నేను నిర్మాణాత్మకంగా చెబుతున్నాను. రజకుల సహకార సమాఖ్య, వడ్డెర సహకార సమాఖ్య, గీత పారిశ్రామిక సహకార సమాఖ్య, మత్స్యకారుల సహకార సమాఖ్య, గొర్లె పెంపకం దార్ల సమాఖ్య ఈ రకంగా చాలా సమాఖ్యలు పెట్టారు అసలు ఏమి చేశాము? ఏమి ఇచ్చాము అనే ఆలోచన చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇన్ని వేల రూపాయలు ఖర్చు పెడుతున్నప్పుడు, వాళ్ల స్వయం ఉపాధి కోసం ఒక రజకునికి ఒక ఇస్త్రీ పెట్టె ఇవ్వలేని పరిస్థితిలో వున్నాము. కల్లు గీత కార్మికులకు సంబంధించి ఆధారపడిన గౌడ, ఈడ, చెట్టిబలిజ, గుండ్ల, కులాలకు ఎలాంటి మూల ధనం లేకపోయిన కారణంగా అనేక రకాలుగా భూములు కేటాయించి చెట్లు పెంచే కార్యక్రమం చేయాలి. చేపలు

పట్టేటటువంటి అగ్నికుల క్షత్రియ, బెస్త, గంగపుత్ర, జాలరి వీళ్లకి సంబంధించి మనం ఎంత కేటాయింపు చేశాము. వాళ్లకి వలలు ఇస్తున్నామా? మార్కెటింగ్ సౌకర్యం ఇస్తున్నామా? దానికి సంబంధించి బడ్జెటులో స్వయం ఉపాధికి ఎంత కేటాయించాము నేది ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. మట్టి పనిచేసే వారికి ఉప్పర, వడ్డెర ఇట్లాంటి వాళ్లకి ఆధునికమైన పనిముట్లు, యంత్రాలు సరఫరా చేయాలి. వాళ్లకి ఆ రకంగా చేసినట్లయితే చిన్న, చిన్న కార్యక్రమాలు చేయడానికి అవకాశం వుంటుంది. బంగారం పనిచేసేటటువంటి కమ్మరి,కంచెర,విశ్వబ్రాహ్మణ, వాళ్లకి మనం ఏమి చేసినాము? వాళ్లకి మెజారిటి సెక్టారు వుంది వాళ్లకి బడ్జెటులో ఎంత కేటాంపు చేశారు. రోశయ్యగారిని ఈ విషయంలో ఆలోచన చేయవలసిందిగా కోరుతున్నాను. రజకుల కొరకు ఇంతకుముం దే చెప్పాను చిన్న చిన్న వాషింగ్ మిషన్సు, ఇస్త్రీ పెట్టెలు ఇచ్చినట్లయితే చాలా ఉపయోగపడుతుంది. ఆ రకంగా ఆలోచన చేయాలి.దూదేకుల వాళ్లు వున్నారు, నూరుపాషా, లడ్డా, పింజార్లు వీళ్లకి సంబంధించిన యంత్ర పరికరాలు కేటాయించడం, ప్రభుత్వ ఆసుపత్రులు, హోటల్సు, హాస్టల్సు , బెడ్లు తీసుకోవచ్చు కాబట్టి ఈ రకమైన దూదేకుల వాళ్లకి సహకారం చేస్తుంది. కుండలు చేస్తున్నటువంటి కమ్మరి,కుమ్మరి,వారికి ఆధునికమైన పరికరాలు కోసం ఎంత కేటాయించాము? పింగాణి పనులు, అలంకారి , హస్తకళలకు ట్రైనింగ్ ఏమైనా ఇచ్చామా? నాయిబ్రాహ్మణులకు గ్రామీణ ప్రాంతాలలో సెలూన్సు , బ్యూటీపార్లర్ అధునాతనమైన పరికరాలు సమకూరుస్తే బాగుంటుంది. తాండ కులస్తులు, ఆరికటిక, మేదర, మేదర వాళ్లు బుట్టలు అవి నేస్తారు. వీళ్లకి తక్కువ ధరకు వెదురు రాని పరిస్థితి వున్నది. ఈ రోజు పేపర్ ఇండస్ట్రీకి ఎంత ధరకు ఇస్తున్నామో వీళ్లకి అంతే రేటుకు ఇస్తున్నారు. కాబట్టి మేదర, గుండ్ల , గలబా ఇలాంటి వాళ్ల కోసం ఆలోచన చేయాలి.

బి.సి. వెల్ఫేర్ కార్పొరేషన్ వారు 2004-05 సంవత్సరంలో 23 మందికి లోన్సు ఇచ్చారు, 2005-06లో 27 మందికి లోన్లు ఇచ్చారు. ఇంత కన్నా అన్యాయం ఏమి వుంటుంది? 2006-07లో 109 మందికి, 2007-08లో 61 మందికి ఈ సంవత్సరం ఇప్పటివరకు 43 మందికి లోన్సు ఇచ్చింది. నేను ముఖ్యమంత్రి అయితే బడ్జెటు మొత్తం వాళ్లకే అంకితం చేస్తాను. ఈ రోజు రోశయ్యగారు మాట్లాడిన కొన్ని విషయాలలో నేను చాలా బాధపడుతున్నాను. బార్లు పెంచలేదన్నారు. నేను ఈ రోజు రోశయ్యగారికి చూపిస్తాను, సాయంకాలం వారు, నేను మామూలు కార్లో ఇద్దరం వెళ్తాము. ప్రతి వైన్ షాపు కూడా బారుగా మారిన విషయం .పోలీసులు వుంటారు, పోలీసు స్టేషన్ ప్రక్కన వుంటుంది. రోడ్ల మీద ఏ రకంగా త్రాగుతున్నారు మీరు కొత్తగా బార్లకు పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం లేదు. ప్రతి వైన్‌షాపు బారు అయినటువంటి విషయాన్ని, మీరు సాయంత్రం 7 గంటల తరువాత వైన్ షాపుల దగ్గర చూడండి ఎక్కడ స్కూటర్సు, ఎక్కడ జనం షాపుల దగ్గర వుంటే అది వైన్ షాపు అనుకోవచ్చు బోర్డు కూడా చూడవలసిన అవసరం లేదు. హైద్రాబాదులో ఎక్కడ చూసినా సరే ఏ దుకాణం దగ్గర 8గంటల నుంచి 10 గంటల మధ్య జనాభా ఎక్కువ వుండి కిక్కిరిసిన షాపులు వుంటాయి. ఈ విషయంలో ఆలోచన చేయాలి. రోశయ్యగారు సాయంత్రం నాతోబాటు వచ్చినట్లయితే ఎక్కడో అవసరం లేదు మన అసెంబ్లీకి కిలోమీటరు దూరంలో ఉన్నటువంటి షాపులు మాత్రము చూపిస్తాను నేను.

ఈ రోజు ప్రతిపక్షాలు ఎక్కువగా వున్నారని చెప్పి మీరు ఎసిడిపి ఫండ్సు తీసివేశారు. నా నియోజకవర్గంలో ఎసిడిపి లేకున్నా రోశయ్యగారియొక్క సహాయసహకారాలతో నేను నిధులు తెచ్చుకొనే శక్తి నాకు వుంది. 147 మంది కొత్త శాసన సభ్యులు వున్నారు . లక్ష కోట్ల రూపాయల బడ్జెటులో సంవత్సరానికి కోటి రూపాయల చొప్పున 300 కోట్ల రూపాయలు అవుతాయి అవి ప్రజలకు ఉపయోగపడుతాయి. కొత్త శాసన సభ్యులు అన్నీ పార్టీలలో వున్నారు. రెండు కోట్ల రూపాయులు ఇవ్వడం లక్ష కోట్ల రూపాయల్లో ఇది పెద్ద

గొప్పకాదు. మా పార్టీ నుంచి ఇద్దరమే మాకు ఏమి ప్రాబ్లమ్‌లేదు. ఫైట్ చేసి డబ్బు తెల్చుకుంటాము. కొత్త శాసన సభ్యులు చాలా మంది ఉన్నారు రెండు కోట్ల రూపాయలు చొప్పున 600 కోట్ల రూపాయలు ఇచ్చినట్లైతే శాసన సభ్యుల నుంచి ప్రజలు సహాయం కోసం చూస్తున్నారు. కొన్ని అర్జెన్సీ పనులు వాళ్ల ఆలోచన మీద జరగవలసిన అవసరం వుంది. ప్రతిపక్షాలు ఎక్కువ మంది వున్నారని ఆలోచన చేయడకుండా, ఎవరైనా ఎప్పుడు కూడా మనం ప్రజాప్రతినిధులం ప్రజలకు జవాబుదారి మనం కాబట్టి ప్రజలకు సంబంధించినటువంటి పనులు చేయడానికి ఉపయోగ పడతాయి కాబట్టి ఎసిడిపి ఫండ్సును పునరుద్దరించాలని మీ ద్వారా ఆర్థిక శాఖ మంత్రిగారిని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

©డా. ఎన్.జయప్రకాష్ నారాయణ్: అధ్యక్షా, మీ సంగతి ఏమో నాకు తెలియదు, ఆర్థిక శాఖ మంత్రిగారి సంగతి తెలియదు నాకు మాత్రం ఆకలి వేస్తుంది. సభా సహనాన్ని నేను పరిక్షించ దల్చుకోలేదు. చాలా క్లుప్తంగా, నిర్దిష్టంగా వివరాలు కీలకమైనవి కోరుతున్నాను. రోశయ్యగారు మాకు తొందరపడిపోయి చెప్పవద్దు. నేను మాట్లాడేది కొంచెము ప్రభుత్వంతో లోతుగా పరిశీలించండి.
మ.2.20

అధ్యక్షా, మొట్టమొదట విద్యుత్తు రంగంలో పంపిణీ భయంకరముగా వుండటం చేత నష్టాలు పెరుగుతున్నాయి. గత సంవత్సరం రు.2,300 కోట్లు సబ్సిడీ వున్నదని, రోశయ్య గారు చెప్పారు. రు.6,040 కోట్లు అయింది. నేను నిన్న నా ప్రసంగంలో ప్రస్తావించాను. ఖచ్చితంగా ఈ సబ్సిడీలు వచ్చే అయిదు, ఆరు ఏళ్లలో సంవత్సరానికి రు.15 వేల కోట్లు పెరుగుతుంది. ఈ రాష్ట్ర భవిష్యత్తు అంధకారం అవుతుంది. ఇప్పటికైనా విద్యుత్తు పంపిణీని బాగుచేయడం కోసమని మీరు స్పష్టమైన పథకాలను చేపట్టి దానికి నిధులు కేటాయిస్తారా? ఇంతకు ముందే ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల గురించి రోశయ్య గారు చెప్పారు. లోక్‌సత్తా గతంలో పంపిణీ కోసం అని చెప్పి, సబ్ స్టేషన్స్‌లో కొన్ని ఫీడర్ లైన్స్ తీసుకుని మేము విద్యుత్తులో ఆదా చేయగలిగాం, ఇరవై నాలుగు గంటలు విద్యుత్తును వ్యవసాయేతర అవసరాల కోసం గ్రామాల్లో ఇచ్చేటటువంటి పరిస్థితి వచ్చింది, అవినీతి (corruption) పూర్తిగా ఆగిపోయింది. అందుకనే మేము చెప్పేదేమిటంటే, రాష్ట్రములో తక్కువ ఖర్చుతో సబ్సిడీలను తగ్గించి రైతులకు న్యాయం చేయవచ్చు. దయచేసి దానికోసం పూనుకోండి. కేవలం ఎక్కువ విద్యుత్ ఉత్పత్తి మాత్రమే పరిష్కారం కాదు. రెండవది ఇవాళ గ్యాస్‌ను గురించి వివరంగా రోశయ్య గారు చెప్పే ప్రయత్నం చేశారు. గత మూడు రోజులుగా నేను జీరో అవర్‌లో నోటీసు దీని కోసమని ఇచ్చాను. నా బడ్జెట్ ప్రసంగంలో క్లుప్తంగా ప్రస్తావించాను. బడ్జెట్‌లో మచ్చుకైనా, లేదా ఆర్థిక శాఖా మంత్రి గారి ప్రసంగంలో, వారి సమాధానంలో, మచ్చుకైనా గ్యాస్ గ్రిడ్ కోసం మేము నిధులను ఈ బడ్జెట్‌లో కేటాయిస్తాం, దీని మీద ప్రస్తావించ వద్దు అని అంటారని మేము ఆశించాము. గుజరాత్ రాష్ట్రంలో ఏడు లైన్లను గ్యాస్ లేకపోయినా, ఎక్కడ ఎలా వస్తుందో చూద్దాం, ఏదో ఒక రకంగా కావాలంటే దిగుమతి రూపంలో లేదా ఇతర రాష్ట్రాల నుంచో అని ఆలోచించి ప్రభుత్వం ఏడు గ్యాస్ లైన్లను ప్రత్యక్షంగా జి.పి.సి.ఎల్. వారు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో కలిపి అటు బొంబాయి ఇటు ఢిల్లీకి కూడా కలుపుతూ ఏడు గ్రిడ్‌లను వారు ఏర్పాటు చేసుకున్నారు. దయచేసి మన రాష్ట్రంలో గ్యాస్ గ్రిడ్ కోసమని కనీసం రు. 1,000 కోట్లైనా లేదా రు.100 కోట్లు అయిన మీరు నామినల్‌గా బడ్జెటులో చూపితే, ఈ సంవత్సరమే మీరు అవసరమైతే సప్లిమెంటరీ గ్రాండ్స్‌లో రు. 2,000 కోట్లైనా, రు.3,000 కోట్లైనా చేయవచ్చు. దేశ భవిష్యత్తుకు గాని, రాష్ట్ర భవిష్యత్తుకు కీలకమైన అవసరం. రోశయ్య గారు చెప్పినట్లు మాకు ఇవ్వండి, ఇవ్వండి అంటే లాభం లేదు. వినియోగించుకునే పరిస్థితి

© An astersik before the name indicates confirmation by the Member.

మనకు లేకుంటే, ఇందాక మీరు రిటైల్ డిస్ట్రిబ్యూషన్ గురించి మాట్లాడుతున్నారు గృహావసరాల కోసం అని, కాని పారిశ్రామిక అవసరాల కోసమని రాష్ట్రంలో అన్ని ప్రాంతాలకు ఈ గ్యాస్ గ్రిడ్‌లను తీసుకొని వెళ్లకపోయినట్లైతే రాష్ట్రం తీవ్రంగా నష్టపోతుంది. కేవలం ఒకరిని ఒకరు అనుకుంటే లాభం లేదు. భవిష్యత్తును రక్షించుకుందాం. దయచేసి ఆర్థిక మంత్రి గారు ఈ బడ్జెట్‌లో దీని కోసం ఇప్పుడు ఎంతో కొంత బడ్జెట్‌లో కేటాయింపులు చూపించండి. తర్వాత సంప్లిమెంటరీ గ్రాంట్స్‌లో పెంచండి. మూడవది అయ్యా, స్థానిక ప్రభుత్వాల గురించి మచ్చుకు కూడా ఈ సభలో ప్రస్తావన లేదు. అధికారంలో వున్న పార్టీ వారుజాతీయ స్థాయిలో రాజ్యాంగాన్ని సవరించారే, రాజీవ్ గాంధీ గారికి మళ్లీ మళ్లీ దాని ఆపాదిస్తున్నారే, స్థానిక ప్రభుత్వాలకు ప్రత్యక్షంగా నిధులు ఎప్పుడు ఇస్తారు? ఎంత ఇస్తారు? ఎందుకని తలసరి గ్రాంట్‌కు రు.1,000 స్థానిక ప్రభుత్వాలకు ఇవ్వడానికి సంకోచిస్తున్నారు? గత సంవత్సరం 7వ చట్టాన్ని మీరే చేశారు. ఈ రాష్ట్రంలో కూడా జవహర్‌లాల్ నెహ్రూ అర్బన్ రెన్యూ మిషన్‌లో వున్నటువంటి ఈ కండిషన్‌ల కారణంగా, పట్టణాలలో వార్డ్ కమిటీలు అన్నారు. దానిలో కూడా నిధుల గురించి ప్రస్తావన వచ్చింది. ఎందుకని మీరు చేసిన రాజ్యాంగాన్నే మీరు అవమానిస్తున్నారు, ఎందుకని చట్టాలను ఉల్లంఘిస్తున్నారు? ఎందుకని తలసరి నిధిని ప్రతి పంచాయితీకి, మునిసిపాల్టీకి ప్రత్యక్షంగా ఇవ్వడానికి సిద్ధపడడం లేదు? దయచేసి దానికి కేటాయింపులు చేపట్టాలి. నాలుగవది మద్యం గురించి ప్రస్తావన వచ్చింది. మేము కోరేదొకటే, పెద్దలు చిరంజీవి గారు ప్రస్తావించారు, మిత్రులు కిషన్ రెడ్డి గారు ప్రస్తావించారు. మద్య నిషేధాన్ని గురించి ఈవేళ ఎవరు మాట్లాడడం లేదు. కాని, మద్యాన్ని నియంత్రించాలంటే మీరు ఆక్షన్లు ఆపాలి. ప్రభుత్వం మీద నా ఆరోపణ ఏమిటంటే గతంలో చేసిన వాళ్లను వంకగా చూపెట్టి మద్యాన్ని త్రాగించి దాని ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడం విధానంగా రూపొందిస్తున్నారు. ఇది క్షేమకరం కాదు. నిషేధం బహుశా ఈ దేశంలో పనిచేయదు, ఒప్పుకుంటున్నాను. కాని, త్రాగడం వల్ల లక్షల కుటుంబాలు, ఏ లక్షల కుటుంబాలకు మీరు వేల కోట్ల రూపాయలు కేటాయింపులు చూపిస్తున్నారో, ఆ లక్షల కుటుంబాలు నాశనం అవుతున్నాయని గుర్తించి కనీసం మీరు ఆ ఆక్షన్‌లు (వేలంపాటలు) ఆపండి, ఆ ఆక్షన్‌లు వున్నంతకాలం , రు.2 కోట్లకు పాడుకున్న తర్వాత ఎంత గొంతు చించుకున్నా లాభం లేదు. బెల్ట్ షాప్‌ల కోసం నేను ఉద్యమం చేసినా లాభం లేదు. ఆ ఆక్షన్‌లు ఆపి, ప్రభుత్వం నిర్వహించే ఆ అధికారాన్ని పంచాయితీల చేతులలో పెడితే తప్పు, ఇందాక రోశయ్య గారు అన్నారు. ఏమండీ బెల్ట్ షాప్‌లు కూడా లేకపోతే ఇల్లిసిట్ లిక్కర్ వస్తుందోమో అని అయ్యా, దానిని నియంత్రించే విధానం ఇది కాదు. మన అసమర్థతతో, మన అవినీతితో, మన లోపాలతో ప్రజలను బలిచేయవద్దు. పంచాయితీలకు అధికారం ఇవ్వండి. పంచాయితీలు మద్యనియంత్రణని నిర్వహించలేకపోతే పంచాయితీలను రద్దు చేయండి. స్థానిక సంస్థలు బలంగా వుండాలని పోరాడే నేను చెబుతున్నాను. పంచాయితీలు నిర్వహించలేకపోతే పంచాయితీలను రద్దు చేయండి. అంతేగాని, బెల్ట్ షాపులు పరిష్కారం కానే కాదు. ఇంకా ఇరిగేషన్, ఇరిగేషన్‌కు నేను పూర్తిగా అనుకూలం. కాని, కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ లేకుండా ఎంత ఖర్చు పెడుతున్నాం, ఎంత ఫలితం వస్తున్నది లెక్క లేకుండా, పూర్వ కాలం జమిందారి లాగ కాకుండా వంద రూపాయల నోట్‌తో సిగరెట్ వెలుగించుకున్నానని నేను అన్నట్లైతే ఆస్తులు హారతి కర్పూరం అయిపోతాయి. మనం సంపాదిస్తున్న ఆస్తులు కేవలం వాపును బలుపుగా చూపిస్తున్నాయి. అందుచేత సెంట్రల్ వాటర్ కమిషన్(సిడబ్ల్యూసి) చేత కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ ప్రతి ప్రాజెక్టుకు కూడా చేయించండి. జాతీయ స్థాయిలో సెంట్రల్ వాటర్ కమిషన్ వున్నది. మన దేశంలో మన ప్రభుత్వము, వారితో కూర్చొండి. బేషజాలకు పోకండి. ప్రష్ఠకు పోకండి. ఏదో మాట అన్నాం కాబట్టి పిచ్చి పథకాల జోలికి పోవద్దండి. అంతకంటే ప్రత్యామ్నాయ పథకాలు తక్కువ ఖర్చుతో వున్నాయి. మీరు సిడబ్ల్యూసితోనే చేపట్టండి. వారితో కూర్చొని మీ కాస్ట్ బెనిఫిట్ అనాలసిస్ _ఆలోచించి, పెట్టే ఖర్చుకు ఫలితం వచ్చే విధంగా ఏర్పాటు చేస్తారా, లేదా? ఇంకా వ్యవసాయ ధరల

గురించి, మార్కెట్ ధరల గురించి ప్రస్తావన వచ్చింది. రోశయ్య గారు ఒక మాట అన్నారు. చాలా సంతోషంగా వుంది. ఇక్కడ వ్యవసాయ ధరల గురించి మాట్లాడడం లేదు. ఎంతసేపు వినియోగదారుడి ధరలు గురించి మాట్లాడుతున్నారు; గాని, వ్యవసాయ ధరల గురించి మాట్లాడడం లేదు. రైతులకు వచ్చే గిట్టుబాటు ధరల గురించి మాట్లాడడం లేదు. ఒక నోట ఈ మాట మాట్లాడుతున్నాం. మరునాడు ఇంకొక మాట మాట్లాడుతున్నాము. ఈ మార్కెట్లను పూర్తిగా రైతుల పరము చేసి, మార్కెట్ సెస్‌తో_మార్కెట్ స్టెబిలైజేషన్ రైతు కోసమని ఏర్పాటు చేస్తారా, లేక ఆ డబ్బును ఖజాన పరంగా చేసి, ఇప్పటిలాగే ఆ డబ్బు ఎటుపోతుందో దేవునికి కూడా అర్థం కాకుండా, రైతులు నష్టపోయినప్పుడు రైతులు మరల చనిపోతే, మరల ఈ లక్ష రూపాయలు ఇస్తామని అంటారా, దయచేసి ఆ _మార్కెట్ సెస్ ఈ మార్కెట్ కోసమే వుండాలి. మార్కెట్ సెస్‌తో మార్కెట్ స్టెబిలైజేషన్ కోసమని నిధిని ఏర్పాటు చేయండి. ఆ డబ్బును వారికి కేటాయించండి, చట్టాన్ని మనం ప్రస్తుతం ఉల్లంఘిస్తున్నాము. ఖజాన డబ్బును మనం ఖర్చు పెట్టి వేసి. ఇంకా చివరి అంశం విద్య, ఆరోగ్యం ప్రధానమని అంటున్నాము. విద్య విషయంలో ఇప్పుడే స్కూల్ ఎడ్యూకేషన్ గురించి ఇప్పుడు ఒక చట్టం వచ్చింది. జాతీయ స్థాయిలో గత నెల రోజులలో పార్లమెంట్‌లో ఒక చట్టాన్ని చేశారు. రాష్ట్రపతి ఆమోదం నేడో, రేపో రాబోతున్నది. మంచి చట్టం అది. డబ్బులు అదనంగా వస్తాయి. కాని అవుట్‌కమ్ బడ్జెట్ మీరు మిగతా రంగాలలో చూపెడుతున్నట్లుగా దీనిలో కూడా ఒక అవుట్‌కమ్ బడ్జెట్ పెట్టండి. అవుట్‌కమ్ బడ్జెట్ అంటే కేవలం అక్కడ ఎన్‌రోల్‌మెంట్ పెరగడం కోసం కాదు. స్కూళ్లలో నమోదు బాగున్నా, , విద్య అధ్వాన్నంగా వుంది. ఎన్నో రకాలైన ప్రమాణాలలో రుజువు అవుతున్నది. అయిదేళ్లు చదువుకున్న తర్వాత 50 శాతం నుంచి 60 శాతం మంది పిల్లలకు చదవడం కూడా రావడం లేదు. కాబట్టి మీరు అవుట్‌కమ్ సర్వే చేసి ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ప్రైవేట్ సంస్థలు చేస్తున్నాయి. ఇతర సంస్థలు చేస్తున్నాయి. విద్య బాగు పడేందుకు ఇన్‌స్పెక్షన్ యంత్రాంగాన్ని, ఆ స్కూల్ విద్య బాగుపడేందుకు యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి పాఠశాల విద్య కోసం ప్రభుత్వం దగ్గరకు వెళ్లుతున్న నిరుపేద కుటుంబాలకు ఉత్తుత్తి విద్య కాకుండా నిజమైన విద్య అందించేందుకు ఏర్పాట్లు చేస్తారా? లేకపోతే చట్టాలు చేశాము, కొన్ని వేల కోట్లు కేటాయించామని చెబితే సరిపోతుందా? ఆరోగ్యం విషయంలో పెద్దలు రోశయ్య గారు నేను చేసినటువంటి విమర్శ మీద చాలా లోతుగా స్పందించే ప్రయత్నం చేశారు. రోశయ్య గారూ నేను విమర్శ కోసం విమర్శించడం లేదు. నాకు ఆరోగ్యం ప్రాణం. వైద్యం నా వృత్తి విద్య, ఆరోగ్యం మీద డబ్బులు ఖర్చులు పెడుతున్నారు. చాలా సంతోషం. ఎందుకంటే కనీసం దాని మీద చర్చ అయినా వస్తుంది. ఈ దేశంలో ఆరోగ్యం విషయంలో చర్చే లేదు. కనీసం మీరు ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న పథకాలు, అవి పూర్తిగా పని చేస్తున్నాయో చేయవో గాని కనీసం చర్చైనా వస్తున్నందుకు సంతోషిస్తున్నాను. కాని, మళ్లీ చెబుతున్నాను. 60వ నేషనల్ శాంపిల్ సర్వే ప్రపంచములోనే అత్యంత ప్రామాణికమైనటువంటి స్టాటిస్టికల్ ప్రాసెస్. అది భారత ప్రభుత్వానిదే. మన రాష్ట్రములో గ్రామ ప్రాంతాలలో ప్రతి 15 రోజులకు 11.4 శాతం మంది ప్రజలకు ఏదో ఒక జబ్బు వస్తుంది. పట్టణ ప్రాంతాలలో 15 రోజులకు 9 శాతం ప్రజలకు ఏదో ఒక జబ్బు వస్తుంది. అంటే రాష్ట్రంలో 15 రోజులకు 91 లక్షల మంది ఏదో ఒక జబ్బు బారిన చిన్నదో గాని, పెద్దదో రోగం బారిన పడుతున్నారు. మీ ద్వారా ఆర్థిక మంత్రి గారికి తెలియజేస్తున్నాను. వారిలో చికిత్స పొందుతున్న వారు గ్రామ ప్రాంతాలలో 7.7 శాతం, పట్టణ ప్రాంతాలలో చికిత్స పొందుతున్న వారు 8.8 శాతం. అంటే 68 లక్షల మందికి ఏదో ఒక రూపంలో ప్రభుత్వం, ప్రైవేట్ సంస్థల ద్వారా చికిత్స అందుతున్నది.

మ.2.30

రాష్ట్రంలోఅంటే 23 లక్షల మందికి 15 రోజులకు ఒకసారి చికిత్స అందడం లేదు. భారతదేశం మొత్తంలో లెక్కలు చూస్తే, దేశంలో 68 లక్షల మందికి ప్రతి పదిహేను రోజులకు చికిత్స అందడం లేదు. అంటే, దేశం మొత్తంలో చికిత్స అందని వారిలో మూడవ వంతు మంది మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉన్నారు. ఆరోగ్యశ్రీని సదుద్దేశ్యంతో పెట్టలేదని నేను అనడం లేదు. 1100 మందికి చికత్స చేయడంలేదని నేను అనడం లేదు. మన రాష్ట్రంలో టైఫాయిడ్ జబ్బు వస్తే, మందు ఇచ్చే పరిస్థితి లేదు. కాని, టైఫాయిడ్ వల్ల ప్రమాదం వచ్చి, అల్సర్ వచ్చి, పేగుల్లో రంధ్రం పడితే అప్పుడు వెంటనే ఆరోగ్యశ్రీలో రెండు లక్షలు ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమి ఆలోచన? రోశయ్య గారు లక్షల కోట్ల రూపాయలు చెట్ల నుండి కోస్తున్నారా? పసిపిల్లలకు ఎమ్.ఎమ్ఆర్ టీకాలకు మూడు, నాలుగు కోట్లను ఖర్చు పెట్టకుండా, గుండె జబ్బులు వచ్చాక ఒక్కొక్కరికి రెండు లక్షలు ఆరోగ్యశ్రీ కింద ఖర్చు పెడుతున్నారు. ఇది ఏమి విచిత్రం? బిల్‌గేట్స్ లాంటి వారు వంద మంది మన రాష్ట్రానికి వచ్చి కోట్ల డాలర్లు ఇస్తున్నారా? వారు చేసే ఖర్చు సద్వినియోగం కావడం లేదు. ఇది పద్ధతి కాదు. ప్రపంచంలో అమెరికాలాంటి దేశాలలో కూడా ఆరోగ్యం గురించి చర్చ జరుగుతోంది. అమెరికా లాంటి దేశాలు కూడా ఆరోగ్య ఖర్చులు భరించలేమంటున్నాయి. మూడు నెలల క్రితమే వారు ఆరోగ్యశ్రీకి రూ. 600 కోట్లు ఖర్చవుతోందంటే, ఇప్పుడు రూ. 1200 కోట్ల ఖర్చవుతుంది. నా వాక్కును మీరు జాగ్రత్తగా గమనించండి, ఐదేళ్ల తర్వాత ఆరోగ్యశ్రీ ఖర్చు రూ. 5000 కోట్లు అవుతుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. అప్పటికి కూడా ఈ రాష్ట్రంలో అనారోగ్యం మాత్రం ఈ విధంగానే ఉంటుంది. ఖర్చు పెరుగుతుంది కాని ఫలితం రాదు. అందుకుగాను అంశాలను లోతుగా పరిశీలించండి, తొందర పడి సమాధానాలు చెప్పొద్దు. పాపం మంత్రిగారికి ఆకలి అవుతున్నట్లుంది. ఆయనను ఆకలితో బాధ పెట్టొద్దు. తర్వాత అయినా లోతుగా పరిశీలించితే మంత్రిగారి నుండి సంతృప్తికరంగా సమాధానం వస్తుందని ఆశిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు చిరంజీవి గారితో మొదలు పెట్టి, అక్బరుద్దీన్ గారు, కిషన్ రెడ్డి గారు, జయప్రకాష్ నారాయణ్ గారు కూడా చాలా అమూల్యమైన మాటలు చెప్పారు. వారు చెప్పిన అంశాలను ప్రసంగాలుగానే తీసుకోవాలి కాని, కన్‌క్లూజన్‌లో సలహాలు చెప్పినట్లుగా తీసుకోకూడదు. వారు చెప్పిన అంశాలన్నీ కూడా ఆర్థిక పరిస్థితిపై ఆధారపడి ఉంటాయి. వారు చెప్పిన అన్ని అంశాలు అవసరమే. అవసరం లేని అంశాల గురించి సభ్యులెవ్వరూ కూడా సజెస్ట్ చేయలేదు. అయితే మనకున్న నిధులు ఎన్ని? నిధుల లభ్యత ఏమిటి? వాటిని దృష్టిలో పెట్టుకొని నిధులను కార్యక్రమాలకు పంపిణీ చేయవలసి వస్తుంది. మన రాష్ట్రంలో సరిపోయే నిధులు ఉంటే, సభ్యులెవరూ డిమాండ్ చేయకుండానే, నేనే వారి వద్దకు వెళ్లి వివిధ అంశాలకు ఏ విధంగా ఖర్చు పెట్టాలో అడిగి, మిగిలిన నిధులన్నీ ఒకచోట పాతిపెట్టే వాడిని. ఆర్థికంగా ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన పరిస్థితి వచ్చింది. మేము అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో కూడా ప్రతి అంశంలో గ్రోత్ ఉంది. గత సంవత్సరం వరకూ ఉన్న ఆర్థిక పరిస్థితి వేరు. కాని, ఈ సారి మార్కెట్లో స్లంప్ వచ్చినందువల్ల, అనేకమైన ఇబ్బంది పరిస్థితులలో కూడా, రాష్ట్ర పురోగతికి మా ప్రయత్నం మేము చేశాం. మేము చేసిందంతా బాగుందని మేము చెప్పడం లేదు. మేము ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని సమస్యలకు పరిష్కారమని, అన్ని సమస్యలకు బడ్జెట్‌లో రూపం ఇచ్చానని, సభ్యులు తెలియ చెప్పిన సమస్యలన్నింటికి కూడా సమాధానం ఉందని విర్రవీగే మాట కూడా నేను చెప్పడం లేదు. ఆర్థిక వనరుల లభ్యతను బట్టి, సభ్యులందరూ తెలిపిన లోపాలను రాబోయే కాలంలో సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తాం. ప్రత్యేకంగా జయ ప్రకాష్ గారు వైద్యాన్ని గురించి చెప్పారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ మాత్రమే కాదు, పిహెచ్‌సిలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లు, డిస్ట్రిక్ట్ లెవెల్ హాస్పిటళ్ల నుండి ఎంతమంది రోగులకు వైద్యం చేస్తున్నారనే వివరాల డేటాను నేను

తమరికి ఇచ్చాను. వారు చెప్పిన నేషనల్ సర్వే చాలా ముఖ్యమైనదే దానిని నేను కాదనడం లేదు. నేషనల్ సర్వే ప్రతి ఐదు సంవత్సరాలకు జరుగుతుంది. గతంలో జరిగిన నేషనల్ సర్వే ఆనాటి పర్‌ఫార్మెన్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేశారు. గతంలో ఉన్న సంఖ్యలు ఇప్పుడు ఉండవు. తప్పనిసరిగా మెరుగైన పరిస్థితి వస్తుందని నేను ఖచ్చితంగా చెబుతున్నాను. మెరుగైన పరిస్థితి వస్తే, అప్పుడే స్వర్గం వచ్చిందని కాదు కాని ఇటీవల జరిగిటువంటి అభివృద్ధి కార్యక్రమాలు అందులో పొందుపరచబడతాయని నేను మనవి చేస్తున్నాను.

విద్యుత్ శాఖకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బాగా ఎఫెక్టివ్‌గా ఉండాలని వారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను.

SRI AKBARUDDIN OWAISI: About Arogyasri Sir, all the Corporate Hospitals are conducting medical camps and they are conducting medical camps on the roads. Why not the Government take a decision and give them instructions to conduct all the medical camps in the Government Schools so that the children studying in the schools can also undergo the medical check ups. If instructions are given, we can also check up with regard to swine flu and H-1, N-1 fever cases prevalent in the city.

Sir, in Arogyasri cases, the Corporate hospitals are getting benefited and there are many corporate hospitals for whom the Government has allotted land and they had promised to give 30% free treatment. But they are not doing so even to the white card holders. So, Sir while making payments to the bills submitted, there must be 30% cut. This is the decision to be taken by the Government because the Government has allotted lands to them.

SRI K.ROSAIAH: I welcome my friend Akbar's suggestions. It is true that Government has allotted land on one condition. It is equally true that they are violating the said condition. There is no proper check. While I was looking after the Medical and Health Department, I have tried to do something. But I am sorry. I could not succeed. జయప్రకాష్ నారాయణ్ గారు డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బాగా మెరుగుపరచాలని చెప్పారు. వారు చెప్పిన విషయంతో నేను నూటికి నూరు పాళ్లు ఏకీభవిస్తున్నాను. డి అండ్ టి లాసెస్‌ను తగ్గించడం కోసం హై టెన్షన్ ఓల్టేజి లైన్లు సుమారు రూ. 5,600 కోట్లతో ప్రారంభించాం. డి అండ్ టి లాసెస్ 2003-04 సంవత్సరంలో 22.03 శాతం, 2004-05 సంవత్సరంలో 21.42 శాతం, 2005-06 సంవత్సరంలో 20.21 శాతం, 2006-07 సంవత్సరంలో 19.82 శాతం, 2007-08 సంవత్సరంలో 19.27 శాతం, 2008-09 సంవత్సరంలో 18.55 శాతానికి తగ్గింది. ఈ విధంగా ఎఫర్ట్ చేస్తున్నాం. మామూలుగా ఒక మాట ఉంది. Energy saved is energy generated. విద్యుత్ ఉత్పాదన గురించి దేవుడెరుగు, ఉన్న విద్యుత్‌ను జాగ్రత్తగా వాడుకుంటే, ఆ విద్యుత్ కూడా ఉపకరిస్తుంది. డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్‌ఫార్మర్ల ఫెయిల్యూర్స్ గతంలో ఎక్కువగా ఉండేవి. 2003-04 సంవత్సరంలో 11.35 శాతం, 2004-05 సంవత్సరంలో 11.19 శాతం, 2005-06 సంవత్సరంలో 9.04 శాతం, 2006-07 సంవత్సరంలో 8.02 శాతం, 2007-08 సంవత్సరంలో 7.67 శాతం, 2008-09 సంవత్సరంలో 6.75 శాతానికి తగ్గింది. అంటే ఐదు సంవత్సరాలలో 50 శాతాన్ని తగ్గించగలిగాం. ఎనర్జి హాండిల్డ్ అంశానికి వస్తే, 2003-04 సంవత్సరంలో 46,435 మిలియన్ యూనిట్స్, 2004-05 సంవత్సరంలో 50,142 మిలియన్ యూనిట్స్, 2005-06 సంవత్సరంలో 51, 085 మిలియన్ యూనిట్స్ వినియోగించాము.

మ.2.40

2006-07లో 57,464 మిలియన్ యూనిట్సు. అలాగే ఎనర్జీ హేండ్లింగ్ క్రమక్రమంగా పెరుగుతూ వుంది. టి అండ్ డి లాసెస్ తగ్గుతూ వున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్స్ ఫెయిల్యూర్సు కూడా తగ్గించగలుగుతున్నాం. అయితే ఈ ఎఫర్టు ఇంకా పెట్టవలసిన అవసరం ఉంది. We will continue to do our best. ఎనర్జీకి కావలసిన సబ్సిడీ సంపూర్ణంగా పెట్టారా అంటే – లేదు. ఉన్నదానిలో కొంత పెట్టి, in course of time during the financial year పెంచుకునే దానికి ఒక ప్రయత్నం చేస్తాము. లేని పరిస్థితులలో కొంత కట్ చేసి అయినా కొన్ని రంగాలకు తరలించవలసిన అవసరం ఉంది. అందుకే సప్లిమెంటరీ డిమాండ్సు పెట్టుకున్నాం. రాజ్యాంగంలో ప్రావిజన్. ఆ ప్రావిజన్‌ను ఉపయోగించుకోకుండా ఉంటే మంచిదే. కాని అనివార్యమైన పరిస్థితులలో ఆ ప్రావిజన్‌ను ఉపయోగించుకోవలసిన అవసరం ఏర్పడుతుంది.

అలాగే బి.సి.లకు సంబంధించినంత వరకూ వెల్ఫేర్ బాగా పెరగాలని కిషన్‌రెడ్డి గారు చెప్పారు. కిషన్ రెడ్డి గారికి గుర్తుండే వుంటుంది. రూ.361.39 కోట్లు 2008 ఫిబ్రవరిలో రైటాఫ్ చేయడం జరిగింది. దయ చేసి, వాళ్లకు ఇదివరలో పడిన తలభారం తగ్గించడం కూడా వాళ్లకు సదుపాయం చేసినట్లే. అది కాకుండా వారికి ఇంకా సాయం చేయడానికి వాళ్ల వెల్ఫేర్ కార్పొరేషను ద్వారా ప్రయత్నం చేస్తున్నాం.

అలాగే బెల్టు షాప్సు గురించి చాలా మంది మాట్లాడేరు. మీ భావాలతో నేను కూడా ఏకీభవిస్తాను. నేను ఒక్క గ్లాసు కూడా ఎన్నడూ తాగి ఎరగను.

శ్రీ జి. కిషన్ రెడ్డి : జనాల చేత తాగిస్తున్నారు.

శ్రీ కె. రోశయ్య : తాగడమూ చేత కాదు. తాగించడమూ చేతకాదు. జనాలకిచ్చినపుడు అలవాటు పడితే చెయ్యగలనేమో. కిషన్‌రెడ్డి గారు మా ఇంటికి వస్తే నేనివ్వడం సాధ్యమవుతుందా మా ఇంట్లో లేని సరుకు?

వాస్తవం అది. ఎన్ని మాట్లాడినప్పటికీ ఎంత చెప్పినప్పటికీ మనం ఉపన్యాసాల వరకే మిగిలిపోతున్నాం. దయచేసి క్షమించండి. మన కుటుంబాలలో ఉన్న పిల్లలను మనం కంట్రోల్ చేసుకోవడం కష్టం అవుతోంది. ప్రొహిబిషన్ మీద 1993-94లో విజయభాస్కర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు ఒక డిమాండు వచ్చింది. సరే, ఆ పాత కథంతా అక్కర్లేదు. మద్యపాన నిషేధం కావాలని ఒక దినపత్రిక తనను తాను అర్పించుకుంటున్నానని ఉద్యమం పెట్టడం అవీ జరిగిపోయాయి. తర్వాత స్టడీ చేయడానికి క్యాబినెట్ సబ్ కమిటీని ఒక దానిని వేశారు. దాని ఛైర్మన్‌గా నేనే వుండి, దేశం అంతా తిరిగాను. మిగతా ఉపన్యాసాలన్నీ అక్కర్లేదు కానీ, బాబూభాయ్ పటేల్ గారని గుజరాత్‌లో మాజీ చీఫ్ మినిస్టరు. మహాత్మా గాంధీతో కలిసి పని చేసిన వాడు. టోటల్‌గా గాంధేయవాది. ఆయనగొప్ప చరిత్ర ఎలాంటిదంటే, ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నపుడు సెక్రటేరియట్ వరకూ కారుని వాడుకునే వారు. ఉదయం కూరగాయలు కొనుక్కోడానికి తన సైకిల్ తీసుకుని వెళ్లే వాడు. అంత నిజాయితీపరుడు. అసలు సిసలైన గాంధేయవాది. ఆయన గుజరాత్ చీఫ్ మినిస్టరుగా పని చేశారు. వారింటికి వెళ్లాను. రెండు రోజులు రోజూ రెండు గంటలు కూర్చున్నాను. ఆయన ఒకటే మాట చెప్పారు, రోశయ్యా నా సలహా ఎందుకు అడుగుతున్నావ్ అనడిగేరు. ప్రొహిబిషన్ మీద మా రాష్ట్ర ప్రభుత్వం

అనుకుంటోంది అన్నాను. అంటే, ఎన్నికలలో మీ పార్టీ గెలవాలి అంటే ఒక పద్ధతి, లేదూ నిజాయితీగా వుండా లంటే మరొక పద్ధతి. నిజాయితీగా వుండి, స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజు నుంచి గుజరాత్‌లో మేము ప్రొహిబి షన్ పెట్టాము. కాని వాస్తవం నన్ను చెప్పమంటావా? సగం మంది ఇప్పుడు తాగుతున్నారయ్యా. బాబూభాయ్ పటేల్ అప్పుడు మాజీ ముఖ్యమంత్రి. చిమన్‌భాయ్ పటేల్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. చిమన్‌భాయ్ పటేల్ గారిని కూడా కలిశాను. మా వద్ద ప్రొహిబిషన్ ఉంది, మీరు కూడా పెట్టవచ్చు నన్నాడాయన. మరి బాబూ భాయ్ పటేల్ ఇలా అన్నాడయ్యా అన్నాను. మరి ఎలక్షన్స్‌లో గెలవాలంటే ప్రొహిబిషన్ అనాలి. మీరు కూడా అనండి. గెలవండి. కాదు అమలు గురించి అంటే, చిమన్‌భాయ్ పటేల్ అన్నది కరెక్టు అని, నన్ను ఒక విలేజ్‌కి తీసుకువెళ్లారు. అది ఒక బ్యూటిఫుల్ విలేజ్. మహాత్మా గాంధీ అక్కడకు వెళ్లి స్పెషలైజ్ చేశాడు. స్కూల్ బిల్డింగ్సు మహాత్మా గాంధీ కట్టించాడు. కిటికీలు ఉండవు. ఆ డిజైన్ ఎక్కడిదో, ఎ కంట్రీదో. అన్నీ చిన్న చిన్న గదులుంటాయి ఒక్కొక్క క్లాసు రూములో. క్లాసులు జరుగుతూ వున్నా పక్క గదిలోకి వినబడదు. ఎవరో ఫారెన్ ఇంజనీరు వేసినదట. ఎక్సలెంట్. మాడల్ విలేజ్ అది. ఆ వూరిలో కిరాణా దుకాణం, ఆయిల్ దుకాణం ఏమీ ఉండవు. పాన్ అమ్మరు. సిగరెట్, బీడీలు అమ్మరు. వారి ఉత్పత్తి అంతా కోఆపరేటివ్ సొసైటీ తీసుకుంటుంది. వాళ్ల రిక్వయిర్‌మెంట్సు అంతా కోఆపరేటివ్ సొసైటీ తీసుకుంటారు. ఆ వూరు తీసుకువెళ్లి పంచాయతీ ఆఫీసులో కూర్చోబెట్టి షామియానా వేశారు, చల్లగా వుంది. వాళ్లు గుజరాతీ భాషలో మాట్లాడుతు న్నారు, నాకు అర్థం చేసి చెబుతున్నారు. అక్కడొక యువకుడు, బహుశా కిషన్‌రెడ్డి వయసుంటుంది. ఆయనా టోపీ పెట్టుకున్నాడు. అక్కడందరూ టోపీలు పెట్టుకుంటారు. ఇక్కడ మన పంచె ఎలాగో అక్కడ అందరూ నెత్తిన ఖద్దరు టోపీలు పెడతారు, గాంధీ టోపీలు. అందరూ కలిసి కూర్చుని మాట్లాడుతూ మాది ఆదర్శ గ్రామం అంటూ అట్లా ఇట్లా చెబుతున్నారు. ఆ యువకుడు లేచి, నిజం చెప్పమంటారా సార్, ఏదో మీరొచ్చారు, ఒక దండ వేశాం, మిమ్మల్ని కుషీ చేసి పంపించమంటారా అన్నాడు. నేను నిజం తెలుసుకుంటాను, కూర్చుంటాను చెప్పండయ్యా అన్నాను. సార్, ఈ వూర్లో ఒక్కసారి రోడ్సు చూడండి అన్నాడు. ఎక్కడైనా మంచి రోడ్డు వుంటే నన్నీ వూరి నుంచి వెలి వేయండి అన్నాడు. ఇళ్లల్లో ఉన్న డ్రెయిన్ అంతా రోడ్ల మీదే వుంటుంది అన్నాడు. అదేంటయ్యా, ఆదర్శవంతమైన గ్రామం అన్నారూ అన్నాను. అందుకే మాది ఆదర్శ వంతం సార్ అన్నాడు. డ్రెయిన్ రోడ్డు మీద పెడతాం, రోడ్డు వెయ్యం. ఇంటి పక్కగా నడిచి వెడతాం అన్నాడు. ఇవన్నీ సరే, అసలు ప్రొహిబిషన్ గురించి చెప్పవయ్యా అన్నాను. ఇక్కడ కూర్చుని టోపీలు పెట్టుకున్న వాళ్లలో 50 శాతం మంది మా గ్రామ సరిహద్దుల్లో తాగరు. మా సరిహద్దు అవతలకు వెళ్లి రోజూ తాగుతారు, రోజూ మాంసం తింటారు. పాన్ తింటారు. సరిహద్దులోకి వచ్చేటప్పుడు ఉమ్ము వూసి, నీళ్లు పోసుకుని, మూతి కడుక్కు వస్తారు అన్నాడు. అదీ మా చరిత్ర సార్ అన్నాడు.

చిమన్‌భాయ్ పటేల్ – ఉంటాయి రోశయ్యా అక్కడక్కడ అన్నాడు. బాబూభాయ్ పటేల్ – This is what is happening. You decide for yourself అన్నాడు. అంటే అంత అనుభవం ఉన్న వాళ్లు, మహాత్మా గాంధీ పుట్టిన రాష్ట్రంలో తొలి రోజు నుంచి కూడా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజు నుంచి ప్రొహిబిషన్ పెట్టుకున్నవాళ్లు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : మేము ప్రొహిబిషన్ కావాలనడం లేదు సార్.

శ్రీ కె. రోశయ్య : నోనో. మీరు గాని, జయప్రకాష్ గారు గాని అడగలేదు. నేనెందుకు చెబుతున్నా నంటే, ఈ తాగుడికి అలవాటు పడినవాళ్లు ఎవరి కంట్రోల్‌లోనూ వుండరు. నియంత్రణ చేయాలని

మీరందరూ కోరారు. నేను నూటికి నూరు పాళ్లూ మీతో ఏకీభవిస్తున్నాను. అఫీషియల్‌గా కొత్తగా బెల్టు షాపు అంటూ ఇవ్వడం లేదు. ఎక్సైజు డిపార్టుమెంటు కేసులు పెట్టే సంగతి మీకు తెలుసు. వాళ్ల కొక షెడ్యూల్ ఉంటుంది, నెలకిన్ని కేసులు పెట్టాలని. వాళ్లే వీళ్లని అడిగి, ఈ నెల ఎవడెవడి మీద రాయమంటావు అని అడి గితే వాళ్లే పేర్లు చెబుతారు. రూ.50 పెనాల్టీ వేస్తారు. ఇది సక్రమంగా జరుగుతోందని నేను అనడం లేదు. సక్ర మంగా జరగడం లేదన్న మాట నేను అంగీకరిస్తున్నాను. మామూలుగా కిషన్ రెడ్డి గారో ఎవరో అడిగేరు. లిక్కర్ షాప్సే బార్లుగా ఉన్నాయన్నారు. అలాంటి వాటి మీద కేసులు బుక్ చేస్తున్నారు. వైన్ షాపుగా లైసెన్సు తీసు కుని దానిని బార్ గా కన్వర్టు చేసి వుంటే that is most irregular. అది రూల్సుకు విరుద్ధం. ఎక్సైజు డిపార్టు మెంటు వాళ్లు దాని మీద చర్యలు తీసుకుంటారు. ఇంకా మీరు చెప్పిన దానిని దృష్టిలో పెట్టుకుని, ఫర్దర్‌గా కూడా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని నేను చెబుతాను.

రెండవది, ఎ.సి.డి.ఎఫ్. ఆర్థిక పరిస్థితి బాగుంటే, గత మూడు సంవత్సరాలుగా చేశాము. ప్రతిపక్ష సెంబర్లే ఎక్కువున్నాయా, తక్కువున్నాయా అన్న ప్రశ్నే కాదు. మామూలుగా దేశ స్థాయిలో దాదాపు ఆల్‌మోస్టు 50 శాతం 50 శాతం ఉన్నప్పటికీ అక్కడ కూడా జరుపుతున్నారు. అయితే వాళ్లకున్న ఆర్థిక పరిస్థితి వేరు. కావాలంటే ఒక గంట ఎక్కువ పని చేస్తారు. అక్కడ 6 శాతం వరకూ ఫిస్కల్ డెఫిసిట్‌కు పర్మిషన్ ఉంది. మన వద్ద 4 శాతం. అదొక్కటే కాదు, ఒకవేళ ఆర్థిక దిగ్బంధనం వస్తే, ఇంకో గంట సేపు ఆ ప్రింటింగ్ మిషన్‌ను పని చేయమంటే సరిపోతుంది వాళ్లకు. There is no deficit financing. మనకది సాధ్యమయ్యే మాట కాదు.

**మ. 2.50**

శ్రీ జి.కిషన్ రెడ్డి : (మైకు లేకుండా) సార్, నియోజకవర్గానికి రెండుకోట్ల చొప్పున మొత్తం రు. 600 కోట్లు అవుతుంది.

శ్రీ కె.రోశయ్య: కిషన్ రెడ్డీ, నువ్వు రు. 600 కోట్లని లెక్కేస్తున్నావు కాని అవతల 90 మంది కూడా ఉన్నారు. నా మాట విను. అప్పర్ హౌస్‌లోని వాళ్లు కూడా మాకు ఎప్పుడిస్తారని అడుగుతున్నారు. లోయర్ హౌస్‌లో వాళ్లకి ఎప్పుడిస్తే అప్పుడిస్తామని చెప్పాను. 294 కి 90 కలిపి తలా కాస్త ఇవ్వాలి. పరిస్థితి మెరుగైన తరువాత తప్పకుండా ఆలోచిద్దాము. ఇవ్వాలని ఉన్నా ఆర్థిక పరిస్థితుల కారణంగా ఇవ్వలేకపోతున్నాము. మొన్న మండల్ డెవలప్‌మెంట్ కోసం మండలానికి రు.90 లక్షలిచ్చాము. దానిని మరల కొనసాగించటానికి కూడా వీలు లేకుండా పోయింది. అన్నిటికీ ఒకటే రహస్యం. ఆర్థికంగా మనకు వెసులుబాటు ఉండాలి. ఉంటేనే తప్పు కాదు. జయప్రకాష్ గారు కూడా ఒక మాట చెప్పారు. భారత రాజ్యాంగాన్ని సవరించిన రాజీవ్‌గాంధీ గారి స్ఫూర్తి మేరకైనా లోకల్ బాడీస్‌కు వీలైనంతవరకు డబ్బు ఇవ్వండన్నారు. ఇప్పుడు లోకల్ బాడీస్‌కు ఫైనాన్స్ కమీషన్ ద్వారా డైరెక్ట్‌గా కొంత మొత్తం వస్తుంది. మామూలుగా the responsibility of paying the salaries of all the teaching and non teaching staff besides giving per capita grant ఇస్తున్నాము. అంటే ఈ స్టేట్‌మెంట్‌లో ఆ అంకె కనపడదు. టీచింగ్ కమ్యూనిటీకి మనమే ఇస్తున్నాము. మీరు అడిగనట్లుగా పర్ హెడ్ ఇచ్చి ఇంకా డీసెంట్రలైజ్ చేసే ఆలోచనతో ఉన్నాము. ఈ డీసెంట్రలైజేషన్‌కు సంబంధించి ఒక విషయం చెప్పాలి. ఒకసారి గ్రామీణ ప్రాంతాలలో గ్రామ న్యాయస్థానాలు పెడదామన్నారు. మామూలుగా ప్రతి ఊరిలోనూ రెండు గ్రూపులంటాయి. ఒక గ్రూపు మేనేజ్‌మెంటులో ఉంటుంది. రెండవ గ్రూపు వారు జడ్జిమెంట్స్ అనీ మాకు వ్యతిరేకంగా వచ్చి మా కొంపలు ముసుగుతున్నాని ఆందోళన చేశారు.

కాబట్టి ఎంతైనా జుడీషియరీ జడీషియరే అన్నారు. ఏమైనా మన రాష్ట్రం గ్రామ ప్రాంతాలతో కూడుకున్నది కాబట్టి గ్రామసీమలకు తోడ్పాటు ఇవ్వటానికి ప్రయత్నం చేద్దాము.

ఇప్పుడు పర్ క్యాపిటా గ్రాంటు 2008-10 మనం ప్రొవైడ్ చేసింది లేదు. అయితే రూరల్ డెవలప్‌మెంట్ క్రింద జిల్లా పరిషత్తులకు రు. 20.46 కోట్లు, మండల పరిషత్తులకు రు. 41.52 కోట్లు, గ్రామపంచాయతీలకు రు.20.76 కోట్లు కలిపి మొత్తం రు. 83.04 కోట్లు, అలాగే అర్బన్ డెవలప్‌మెంట్, ప్రొఫెషనల్ ట్యాక్స్ రు. 50.47 కోట్లు కలిపి టోటల్‌గా పర్ క్యాపిటా ఇన్‌కం క్రింద రు 133.50 కోట్లు పంచుతున్నాం. ఇవి కాక మిగిలినవి గవర్నమెంట్ రెస్పాన్సిబిలిటీస్ కొన్ని తరువాతైనా చెప్పాల్సి వుంటుంది.

(At this juncture, Sri Akbaruddin Owaisi reminded about the 15 Point Prime Minister's Programme).

Akbar, You have been repeatedly saying and I am one of the listeners . Certainly it will be looked into. The Hon'ble Chief Minister is also here. We will do some exercise on the implementation of 15 Point Prime Minister's Programme. తరువాత ఇంజనీరింగ్ కాలేజీలు కొన్ని మైనారిటీలకు కావాలని ఒక మాట చెప్పినట్లుంది. ఇవి ఎఐసిటిఇ శాంక్షన్ చేస్తుంది కాని గవర్నమెంట్ చేయదు.

మిస్టర్ స్పీకర్ః అట్లా కాదు ...... అనెంప్లాయ్‌మెంట్ ఉంది కాబట్టి ఎక్కువ కాలేజీలు ఇవ్వద్దని చెప్పారు.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, అదే చెబుతున్నాను. The State Government has not sanctioned the colleges. ఎఐసిటిఇ ఇస్తుంది, మనం ఇవ్వటం లేదు.

SRI AKBARUDDIN OWAISI: With regard to D-Pharmacy course, Minority Colleges have no Government permission. Fees reimbursement was rejected on the ground that permission was not given. I request you to kindly look into the matter and do justice.

SRI K. ROSAIAH: We will look into this. సర్ ఇప్పుడు మనకు కావలసినవి చేపట్టలేకపోవటానికి కారణం మనం ఆర్థికంగా పుష్కలంగా లేకపోవటమే తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. మైనారిటీ వెల్ఫేర్ డిపార్ట్‌మెంటుకు ఎటువంటి కోత లేకుండా పెట్టాం కాని మిగిలిన వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్లకు కొద్దోగొప్పో మొదట్లో తగ్గించినా during the course of an year మొత్తం ఇవ్వటానికి ప్రయత్నం చేస్తున్నాము. పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో ఇద్దరు ముస్లింలకు మాత్రమే ఇచ్చారని చెప్పారు. వాటికి కారణాలేమిటో నేను స్పెల్ ఔట్ చేయలేను కాని ఏమైనా స్పెసిఫిక్‌గా ఉంటే పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డుకు రాసి ఎగ్జామిన్ చేయమందాము. ఇక సెకండ్ అఫీషియల్ లాంగ్వేజ్‌గా ఉర్దూను సక్రమంగా అమలు చేయాలని చెప్పారు. We will look into it. ఇందాక అక్బర్ గారొక మాట చెప్పారు. అన్నీ పుస్తకాల్లో ఉన్న విషయాలే చెప్పారన్నారు. పుస్తకాల్లో ఉన్నవే నేను చెప్పింది. నేను చెప్పింది వేరు, పుస్తకాల్లో ఉన్నది వేరు అవుతుందా? పుస్తకాల్లో లేని విషయాలు నేను ఎక్కడ నుంచి చెబుతాను?

అధ్యక్షా, దయచేసి మిస్ అండర్‌స్టాండ్ చేసుకోవద్దు. ఇక్కడున్న చాలామంది పుస్తకాలు చదవటం పట్ల అంత శ్రద్ధ చూపరు. పుస్తకాలు చదవటం అంతగా అలవాటు కాలేదు కొందరికి. నేను పార్లమెంటుకు కొత్తగా వెళ్లినప్పుడు చాలా పుస్తకాలిచ్చారు. వాటన్నిటినీ నేను తీసుకువెళ్తున్నప్పుడు బీహార్ నుంచి నాకు ఒక కొలీగ్ ఉండేవాడు. నీకేమైనా పిచ్చా? ఈ పుస్తకాలన్నీ ఎందుకు తీసుకువస్తున్నావు అని అడిగాడు. మనకు ఇన్ని పుస్తకాలిచ్చారు కదా మరి వాటిని చదవకపోతే ఎలా తెలుస్తుందని నేనంటే ఏమీ అవసరం లేదు. సంతకం పెట్టి వచ్చి కూర్చో అన్నాడు. ఆ విధంగా పార్లమెంటులో కూడా చాలా మంది వాళ్లకిచ్చే లిటరేచర్‌ను అసలు ఓపెన్ కూడా చేయరు. క్షమిస్తే ఒక విషయం చెబుతాను. ఇక్కడ మనకు ఒక మంచి లైబ్రరీ ఉందని కూడా కొంతమందికి తెలియకపోవచ్చు. కనుక ఎవరైనా పుస్తకాలు చదివే అలవాటు చేసుకుంటే వారికి మంచిది.

ఏమైనప్పటికీ, ఇపుడు సమయం మూడు గంటలవుతుంది. జయప్రకాష్‌గారు చెప్పినట్లు వారికీ ఆకలవుతుంది, నాకూ ఆకలవుతుంది. మీ అందరి సమయాన్నినేను ఎక్కువ తీసుకోలేను. కాబట్టి ఈ బడ్జెట్‌ను ఆమోదించవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రపోజల్స్‌ను యాక్సెప్ట్ చేయవలసిందిగా కోరుతున్నాను.

MR.SPEAKER: Now, the House is adjourned to meet again tomorrow at 8-30 a.m.

(The House then adjourned at 2-57 p.m. to meet again tomorrow at 8.30 a.m. on Friday, the 07th, August, 2009).